PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 43 సంచిక : 274 | విజయవాడ, గురువారం 9 మే 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Thursday 9 May 2024 | Rs

మార్పు దిశగా కాశ్మీరీలు

- దేశాన్ని ఆకర్షిస్తున్న లడఖ్ ఎన్నికలు
- అనంతనాగ్-రాజౌరీలో త్రిముఖపోటీ
- బిజెపి విద్వేష ప్రచారం

4

సన్‌రైజర్స్ ఘన విజయం

- లక్నోపై 10వికెట్ల తేడాతో గెలుపు
- బౌలింగ్‌లో భువనేశ్వర్, బ్యాటింగ్‌లో హెడ్, అభిషేక్ మెరుపులు

8



విభజన హామీల ఊసేలేదు

- వైసిపిపై విమర్శలు, కాంగ్రెస్‌పై విసుర్లు
- కడప, విజయవాడ ప్రచారంలో ప్రధాని మోడీ

ప్రజాశక్తి- కడప ప్రతినిధి , అమరావతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కలికిరిలో ప్రధానమంత్రి మోడీ చేసిన ప్రసంగం రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురి చేసింది. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సైనిక్ స్కూల్ సమీపంలో ప్రజాగళం - వికసిన భారత్ - వికసిత ఆంధ్ర పేరుతో నిర్వహించిన బహిరంగ సభలో మోడీ... రాష్ట్ర విభజన హామీలైన ప్రత్యేక హోదా, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు, విశాఖ రైల్వే జోన్ వంటి వాటి గురించి ప్రస్తావన చేయలేదు. పైగా, రాయలసీమ అభివృద్ధే నా కల, రాష్ట్రాభివృద్ధే నా ఆకాంక్ష అనడం విస్మయం కలిగించింది. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని తిరోగమనం వైపు మళ్లించాలని, చిన్నాభిన్నం చేయాలని చూస్తోందని మోడీ విమర్శించారు. అయోధ్య రామాలయాన్ని, 370 ఆర్టికల్‌ను సవాల్ చేస్తామంటున్నారంటూ మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. రాష్ట్రానికి రాయలసీమ నుంచి ఎనిమిది మంది ముఖ్యమంత్రులుగా మిగతా 2లో

విజయవాడ రోడ్‌షోలో అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్

విజయవాడలో ప్రధాని రోడ్ షో

క్షుణ్ణంగా తనిఖీలు చేసిన అనంతరమే ప్రజలకు అనుమతి

2

గన్నవరం సభలో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి, ఫొటోలో కె.రామకృష్ణ, వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, సుంకర పద్మ, ఎంఎల్‌ఎ అభ్యర్థి కళ్లెం వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జి.కృష్ణ

మోడీ ఓటమి స్పష్టం

- అందుకే అదానీ, అంబానీలను ప్రశ్నిస్తున్నారు
- తాడేపల్లి, గన్నవరం సభల్లో ఏచూరి
- బిజెపితో కలవడం టిడిపికి నష్టం
- జగన్ బిజెపికి సహకరిస్తున్నారు

3

17 నుంచి సిఎం విదేశీ పర్యటన

- అనుమతి కోరుతూ నాంపల్లి కోర్టులో పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు ఈ నెల 17 నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. సిఎం ఇద్దరు కూతుర్లు విదేశాల్లో వున్నందున వారిని కలిసేందుకు సతీమణి వైఎస్ భారతితో కలిసి ఆయన విదేశాలకు వెళ్లనున్నారు. ఈ నెల 13న పోలింగు పూర్తికాగానే లండన్ పర్యటనకు వెళ్లేందుకు వారు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. సిబిఐ, ఇడి కేసుల్లో బెయిల్‌పై వున్న జగన్ విదేశీ పర్యటనలకు వెళ్లేందుకు కోర్టు అనుమతి తప్పనిసరి. ఈ నేపథ్యంలో ఈ నెల 17 నుంచి జూన్ ఒకటి వరకు లండన్ పర్యటనకు అనుమతులివ్వాలని హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టులో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం విచారణ జరగనుంది. లండన్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ పర్యటనకు సిఎం కుటుంబ సభ్యులు వెళ్తున్నట్లు తెలిసింది.

కేంద్రం మొండిచెయ్యి

- రాష్ట్రానికి గ్రాంట్లు, రుణాల్లో కోత
- 2023-24 తేలిన లెక్కలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి, అన్ని బిల్లులకు వైఎస్‌ఆర్‌సిపి మద్దతిచ్చి, వారు చెప్పిందల్లా చేసినాగాని రాష్ట్రానికి రావాల్సిన గ్రాంట్లలో కోత, రుణాల మంజూరుకు కేంద్రం కత్తెర వేసింది. దాంతో బడ్జెట్ లెక్కలు గతి తప్పాయి. అనుకున్నదొక్కటి అయిందొక్కటి అన్నట్లుగా అంచనాలకు, వాస్తవ గణాంకాలకు మధ్య తీవ్ర అంతరాలు నెలకొన్నాయి. తాజాగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రధాన అకౌంటెంట్ జనరల్ కార్యాలయం రూపొందించిన నివేదికలో ఆదాయం, వ్యయాలు అంచనాల కన్నా తక్కువగా జరిగినట్లు తేలింది. ఫలితంగా ఆదాయ, ద్రవ్యలోటు అంచనా కన్నా భారీగా పెరిగినట్లు కనిపిస్తోంది. ఈ గణాంకాలను పరిశీలిస్తే 2024-25 ఆర్థిక సంవత్సరం కూడా కష్టంగానే ఉంటుందన్న భావాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

సొంత ఆదాయం కొంతవరకు పెరిగినట్లు కనిపిస్తున్నప్పటికీ, మొత్తం వార్షిక ఆదాయంలో భారీ లోటు కనిపించింది. కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లుతో కలిపి, రాష్ట్ర పన్నులు, పన్నేతర ఆదాయం రూ.1,62,673 కోట్లు వస్తుందని అంచనా వేయగా, వార్షికాంతానికి రూ.1,73,964 కోట్లు రావడం గమనార్హం. అయితే ఇతర రుణాలు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా, ఇతర ఆదాయం కలిపి మొత్తం రూ.2,79,279 కోట్లుగా బడ్జెట్‌లో ప్రతిపాదించారు. అయితే చివరకు రూ.2,35,753 కోట్లు మాత్రమే చేతికందింది. అంటే మొత్తమ్మీద రూ.43,526 కోట్లు తక్కువగా వచ్చినట్లు తేలింది.

కేంద్ర గ్రాంట్లలో కోతలు

కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు కూడా ఆశించిన స్థాయిలో రాలేదు. రూ.46,835 కోట్లు గ్రాంట్ల రూపంలో వస్తాయని బడ్జెట్‌లో అంచనా వేయగా, చివరికి కేవలం రూ.34,968 కోట్లు మాత్రమే వచ్చినట్లు తేలింది. అంటే రూ.11,867 కోట్లు కోత పెట్టారు. ఇదీ కేంద్రం తీరు! మొత్తం ఆదాయంలో పన్నుల రూపేణా రూ.1.32 లక్షల కోట్లు, పన్నేతర ఆదాయంగా రూ.893 కోట్లు, కేపిటల్ ఆదాయం రూపంలో రూ.61,789 కోట్లు వచ్చాయి. రుణాల ద్వారా రూ.69 వేల కోట్లు సమీకరించాలని నిర్ణయించగా, చివరకు రూ.61 వేల కోట్ల వరకు సేకరించడం గమనార్హం. ఆదాయ, ద్రవ్య లోటు రంగాల్లో అంచనాలకు మించిన గణాంకాలు రికార్డయ్యాయి. బడ్జెట్ అంచనాలకు భిన్నంగా ఆదాయ లోటు రూ.15,153 కోట్లు, ద్రవ్యలోటు రూ.7,178 అదనంగా రికార్డు కావడం గమనార్హం.

పలు రంగాల్లో వచ్చిన ఆదాయ, వ్యయాల వివరాలు (రూ.కోట్లలో)

విభాగం	బడ్జెట్‌లో	వచ్చింది
సొంత పన్నులు	1,02,651	1,31,634
పన్నేతర	15,400	7,633
కేంద్ర గ్రాంట్లు	46,835	34,968
రుణాలు	69,522	61,765
మొత్తం ఆదాయం	2,79,279	2,35,753
రెవెన్యూ వ్యయం	2,28,237	2,11,432
పెట్టుబడి వ్యయం	31,061	23,590
మొత్తం వ్యయం	2,79,279	2,35,753
ఆదాయ లోటు	22,316	37,468
ద్రవ్య లోటు	54,587	61,765

ఎబి వెంకటేశ్వరరావు సస్పెన్షన్ రద్దు

వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని క్యాట్ ఆదేశం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

సీనియర్ ఐపిఎస్ అధికారి, టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన ఎబి వెంకటేశ్వరరావు సస్పెన్షన్‌ను కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ (క్యాట్) రద్దు చేసింది. ఒకే కారణంతో ఆయనను రెండోసారి సస్పెండ్ చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. ఒకే కారణంతో ప్రభుత్వం తనను రెండుసార్లు సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఎబి వెంకటేశ్వరరావు క్యాట్‌ను ఆశ్రయించారు. ఆయనకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని, సస్పెన్షన్ కాలానికి జీతభత్యాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని క్యాట్ ఆదేశించింది. రక్షణ పరికరాల కొనుగోలులో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో వైసిపి ప్రభుత్వం వెంకటేశ్వరరావును 2020 ఏప్రిల్‌లో సస్పెండ్ చేసింది. ఆ తర్వాత ఆయన క్యాట్‌ను ఆశ్రయించగా సస్పెన్షన్‌ను సమర్థించింది. దీంతో, ఆయన హైకోర్టును ఆశ్రయించడంతో సస్పెన్షన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. సర్వీసులో ఉన్న అధికారిని రెండేళ్ల కంటే ఎక్కువ కాలం సస్పెన్షన్‌లో ఉంచొద్దని ఆదేశిస్తూ ఎబి వెంకటేశ్వరరావుపై ఉన్న సస్పెన్షన్ రద్దు చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకనుగుణంగా ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. ఆ తర్వాత కొద్ది రోజులకే గతంలో ఏ కారణంతో సస్పెండ్ చేశారో, అదే కారణంతో 2022 జూన్ 28న రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సస్పెండ్ చేసింది. దీంతో, ఆయన క్యాట్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం ఎబి వెంకటేశ్వరరావు సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ బుధవారం క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

శిరోముండనం తీర్పు అమలు నిలిపివేత

- జూన్ 20 వరకూ పొడిగింపు : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి, అమరావతి బ్యూరో

దళిత యువకుల శిరోముండనం కేసులో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఇతర ముద్దాయిలకు కింది కోర్టు విధించిన జైలు శిక్ష అమలును హైకోర్టు నిలిపివేసింది. ఏడాదిన్నర జైలుశిక్ష విధిస్తూ విశాఖపట్నం ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు జూన్ 20 వరకు పొడిగించింది. ఈలోగా బాధితులు తమ వాదనలతో కౌంటర్లు దాఖలు చేయాలని జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు బుధవారం మధ్యంతర ఆదేశాలు జారీ చేశారు. తీర్పును సవాల్ చేస్తూ త్రిమూర్తులు, ఇతరులు వేర్వేరుగా హైకోర్టులో అప్పీలు దాఖలు చేశారు. త్రిమూర్తులు తరపున సీనియర్ అడ్వకేట్ కలిగినీడి చిదంబరం వాదిస్తూ, కింది కోర్టు తీర్పు అమలు నిలుపుదల ఉత్తర్వులు ఈ నెల 15 వరకే అమల్లో ఉంటాయని, ఆ ఉత్తర్వుల కాలాన్ని పొడిగించాలని కోరారు. తీర్పును అమలు చేయాలని, నిలిపివేత ఉత్తర్వులు జారీ చేయొద్దని బాధిత యువకుల తరపున న్యాయవాదులు వాదించారు. ఇరుపక్షాల వాదనల నిమిత్తం విచారణను జూన్ 20కు వాయిదా వేస్తున్నామని, అప్పటి వరకు తీర్పు అమలు నిలిపివేత కొనసాగుతుందని న్యాయమూర్తి తెలిపారు.

విచారకరం : సిపిఎం

వెంకటాయపాలెం శిరోముండనం కేసు తీర్పు అమలు నిలిపేయడం విచారకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. 26 సంవత్సరాల తరువాత ఇచ్చిన ఈ పాటి తీర్పును కూడా నిలిపేయడం దళితులకు రక్షణ లేకుండా పోయే పరిస్థితిని కల్పిస్తుందని పేర్కొన్నారు. పెత్తందార్లు మరింత పెట్రేగిపోతారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని తీర్పు అమలయ్యేలా న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు.

కోర్టు తీర్పు బాధాకరం : కెవిపిఎస్

శిరోముండనం కేసులో కింది కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించడం బాధాకరమని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ మేరకు అధ్యక్ష కార్యదర్శులు ఒ.నల్లప్ప, ఆండ్ర మాల్యాద్రి బుధవారం ప్రకటన విడుదల చేశారు.

పాలిసెట్‌లో 87.61 శాతం అర్హత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాలిసెట్-2024 ఫలితాలు విడుదలయ్యాయి. సాంకేతిక విద్యాశాఖ కమిషనరేట్ కార్యాలయంలో శాఖ కమిషనరు చదలవాడ నాగరాణి బుధవారం విడుదల చేశారు. ఏప్రిల్ 27న జరిగిన ఈ పరీక్షకు 1,42,035 మంది హాజరుకాగా, 1,24,430 (87.61 శాతం) మంది అర్హత సాధించారు. ఫలితాల్లో బాలురు కంటే బాలికలే పైచేయి సాధించారు. 56,464 మంది బాలికల్లో 50,710 (89.81 శాతం) మంది అర్హత సాధించగా, 85,561 మంది బాలురులో 73,720 (86.16 శాతం) మంది అర్హత సాధించారు. 120 మార్కులకు జరిగిన పరీక్షలో ఆరుగురు 120 మార్కులు తెచ్చుకొని మొదటి ర్యాంకు సాధించారు. ప్రవేశాల కౌన్సెలింగ్ తేదీలను త్వరలో విడుదల చేస్తామని కమిషనరు ప్రకటించారు. 2024-25 విద్యాసంవత్సరం జూన్ 10 నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 267 పాలిటెక్నిక్ కళాశాలల్లో 82,870 సీట్లు ఉన్నాయని తెలిపారు. ర్యాంకు కార్డులను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్య, శిక్షణ మండలి అధికారులు పాల్గొన్నారు.

ఎయిరిండియా ఉద్యోగుల మెరుపు సమ్మె

వేతనాలు, పని విధానానికి వ్యతిరేకంగా ...

- 90కి పైగా సర్వీసులు రద్దు
- ప్రయాణికుల ఆందోళన
- డిజిసిఎ నోటీసులు

న్యూఢిల్లీ : టాటా గ్రూపునకు చెందిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఉద్యోగులు మంగళవారం రాత్రి నుంచి మెరుపు సమ్మెకు దిగారు. పని విధానం, వేతనాల వ్యవస్థలో ఇటీవల తీసుకొచ్చిన మార్పులకు వ్యతిరేకంగా సిబ్బంది ఈ మెరుపు సమ్మె చేపట్టారు. పైలెట్లతో సహా సుమారు 300 మంది క్రూ సిబ్బంది అనారోగ్యం పేరిట మూకుమ్మడి సెలవు ఇచ్చి ఈ మెరుపు సమ్మెకు దిగారు. తమ మొబైల్ ఫోన్లు కూడా స్విచ్ఛాఫ్ చేసుకున్నారు. . దీంతో బుధవారం నాటికి 90కు పైగా దేశీయ, విదేశీ ఎయిరిండియా విమాన సర్వీసులు రద్దయ్యాయి. ప్రయాణీకులు వివిధ విమానాశ్రయాల్లో చిక్కుకునిపోయారు. అనేక ఇబ్బందులకు గురయ్యారు. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ యాజమాన్యానికి డైరెక్టర్ జనరల్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) నోటీసులు జారీ చేసింది. వివరణ ఇవ్వాలని ఆదేశించింది. కాగా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లో ఎయిర్ ఏసియా ఇండియా విలీన ప్రక్రియ మొదలైనప్పటి నుంచి సిబ్బందిలో నిరసన, అసంతృప్తి వ్యక్తమవుతుంది. విలీన ప్రక్రియలో ఉద్యోగుల వేతన భత్యాల ప్యాకేజీ, అనుభవం, ప్రతిభను పరిగణనలోకి తీసుకోవడం లేదని, ఉద్యోగ భద్రత కొరవడిందని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎయిర్ ఇండియా ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్‌కు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐఎక్స్‌ఇయు) రెండు పేజీల బహిరంగ లేఖ రాసింది. ఉద్యోగ భద్రత, వేతనం, మెయింటెనెన్స్, సీనియారిటీ పట్ల గౌరవం ప్రదర్శించడం లేదని తెలిపింది. కంపెనీ లాభాల్లో కొనసాగుతున్నప్పటికీ.. తమకు హెచ్‌ఆర్‌ఎ వంటి అలవెన్సులు తొలగించడం అన్యాయమని ఉద్యోగులు అందులో ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల తమ వేతనాలకు కోత పడుతోందని ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు. మరోవైపు అంతర్గత ఉద్యోగ పోస్టింగ్‌ల్లో నైపుణ్యం కలిగిన మిగతా 2లో

39 ప్రాంతాల్లో భారీ వర్షాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు 39 ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకాశం జిల్లా మద్దిపాడులో 130.6 మిల్లీమీటర్లు, రాజమండ్రిలో 114.2, కడియంలో 114, కోనసీమ జిల్లా మండపేటలో 110, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో 102, ప్రకాశం జిల్లా మార్కాపురంలో 98.4, కడప జిల్లా రాజుపాలెం 95.8 మి.మీ చొప్పున అత్యధిక వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. బంగాళాఖాతంలో నెలకొన్న ద్రోణి ప్రభావంతో గురువారం నాడు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, ప్రకాశం జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం వుందని పేర్కొన్నారు.

మీ ఓటు..పోరాటానికి శక్తినిస్తుంది..!

ఆలోచించి నిర్ణయం తీసుకోండి : బివి రాఘవులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజలు వేసే ప్రతి ఒక్క ఓటు పోరాటాలకు శక్తి నిస్తుందని, కమ్యూనిస్టులు లేని శాసనసభ నిస్సారంగా కనిపిస్తోందని, ప్రజల తరపున పోరాటం చేసే వ్యక్తులను ఆదరించాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు కోరారు. ఇండియా వేదిక అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ నెల్లూరు నర్తకి సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైసిపి, టిడిపిలు బిజెపికి తొత్తులుగా మారాయని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు జగన్, చంద్రబాబు కలిసి పార్లమెంట్‌లో ఓటు వేస్తున్నారని, ఇక్కడ కథలు చెబుతున్నారన్నారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపికి లోబడి ఆ రెండు పార్టీలూ పనిచేస్తున్నాయని విమర్శించారు. ప్రత్యేక హోదా, కడప ఉక్కు పరిశ్రమ, విశాఖపట్నం రైల్వే జోన్, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ బిజెపి సహకారం అందివ్వలేదన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్యాకేజీ ఇస్తామని చెప్పారని అది కూడా నీటి మీద హామీలాగానే మిగిలిపోయాయన్నారు. పది సంవత్సరాల పాటు రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి టిడిపి, వైసిపిలు దోస్తులుగా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాని కారణంగా పరిశ్రమలు అభివృద్ధి చెందలేదని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాలేదని వివరించారు.

అమరావతి రాజధాని విషయంలో అన్ని పార్టీలూ ఆమోదం తెలిపాయని, 2014లో చంద్రబాబునాయుడు చిత్రాలు చూపించారని, పూర్తి చేయలేకపోయారన్నారు. రాజధాని నిర్మాణం జరిగి ఉంటే సిఎం జగన్ మూడు రాజధానుల అంశానికి అవకాశం ఉండేది కాదన్నారు. గిట్టుబాటు ధర కోసం ఏడాది పాటు ఢిల్లీలో రైతులు ఆందోళన చేశారని, 22 పంటలకు గిట్టుబాటు ధర కావాలని, చట్టం తీసుకురావాలని రైతులు కోరితే బిజెపి మోసం చేసిందన్నారు. ఎన్‌ఆర్‌సి చట్టాన్ని పూర్తిగా వ్యతిరేకించింది ఇండియా వేదికనే అని చెప్పారు. దేశంలో అతిపెద్ద అవినీతి పార్టీ బిజెపినే అని, రూ.18 వేల కోట్ల ఎలక్టోరల్ బాండ్లలో బిజెపికే రూ. రూ. 8600 కోట్లు వెళ్లాయన్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు సిపిఎంకు మాత్రమే ఉందన్నారు. 250 ప్రభుత్వ రంగ సంస్థలున్నాయని, వాటిని అమ్మి సొమ్ము చేసుకోవడానికి మోడీ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. నెల్లూరు పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తున్న కె.రాజు ఇక్కడే పనిచేశారని ప్రజా కలెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారని చెప్పారు. సిపిఎం నెల్లూరు నగర అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మూలం రమేష్.. ప్రజల కోసం జైలు జీవితం గడిపారని, అలాంటి వ్యక్తులను చట్టసభలకు పంపాలని కోరారు. గెలుస్తారా? ఓటు వేద్దామా? అని అనుకోవద్దని, మీరే వేసే ప్రతి ఓటూ పోరాటం చేయడానికి శక్తి నిస్తుందన్నారు. కమ్యూనిస్టులు శాసన సభలో ఉంటేనే ప్రజాసమస్యలు చర్చకు వస్తాయన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.అజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కె.రాజు, సిపిఎం నెల్లూరు సిటీ అభ్యర్థి మూలం రమేష్, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగసభలో మాట్లాడుతున్న కె.రాజు
వేదికపై రాఘవులు, విఠపు బాలసుబ్రమణ్యం, రమాదేవి, మూలం రమేష్ తదితరులు

అటవీ చట్ట సవరణతో

ఆదివాసీలకు ముప్పు

- కార్పొరేట్ల కోసం బిజెపి దుష్ట చర్యలు
- పాడేరు, చింతపల్లి ఎన్నికల ప్రచార సభల్లో బృందా కరత్

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, పాడేరు, చింతపల్లి విలేకరులు

గిరిజన ప్రాంతంలోని వనరులను కార్పొరేట్లకు అప్పగించేందుకే అటవీ సంరక్షణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం సవరించిందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కరత్ అన్నారు. బడా కార్పొరేట్ల లాభాల కోసం ఆదివాసీ హక్కులను దెబ్బతీస్తోన్న బిజెపిని, ఆ పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తోన్న టిడిపి, వైసిపిలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ హక్కులను కాపాడే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇండియా వేదిక తరపున బరిలో ఉన్న సిపిఎం అరకు ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్స, కాంగ్రెస్ పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి శతక బుల్లిబాబుకు మద్దతుగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, చింతపల్లిల్లో బుధవారం రోడ్‌షో, బహిరంగ సభలు జరిగాయి. వీటికి ముఖ్య అతిథిగా హాజరైన బృందాకరత్ మాట్లాడుతూ.. ఆదివాసీలకు ఉన్న ప్రత్యేక గ్రామసభ హక్కును తొలగించి, బాక్సైట్, హైడల్ పవర్ ప్రాజెక్టుల పేరుతో అదానీ వంటి కార్పొరేట్ల ప్రవేశానికి బిజెపి అవకాశం కల్పించిందని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టబద్ధమైన గ్రామ సభ హక్కును కార్పొరేట్ల కోసం మోడీ ప్రభుత్వం కాలరాయడం దారుణమన్నారు.

అభివృద్ధి పేరుతో భూములు లాక్కోవాలని చూస్తున్నారని విమర్శించారు. అటవీ ప్రాంతంలోని సహజ వనరులు, సంపదను కార్పొరేట్లు సర్వనాశనం చేయడానికి గిరిజన గుండెలపై కుంపట్లు పెడుతున్నారని అన్నారు. కోర్టు తీర్పును అడ్డుపెట్టుకొని జిఒ 3 ప్రకారం వంద శాతం ఉద్యోగ రిజర్వేషన్ అమలును అడ్డుకున్నారని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేటుపరమైతే ఆదివాసీలకు రిజర్వేషన్లు వర్తించవని, ఉద్యోగావకాశాలు కోల్పోతారని వివరించారు. అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించేందుకు పాలకులు నిధులు విడుదల చేయడం లేదన్నారు. మణిపూర్‌లో డబుల్ ఇంజన్ సర్కారు క్రిస్టియన్ గిరిజనులపై ఏడాదిగా దాడులకు పాల్పడుతోందని అన్నారు. ఆదివాసీల హక్కులపై చేస్తున్న బిజెపి దాడులను ప్రశ్నించకుండా కేసులు, జైల్లో పెడతారన్న భయంతో వైసిపి, టిడిపి మౌనంగా ఉన్నాయని విమర్శించారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర మాట్లాడుతూ.. అడవులను అదానీపరం చేస్తూ గిరిజనులకు ముప్పు కలిగిస్తున్న మోడీని బంగాళాఖాతంలో కలపాలని కోరారు. సిపిఐ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ.. అటవీ భూములపై హక్కుల కోసం ఎన్నో ఏళ్లుగా గిరిజనులు పోరాడారని తెలిపారు. వాటిని ఇప్పుడు లాక్కునేందుకు ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సిపిఎం అరకు ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్స మాట్లాడుతూ... ఆదివాసీ ద్రోహులను ఈ ఎన్నికల్లో ప్రజలు ఓడించాలన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సభల్లో కాంగ్రెస్ పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి బుల్లిబాబు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, సీనియర్ నాయకులు సిహెచ్.నర్సింగరావు, అల్లూరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చిన్నయ్యపడాల్, కాంగ్రెస్ నాయకులు వీరన్న పడాల్, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు గంగరాజు పాల్గొన్నారు. పాడేరు, చింతపల్లిల్లో నిర్వహించిన భారీ ర్యాలీల్లో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడేరులో నిర్వహించిన ర్యాలీలో బృందా కరత్, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీ కార్యకర్తలు

ఎయిరిండియా ఉద్యోగుల మెరుపు సమ్మె

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగులు ఉన్నప్పటికీ ఇతరులను నియమించడాన్ని వారు తీవ్రంగా తప్పుబడుతున్నారు. టాటా గ్రూపులోని విమానయాన కంపెనీల్లో పైలట్లకు గతంలో 70 ఫ్లయింగ్ అవర్స్‌కుగానూ గ్యారెంటీ పే ఉండగా.. దాన్ని 40 గంటలకు తగ్గించింది. ఈ విధానంతో తమ వేతన ప్యాకేజీలో కోత పడుతుందని టాటాకు చెందిన విస్తారాలో తొలుత ఆందోళన మొదలైంది. ఆ సంస్థలోనూ ఉద్యోగులు గత నెల మూకుమ్మడి సెలవులు పెట్టి.. యాజమాన్యాన్ని దిగివచ్చేలా చేశారు. నిరసన తెలుపుతున్న క్యాబిన్ క్రూ సిబ్బందిని సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ అధికార ప్రతినిధి తెలిపారు. తమ ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామన్నారు. వారు బుక్ చేసుకున్న టికెట్లకు పూర్తిగా రీఫండ్ చేస్తామని, వారం లోపు ప్రయాణికులు తమ ప్రయాణాన్ని రీషెడ్యూల్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు. కొన్ని రోజుల్లోనే సమస్యను పరిష్కరిస్తామని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సిఇఒ అలోక్ సింగ్ తెలిపారు.

విజయవాడలో మోడీ రోడ్ షో

క్షుణ్ణంగా తనిఖీలు చేసిన అనంతరమే ప్రజలకు అనుమతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విజయవాడలో బుధవారం నిర్వహించిన రోడ్ షోలో ప్రచార వాహనంపై ప్రధాని మోడీకి ఒక వైపు టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మరొక వైపు జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ నిలబడి ప్రజలకు అభివాదం చేశారు. స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ఎన్‌డిఎ నేతలకు టిడిపి, జనసేన ఎంపి అభ్యర్థులు కేశినేని చిన్ని, పెమ్మసాని చంద్రశేఖర్, బాలశౌరి, విజయవాడ తూర్పు టిడిపి అభ్యర్థి గద్దె రామ్మోహన్‌రావు, విజయవాడ పశ్చిమ బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి, అడ్డూరి శ్రీరామ్, నెట్టెం రఘురామ్ స్వాగతం పలికారు. బందరు రోడ్డులోని పివిపి మాల్ నుంచి బెంజి సర్కిల్ వరకు 1.5 కిలోమీటర్ల రోడ్ షో నిర్వహించారు. రోడ్ షో వాహనం ముందు మహిళా మోర్చా కార్యకర్తలు మోడీ చిత్రపటాలు పట్టుకుని నడిచారు. ట్రెండ్‌సెట్‌మాల్ వద్ద కోమటి జయరామ్, పాతూరి నాగభూషణం నేతృత్వంలో ఎన్‌ఆర్‌ఐలు మోడీకి స్వాగతం పలికారు.

ప్రతి వ్యక్తిని మెటల్ డిటెక్టర్‌తో తనిఖీ

ప్రధాని పర్యటనలో గతంలో ఎన్నడూ లేనంతగా రోడ్డుకు ఇరువైపులా బారికేడ్లు నిర్మించి పోలీసులు పహారాకాశారు. బందరు రోడ్డులోకి చేరే ప్రతి పాయింట్ వద్ద పోలీసులు ప్రతి ఒక్కరినీ మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు చేశారు. బ్యాగులు, మంచినీళ్ల బాటిళ్లను కూడా అనుమతించలేదు. ట్రాఫిక్ మళ్లింపుతో నగర వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

మోడీతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ 15 నిమిషాలు ఏకాంత భేటీ

రోడ్ షో ముగిసిన అనంతరం బెంజిసర్కిల్‌లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన టెంట్‌లో మోడీతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ 15 నిమిషాలపాటు ఏకాంతంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, కూటమి విజయావకాశాలు, అధికారుల వైఖరితో పాటు పోల్ మేనేజ్‌మెంట్‌పై చర్చలు జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా శాంతి భద్రతలు, సిఎస్, ఎన్నికల సంఘం అనుసరిస్తున్న వైఖరి వంటి అంశాలు కూడా వీరి మధ్య చర్చకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. పోలింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు మోడీ సూచించారు. రోడ్ షో విజయవంతమైందని మోడీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ సంతృప్తి వ్యక్తం చేస్తూ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

విభజన హామీల ఊసేలేదు

(మొదటిపేజీ తరువాయి) పని చేసినా ఈ ప్రాంతం వెనుకబడే ఉందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదని, పరిశ్రమలు ఏర్పాటు కాలేదని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని, అవినీతిలో కూరుకుపోయిందని అన్నారు. ఇసుక మాఫియా కారణంగానే అన్నమయ్య రిజర్వాయర్ కొట్టుకుపోయిందని ఆరోపించారు. సుమారు 30 గ్రామాలు నీట మునిగాయని, 12 మంది మృతి చెందారని పేర్కొన్నారు. రాష్ట్రంలో త్వరలో డబుల్ ఇంజన్ సర్కారు రాబోతోందని, రాయలసీమ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. మదనపల్లి ప్రాంతంలో టమాటా విస్తారంగా పడుతోందని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్‌డిఎ తరపున పోటీ చేస్తున్న రాజంపేట, కడప ఎంపి అభ్యర్థులు నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి, చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు.

కమ్యూనిస్టులు బలపడటం ద్వారానే

రాష్ట్రాభివృద్ధి

- మీట్‌ది ప్రెస్‌లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు
- బిజెపిపై రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత
- అది టిడిపి కూటమి, వైసిపిపైనా పడుతుంది

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కమ్యూనిస్టులు బలపడటం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన మీట్‌ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగానూ, దేశంలోనూ కమ్యూనిస్టులకు ఆదరణ పెరుగుతోందని తెలిపారు. నిజాయితీ, నైతికత, సైద్ధాంతిక బలంతో పుంజుకుంటున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల తరువాత సిపిఎం, వామపక్షాలు బలమైన శక్తిగా ముందుకొస్తాయని తెలిపారు. ఇప్పుడు పాలకులు చెబుతున్న అభివృద్ధి సరికాదని, కమ్యూనిస్టుల దృష్టిలో అభివృద్ధి అంటే జీవన ప్రమాణాలు పెరగడమేనని అన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి పాలనలో ప్రజల జీవన ప్రమాణాల కంటే సమస్యలు పెరుగుతున్నాయని, ఉపాధి లేమి ఎక్కువైందని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో చట్టసభల్లో కమ్యూనిస్టుల అవసరం మరింతగా ఉందని పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో ఎపి అసెంబ్లీలో కమ్యూనిస్టులు లేనిలోటు స్పష్టంగా కనిపిస్తోందని, వారిని ఎన్నుకోవడం ద్వారా ప్రజల సమస్యలపై సమగ్ర చర్చ జరుగుతుందని వివరించారు. గతంలో ప్రధాని రాష్ట్రానికి వస్తున్నారంటే ప్రజలు ఆశతో ఎదురు చూసేవారని, ఇప్పుడు అనాసక్తి పెరిగిందని తెలిపారు. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన ప్రధాని విభజన హామీలు, ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, విశాఖ స్టీలు ప్లాంటుపై కనీసం మాట్లాడకుండా అరిగిపోయిన రికార్డు మాదిరి ఒకటే ప్రసంగం చెబుతున్నారని తెలిపారు. ఒకవైపు టిడిపితో కలిసి పోటీచేస్తూనే వైసిపితో లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని, అందువల్లే జగన్ గురించి కనీసం మాట్లాడటం లేదని అన్నారు. టిడిపి, బిజెపి అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిజాయితీగా ఉండే కిశోర్‌చంద్రదేవ్ లాంటి నాయకులు ఏజెన్సీలో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరుతునా ్నరని తెలిపారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం పైనా, ప్రమాదకరమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపైనా తొలిసారి గళమెత్తింది సిపిఎం మాత్రమేనని, వైసిపి, టిడిపి లొంగిపోయాయని పేర్కొన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్టును నీతి అయోగ్ సిఫార్సు చేస్తే కేంద్రం బిల్లు పాస్ చేయమని చెప్పలేదని పురందేశ్వరి చెబుతున్నారని, అలాంటప్పుడు రాష్ట్రాలకు ఎందుకు పంపించారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలు ఎల్లకాలం మోసపోరనే విషయాన్ని బిజెపి నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ల్యాండ్ పూలింగు చట్టం రైతులను మోసం చేసేదిగా ఉందని, దీన్ని బలవంతంగా రాష్ట్రంలో అమలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు బిజెపి నిరంకుశత్వం పెరిగిపోయిందని, ప్రశ్నించిన వారిని జైల్లో పెడుతున్నారని వివరించారు. ప్రతి ఎన్నికల్లో మైనార్టీ వ్యతిరేకతను పెంచి ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నారని, గతంలో పుల్వామా ఘటనను వాడుకుని లబ్ధిపొందారని, అది బిజెపి కావాలని చేసిందని జమ్మూకాశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ బయటపెట్టారని తెలిపారు. అనంతరం ఇడి అధికారులు ఆయన ఇంటిపై దాడి చేశారని పేర్కొన్నారు. రాముడి పేరుతో మరొకసారి లబ్ధిపొందేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే 75 సంవత్సరాలు స్వేచ్ఛగా ఉన్నామని, దీన్ని మార్చి బిజెపి అనుకూల రాజ్యాంగాన్ని తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 0.8 శాతం ఓట్లున్న బిజెపి టిడిపి, వైసిపి రూపంలో 25 సీట్లు పొందుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పరిస్థితులు ఉన్నాయని వివరించారు. బెంగాల్లో ఈ ఎన్నికల్లో సిపిఎం ఓటింగు పెరుగుతోందని తెలిపారు. బిజెపి వ్యతిరేక ఓటు చీలకూడదనే ఉద్దేశంతోనే ఇండియా వేదిక ఆధ్వర్యంలో వివిధ పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయని అన్నారు.

నేలవాలిన పంటలు

- అరటి, టమోటా, చిక్కుడుకు అపార నష్టం
- పిడుగుపాటుకు 140 గొర్రెలు మృత్యువాత

చిత్తూరు జిల్లా గంగవరంలో నేలకొరిగిన చిక్కుడు పంటను చూపుతున్న రైతు

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్రంలో కురిసిన అకాల వర్షానికి అన్నదాతల్లో అలజడి రేగింది. కష్టపడి సాగు చేసిన పంటలు నేలకొరగడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. నంద్యాల జిల్లా మహానంది మండలంలో మంగళవారం రాత్రి పెనుగాలులతో కురిసిన వర్షానికి 750 ఎకరాల్లో అరటి పంటకు నష్టం వాటిల్లింది. గడివేముల మండలం పెసరవాయి గ్రామ శివారులో వెంకటేశ్వర స్వామి గుడి పక్కన పిడుగుపడి 40 గొర్రెలు మృతి చెందాయి. నందికొట్కూరు మండలం మల్లెల గ్రామంలో పిడుగుపడి రెండు కోడెదూడలు మృత్యువాతపడ్డాయి. చిత్తూరు జిల్లా గంగవరం మండలంలోని పడమటి పంచాయతీలైన కీలపల్లి, బాలేపల్లి, గండ్రాజుపల్లి, ఊగిని, గుండిగళ్ళు గ్రామాలలో మంగళవారం రాత్రి వీచిన గాలివానకు టమోటా, చిక్కుడు, మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. ప్రస్తుతం చిక్కుడుకు మార్కెట్‌లో కిలో రూ.60లు ధర ఉండటంతో వర్షం కారణంగా నష్టపోయామని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, చింతపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో వర్షం కురిసింది. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం మాల్యావంతుని పాడులో పిడుగుపడి వంద గొర్రెలు మృతి చెందాయి. వీటి విలువ సుమారు రూ.10 లక్షల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. పొదిలిలో తమలపాకు తోటలు పూర్తిగా నేలవాలాయి.

పల్నాడులో ఉద్రిక్తత

- హోమ్ ఓటింగ్ విషయంలో వివాదం
- పరస్పరం రాళ్లు రువ్వుకున్న టిడిపి, వైసిపి కార్యకర్తలు

గాయపడిన టిడిపికి చెందిన
రావిపాటి నాగేశ్వరరావు, కందుల నరసింహారావు

ప్రజాశక్తి-ముప్పాళ్ల (పల్నాడు జిల్లా)

పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలంలో బుధవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. హోమ్ ఓటింగ్ విషయంలో వైసిపి, టిడిపి గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పరస్పరం రాళ్లు రువ్వుకోవడంతో పలువురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదల గ్రామంలో 17 మంది హోమ్ ఓటింగ్‌కు నమోదు చేసు కోగా ఎన్నికల సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఓటింగ్ ప్రక్రియ చేపట్టారు. ఈ క్రమంలో టిడిపి మద్దతుదారు అయిన ఓ వృద్ధుని వద్ద ఓటు నమోదు చేయిస్తుండగా వైసిపి కార్యకర్తలు వెళ్లి ఓటు తమ పార్టీకే వేయాలని కోరారు. ఇంటి వద్దకే పింఛను ఇస్తున్నామని, ఓటేస్తే తమ పార్టీ మళ్లీ గెలిచాక ఇంకా సమస్యలేమైనా ఉంటే పరిష్కరిస్తా మని తెలిపారు. అదే సమయంలో అక్కడకు చేరుకున్న టిడిపి కార్యకర్తలు రావిపాటి నాగేశ్వరరావు, కందుల నరసింహారావు అభ్యంతరం తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టడం ఏమిటని అడ్డుకున్నారు. దీంతో వైసిపి నాయకు లు కానాల పుల్లారెడ్డి మరికొంతమంది గొడవకు దిగడంతో ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పరస్పరం రాళ్లతో దాడి చేసుకున్నారు. దాడుల్లో టిడిపికి చెందిన రావిపాటి నాగేశ్వరరావు, కందుల నరసింహారావు, వైసిపికి చెందిన కానాల పుల్లారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. మరికొంత మంది స్వల్పంగా గాయపడ్డారు. పోలీసులు ఇరు గ్రూపులను చెదరగొట్టారు. అనంతరం మిగతా ఓట్లను నమోదు చేయించారు. క్షతగాత్రులను సత్తెనపల్లి ఏరియా వైద్యశాల తరలించారు. ఘర్షణపై విచారణ చేస్తామని ఎస్‌ఐ హాజరతయ్య తెలిపారు.

అంబటి రాంబాబు, కన్నా లక్ష్మీనారాయణ పరస్పర ఆరోపణలు

క్షతగాత్రులను పార్టీల వారీగా వైసిపి సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు, టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ ఓటమి భయంతోనే వైసిపి కార్యకర్తలపై టిడిపి వారు దాడులు చేస్తున్నారని అన్నారు. టిడిపి సానుభూతి పరుడైన వృద్ధుడిని ఓటు అడగడానికి వెళ్లిన వారిపై పథకం ప్రకారం దాడి చేశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని, దాడులను ప్రోత్సహించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అరాచకాలు సృష్టించి, ప్రజలను భయపెట్టి గెలవా లని వైసిపి యత్నిస్తోందని విమర్శించారు. వైసిపి దాడు లకు భయపడబోమని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అరాచక శక్తులను కట్టడి చేస్తామని అన్నారు.

వెల్దుర్తిలో వైసిపి రాస్తారోకో

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం శిరిగిరిపాడులో హోమ్ ఓటింగ్ సందర్భంలో వైసిపి, టిడిపి శ్రేణులు ఘర్షణ పడ్డారు. వైసిపికి చెందిన వారు ఓటర్లను ప్రభావితం చేస్తుండగా దీన్ని టిడిపి కార్యకర్తలు అడ్డుకోవడంతో వివాదం తలెత్తింది. ఇరుపక్షాలు పరస్పరం ఘర్షణకు దిగాయి. టిడిపికి చెందిన అందుగుల లచ్చయ్య చేతికి తీవ్ర గాయం కావడంతో మాచర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మరోవైపు గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తమపై టిడిపికి చెందిన వారు దాడి చేశారంటూ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భార్య రమా, వైసిపి నాయకులు ఆరోపించారు. రమాతోపాటు మరికొందరికి గాయాలయ్యాయంటూ మాచర్లలోని బస్టాండ్ సెంటర్‌లో కొద్దిసేపు రాస్తారోకో చేశారు.

ప్రధాని పర్యటన నేపథ్యంలో పలువురు గృహ నిర్బంధం

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పద్మశ్రీ, అమరావతి బహుజన జెఎసి నేత బాలకోటయ్య హౌస్ అరెస్టు
- నిర్బంధాన్ని ధిక్కరించి ఇండియా వేదిక సభకు వచ్చిన పద్మశ్రీ

గృహ నిర్బంధంలో బాలకోటయ్య

ప్రజాశక్తి - విజయవాడ, కంచికచర్ల

ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, రాజధాని అమరావతి బహుజన జెఎసి అధ్యక్షులు పోతుల బాలకోటయ్యతోపాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వగృహం నుంచి పద్మశ్రీని బయటకు రాకుండా మంగళవారం ఉదయం నుంచి ఆమె ఇంటి వద్దే ఉన్నారు. "మీరు ఇంట్లో నుండి బయటకు వెళ్లడానికి వీల్లేదు' అని చెప్పి నిర్బంధించారు. 'మీరేం చేసుకుంటారో చేసుకోండి, బుధవారం గన్నవరంలో జరిగే ఇండియా వేదిక సభ వద్దకు వెళ్తా, లేదంటే మీ పోలీస్‌స్టేషన్ ముందే కూర్చొని దీక్ష చేస్తా' అని పద్మశ్రీ తెగేసి చెప్పారు. దీంతో ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లను ఆమెతోపాటు గన్నవరం మండలం దావాజీగూడెంలో జరిగిన ఇండియా వేదిక సభకు పంపారు. మహిళ పోలీసులతోపాటు మగ పోలీసులు కూడా ఉన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్లలో నివాసం ఉంటున్న రాజధాని అమరావతి బహుజన జెఎసి అధ్యక్షులు పోతుల బాల కోటయ్యను బుధవారం తెల్లవారుజాము నుంచి గృహ నిర్బంధంలో ఉంచారు. దళిత నేత అయిన బాలకోటయ్యను అరెస్టు చేయడం పట్ల పలువురు బహుజన జెఎసి నేతలు ఖండించారు. సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ.. ఎన్ని నిర్బంధాలు పెట్టినా ఈ రాష్ట్రం, దేశం కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రధాని మోడీ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. బాల కోటయ్య మాట్లాడుతూ.. రాజధాని నిర్మాణంలో తీవ్రంగా మోసం చేసిన ప్రధాని మోడీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మోడీ పర్యటనలో నిర్బంధంపై సిపిఎం ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రధాని మోడీ విజయవాడ పర్యటన నేపథ్యంలో ప్రజలపై ఆంక్షలతోపాటు నాయకులను నిర్బంధించడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. విజయవాడలో అత్యంత రద్దీ ప్రాంతంలో రోడ్ షో ఆంక్షల వల్ల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఎపి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పి బాలకోటయ్యను నిర్బంధించడం అక్రమమని అన్నారు. ప్రతిపక్ష నాయకులతోపాటు స్వపక్ష నాయకులనూ అక్రమంగా నిర్బంధించడాన్ని ఖండించారు. సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛగా ప్రచారం చేసుకోవచ్చుని ఎన్నికల కమిషన్ ప్రకటించినా అరెస్టులు చేయడం ఎన్నికల కోడ్‌కు విరుద్ధమని తెలిపారు. ఈ నిర్బంధంపై ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకుని వివరణ ఇవ్వాలని, అత్యుత్సాహం ప్రదర్శించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మోడీ ఓటమి స్పష్టం

అందుకే అదానీ, అంబానీలను ప్రశ్నిస్తున్నారు • తాడేపల్లి, గన్నవరం సభల్లో ఏచూరి
• బిజెపితో కలవడం టిడిపికి నష్టం • జగన్ బిజెపికి సహకరిస్తున్నారు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో / కృష్ణా ప్రతినిధి

దేశంలో మోడీ ఓటమి స్పష్టమైందని, అందుకనే ఆయన మిత్రులైన అదానీ, అంబానీలను తిట్టడం మొదలుపెట్టారని, మూడు దశలుగా జరిగిన పోలింగులో మోడీ ప్రభావం పూర్తిగా తగ్గిందనేది తేలిపోయిందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. కాంగ్రెస్, సిపిఐ, ఇండియా వేదిక పార్టీలు బలపరిచిన సిపిఎం మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంటు సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, గన్నవరం సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ బుధవారం గన్నవరం, తాడేపల్లిలో జరిగిన సభల్లో ఆయన పాల్గొన్నారు. తాడేపల్లిలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, గన్నవరంలో కృష్ణా జిల్లా కార్యదర్శి వై నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు.

తొలుత 'నయవంచన' పుస్తకాన్ని ఆవిష్కరించారు. దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నా, లౌకిక ప్రజాతంత్ర పునాదులను కాపాడుకోవాలన్నా ఇండియా వేదికలోని పార్టీల అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. దేశాన్ని కాపాడుకోవాలంటే ఇండియా వేదిక తప్ప మరొకటి లేదని తెలిపారు. మూడు దశల్లో జరిగిన ఓటింగు సరళి మోడీ, బిజెపిపై వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. అందుకనే అదానీ, అంబానీలను మోడీ తిడుతున్నారని, కాంగ్రెస్‌కు డబ్బులిచ్చారని విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. అతని అభద్రతాభావమే ఓటమి ఖాయమైందని తెలిసిపోతుందన్నారు. మోడీని గద్దె దించితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అందుకనే గుంటూరు నుండి పోటీచేస్తున్న సిపిఐ ఎంపి అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, మంగళగిరి నుండి పోటీచేస్తున్న సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకర్‌ను గెలిపించాలని కోరారు. పోలింగు తగ్గడమంటే మోడీ హవా ఏమీ లేదని తెలిసిపోతుందన్నారు. మోడీ హవాలేదని తేలడంతో ప్రచారాన్ని మార్చి హిందూ, ముస్లిముల మధ్య ఘర్షణలు పెంచేవిధంగా మాట్లాడుతున్నారన్నారు. లవ్ జిహాద్, గోరక్షణ పేరుతో దాడులకు తెగబడుతున్నారని తెలిపారు. మోడీ పాలనలో ప్రజాస్వామ్య పునాదులైన నాలుగు స్తంభాలు దెబ్బ తిన్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

మోడీని గద్దె దించితేనే ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోగలమన్నారు. సహజ వనరులను లూటీ చేశారని, అటవీ ప్రాంతం నుంచి గిరిజనులను తరిమేసేలా చట్టాల్లో మార్పులు తెచ్చారని అన్నారు. దేశంలో ప్రతి గంటకూ మహిళలపై 46 దాడులు జరుగుతున్నాయని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత పెద్దయెత్తున దాడులు జరగడం ఇదే మొదటిసారని తెలిపారు. ఒకప్పుడు రాష్ట్రానికి బిజెపి అన్యాయం చేసిందని చెప్పిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఏం న్యాయం చేసిందని బిజెపితో కలిశారో సమాధానం చెప్పాలన్నారు. గతంలో వాజ్‌పేయి కాలంలోనూ ఇలాగే చేసి పదేళ్లపాటు అధికారానికి దూరమయ్యారని, ఇప్పుడూ అదే పరిస్థితి వస్తుందని, బిజెపితో కలవడం టిడిపికి నష్టమని హెచ్చరించారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని, ఈసారి రాష్ట్రంలో పదివేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. దళితులు, వెనుకబడిన వర్గాలు, మైనార్టీలకు స్థానం లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లలో ప్రతిపక్షాలను కలవని ఏకైక సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, అతను అధికారంలో ఉండటానికి ఏ మాత్రమూ అర్హత లేదని తెలిపారు. ఏ ముఖం పెట్టుకుని చంద్రబాబు బిజెపితో కలిశారో ప్రజలకు చెప్పాలని కోరారు. మాజీ ఎంపి పి మధు మాట్లాడుతూ.. దేశం బాగుపడాలంటే కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు, జగన్ అధికారంలోకి రాకూడదని అన్నారు. వీరంతా కలిసి దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారని పేర్కొన్నారు.

ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలీ మాట్లాడుతూ.. మోడీ పాలనలో భారత జాతికి ప్రమాదం వచ్చిందని అన్నారు. చంద్రబాబు ఢిల్లీని మించిన రాజధాని నిర్మిస్తానని చెప్పినా కనీసం ఒక్క భవనం కూడా కట్టలేదని, జగన్ అయితే అనవాళ్లు లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గుంటూరు పార్లమెంటు అభ్యర్థి జంగాల అజయ్, మంగళగిరి సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, తాడేపల్లి మాజీ సర్పంచ్ డి శ్రీనివాసకుమారి, ఆవాజ్ రాష్ట్ర నాయకులు చిస్తీ తదితరులు మాట్లాడారు. ప్రజానాట్య మండలి కళాకారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఎపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయలేదన్నారు. ఇండియా వేదిక అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందన్నారు. ఈ సభల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, వి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు వి సంజీవరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి సభలో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి

రాష్ట్రంలో హంగ్ రావచ్చు
• ఇక్కడ కూడా షిండేలు
• సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి సొంత మెజార్టీ రాదని, హంగ్ వచ్చే అవకాశం ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అన్నారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు, జగన్ ముఖ్యమంత్రిగా ఉండరని, బిజెపి అనుకూల ప్రభుత్వానికి ద్వారపాలకులుగా ఉంటారని తెలిపారు. విజయవాడలోని సిపిఐ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మహారాష్ట్రలో శరద్‌పవార్‌కు చెందిన ఎన్‌సిపి, శివసేన వంటి పార్టీలను చీల్చి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. రాష్ట్రంలో కూడా షిండేలు ఉన్నారని అన్నారు. ఎన్‌డిఎకు వ్యతిరేకంగా ఇండియా వేదిక పనిచేస్తుందన్నారు. రాబోయే సంక్షోభాన్ని ఎదుర్కోవటానికి ఇండియా వేదికను బలపర్చాలని కోరారు. ప్రస్తుత ఎన్నికల్లో కరపత్రాల కంటే ఎక్కువగా కరెన్సీ నోట్లు పంచుతున్నారని అన్నారు. ప్రపంచంలో క్రూడాయిల్ ధరలు తగ్గినా దేశంలో పెట్రోల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని చెప్పారు. చంద్రబాబు, జగన్ ఇద్దరూ దొంగలేనని విమర్శించారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మోడీకి జగన్ పరోక్షంగా మద్దతు ఇస్తున్నారని తెలిపారు. చంద్రబాబు ఏకంగా మోడీకి భజన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో అపద్ధర్మ ప్రధాన మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వారికి ఎన్నికల కమిషన్ తగిన సూచనలు చేయాలని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్‌కు నారాయణ లేఖ రాశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజ, కెవివి ప్రసాద్ పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించండి
సిఎస్‌కు మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మున్సిపల్ కార్మికులను రాష్ట్రంలో ఎండల తీవ్రత నుంచి కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కోరింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డికి ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె నాగభూషణ, కె ఉమామహేశ్వరరావు బుధవారం లేఖ రాశారు. ఎండల తీవ్రత వల్ల రోడ్లపై విధులు నిర్వహించే మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ఇంజినీరింగ్ విభాగాల కార్మికుల ప్రాణ రక్షణకు, ఆరోగ్యాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి మస్టర్ పాయింట్ వద్ద మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు. పని ప్రదేశాల్లో ఉదయం, సాయంత్రం ఒఆర్‌ఎస్, మజ్జిగ, గ్లూకోజ్ ఏర్పాటు చేయాలన్నారు. చెప్పులు, సబ్బులు, కొబ్బరి నూనె, టవల్స్ ఇవ్వాలన్నారు. వడదెబ్బకు గురైన వారికి ప్రభుత్వమే చికిత్స చేయించాలని, కోలుకునేంత వరకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలన్నారు. మరణించిన వారికి రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

ఓటమి భయంతోనే దాడులు
వాసిరెడ్డి పద్మ విమర్శ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే మహిళలు అని చూడకుండా చంద్రబాబు దాడులు చేయిస్తున్నారని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. టిడిపి కార్యకర్తలు హోం మంత్రి తానేటి వనితపై దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. మాచర్లలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమాపై, ఎచ్చెర్లలో జడ్‌పిటిసి హేమమాలినిరెడ్డిపై దాడులు చేశారని అన్నారు. జగన్‌పై ఎన్‌డిఎ కూటమి కక్ష కట్టిందని వైసిపి మహిళా విభాగపు అధ్యక్షులు, ఎమ్మెల్సీ పోతుల సునీత విమర్శించారు. అధికారంలోకి వస్తే విద్యారంగంలో తెచ్చిన మార్పులన్నిటినీ రద్దు చేస్తామని చంద్రబాబు ప్రకటించడం తగదని వైసిపి అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ అన్నారు. మరోసారి జగన్‌ను గెలిపించుకోవాలని రాష్ట్ర నూర్ భాష సంఘం నాయకులు దస్తగిరి అన్నారు.

ప్రజలను ఓట్లడిగే అర్హత చిరంజీవికి లేదు : పోసాని

ప్రజారాజ్యం పార్టీ పెట్టి అర్ధాంతరంగా దానిని కాంగ్రెస్‌లో విలీనం చేసి, ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా వున్న చిరంజీవికి, తన తమ్ముడు పవన్‌కల్యాణ్‌ను గెలిపించాలని ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదని సినీ నటులు, వైసిపి నాయకులు పోసాని కృష్ణమురళి అన్నారు. ప్రజలు 18 మంది ఎమ్మెల్యేలను ఇస్తే గంపగుత్తగా కాంగ్రెస్‌కు అమ్మేసి బిజినెస్‌మెన్‌గా మారారని చెప్పారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో ఇంకా అయోమయం
• వర్ల రామయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో ఇంకా అయోమయం నెలకొందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. అక్కడా.. ఇక్కడా.. అంటూ ఓటు వినియోగించుకోకుండా ఉద్యోగులను అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉద్యోగస్తులు తమ ఓటును సక్రమంగా వినియోగించుకునేలా చేయడంలో ఎన్నికల కమిషన్ విఫలమైందని విమర్శించారు. చాలా మంది అధికారులు విధుల్లో ఉన్నారని, వారికి గురు, శుక్రవారాల్లోనూ ఓటు వేసే అవకాశం కల్పించాలని ఇసిని కోరామని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలకు తెరలేపి తమ పార్టీ, తమ అధినేతపై జగన్ విష ప్రచారం చేస్తున్నారని టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాలకు నిధులను ఎన్నికల తరువాత ఇవ్వాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసిందని తెలిపారు. కానీ టిడిపి ఆపిందంటూ ప్రజలను జగన్ మోసం చేస్తున్నారని విమర్శించారు.

చంద్రబాబును కలిసిన ముస్లిం సంఘాల నేతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబును పలు ముస్లిం సంఘాల నేతలు కలిసి మద్దతు తెలిపారు. సౌత్ ఇండియన్ ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యులు, ఎపి ఉలేమా ఆర్గనైజేషన్ నిర్వాహకులు, మౌలానా నయీం ఉర్ రెహ్మాన్‌ఖాన్ రషాద్మి, ఆంధ్ర, తెలంగాణ జమియత్ ఉలేమ్మా ఎ హింద్, ముస్లిం మైనార్టీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు విడివిడిగా చంద్రబాబును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బుధవారం కలిశారు. ఐక్య కార్యాచరణ సమితి ముద్రించిన 'అమరావతితో ముడిపడి ఉన్న ముస్లిముల భవిష్యత్తు', 'జగన్ నిజస్వరూపం' అనే కరపత్రాలను చంద్రబాబు ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
డి.నెం.4-1-1, గాయత్రీ ప్లాజా, 1వ అంతస్తు, కొరిటెపాడు, మెయిన్ రోడ్డు, గుంటూరు-522007. ఫోన్: 0863-2333064, సెల్ : 7625079146
E Mail-guntur@canfinhomes.com (CIN : L85110KA1987PLC008699)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి నిబంధన 8(6) క్రింద హామీ స్థిరాస్తుల అమ్మకం యొక్క ప్రకటన

టు
1) శ్రీ వెరిచర్ల శ్రీనివాస రావు (ఋణగ్రహీత 1), డోర్ నెం.18-22-39, బారా ఈ మామ్ పంజా, ఆనందపేట, గుంటూరు-522001
2) శ్రీమతి వెరిచర్ల శ్రీలత (ఋణగ్రహీత 2), డోర్ నెం.18-22-39/5, బారా ఈ మామ్ పంజా, ఆనందపేట, గుంటూరు-522001

మీలో నెం.1 & 2 గా ఉన్నవారు మా గుంటూరు బ్రాంచి నుండి గృహ ఋణము వినియోగించుకున్నారు మరియు అందులకు హామీగా ఈ దిగువ చెప్పిన నెం.1 గా ఉన్న వారికి చెందిన ఆస్తి తనఖా ఉంచడమైనది. మీ ఋణఖాతా తేది.29.05.2023న నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది మరియు తదుపరి తేది.05.06.2023 నాటి మా డిమాండ్ నోటీసు నందు చెప్పిన బకాయి మొత్తము చెల్లించవలసినదిగా మిమ్ములను కోరడమైనది.

స్థిరాస్తి వివరములు
గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డి.నెం.227/4, డోర్ నెం.4-90లో ఉన్న 65 చ॥గ॥ లేదా 54.6 చ॥మీ॥ల స్థలము అందు గల ఆర్‌సిసి బిల్డింగ్‌నకు హద్దులు: తూర్పు: జాయింట్ రోడ్డు, దక్షిణం: కె వెంకటేశ్వర్లు ఆస్తి, పడమర: ఐ నాగేశ్వరరావు ఆస్తి, ఉత్తరం: జాయింట్ గల్లీ బజార్.

అయినప్పటికినీ మీరు మా డిమాండ్ నోటీసు నందు చెప్పబడిన చట్టబద్ధ కాలపరిమితి లోగా బకాయిలు తిరిగి చెల్లింపు నందు విఫలమైనారు కావున, ఈ దిగువ సంతకందారుడు అధీకృత అధికారిగా సదరు హామీ స్థిరాస్తులను పైన చెప్పిన చట్టం యొక్క సెక్షను 13(4) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8 నిబంధన ప్రకారం, స్వాధీనత తీసుకున్నారు.

కావున మీరు ఋణఖాతాలోని పూర్తి బకాయిలు తేది.05.06.2023 నాటికి రూ.27,67,311/- మరియు తదుపరి వడ్డీ మరియు ఒప్పందరేటు ప్రకారం ఇతర ఛార్జీలతో కలిపి చెల్లించవలెను. ఈ సమాచారము రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా మీ చివరి తెలిపిన చిరునామాకు పంపబడినది మరియు సదరు నోటీసు మీచే స్వీకరింపబడక త్రిప్పి పంపబడినది కావున ఈ ప్రచురణ చేయబడినది.

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంటు) యొక్క నిబంధన 8(6) తో చదవబడే క్రింద ఈ నోటీసు మీకు చిట్టచివరిదిగా మీ యొక్క పూర్తి బకాయి మొత్తములను ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ జారీ చేయబడినది. అట్లు విఫలమైన ఎడల ఈ దిగువ సంతకందారుడు వేలం తేది. నిర్ణయించి, వేలం ప్రకటన ప్రచురించి మరియు హామీ స్థిరాస్తులు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002, నందలి నిబంధనల ప్రకారం విక్రయం జరిపి తమ బకాయి మొత్తములను వసూలు చేసుకొనగలరని దయచేసి గమనించవలెను.

తేది : 08.05.2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు — కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్.,

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking — సిండికేట్ Syndicate
విజయవాడ మెయిన్ బ్రాంచ్ (13340), విజయవాడ, ఆంధ్రప్రదేశ్. ✆ 0866-2567779, 9440905155

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): శ్రీ ముత్తమ్మ మాచర్ల** గారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **లోన్ అకౌంట్ నెం. 33407740000660 క్రింద రూ.29,92,726.10 (ఇరవై తొమ్మిది లక్షల తొంభై రెండు వేల ఏడు వందల ఇరవై ఆరు రూపాయలు మరియు పది పైసలు) మరియు లోన్ అకౌంట్ నెం. 33409730000115 క్రింద రూ.2,96,602.42 (రెండు లక్షల తొంభై ఆరు వేల ఆరు వందల రెండు రూపాయలు మరియు నలభై రెండు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది **29.02.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **06.05.2024వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు, హామీదారులు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, విజయవాడ మెయిన్ బ్రాంచ్** వారికి తేది. 05.05.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి **లోన్ అకౌంట్ నెం. 33407740000660 క్రింద రూ.30,07,452.65 మరియు లోన్ అకౌంట్ నెం. 33409730000115 క్రింద రూ.2,70,904.40** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
ఎ-షెడ్యూల్: ఐటెం నెం-1: కృష్ణా జిల్లా, పటమట ఎస్ఆర్ఒ, కానూరు గ్రామపంచాయతీ ఏరియా, కానూరు గ్రామం, ఆర్.ఎస్. నెం. 200/2, లేఅవుటు నెం. 52/1982, ప్లాట్ నెం: 166 నందు 532.29 చ॥గ॥ లేదా 445.04 చ॥మీ॥ ఖాళీ స్థలంతో అందులోని ఆర్‌సిసి రూఫ్ క్రింది అంతస్తు, మొదటి అంతస్తు, రెండవ అంతస్తు మరియు మూడవ అంతస్తులు గల గ్రూప్ ఇల్లు బిల్డింగ్. హద్దులు: తూర్పు: 2వ ఐటెం మరియు పొట్లూరి కనకదుర్గ యొక్క ఆస్తులు, దక్షిణం: కంచర్ల వెంకట రాజగోపాలరావు యొక్క ఆస్తి, పడమర: కోనేరు గోపాలరావు అమ్మిన ఆస్తి, ఉత్తరం: యార్లగడ్డ ఆంధ్రజ్యోతి యొక్క ఆస్తి. **ఐటెం నెం-2:** పైన తెలిపిన ఏరియాలోని 77.77 చ॥గ॥ లేదా 65.02 చ॥మీ॥ ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: 33-0 అ॥ వెడల్పు పంచాయతీ రోడ్డు, దక్షిణం: పొట్లూరి కనకదుర్గ యొక్క ఆస్తి, పడమర: ఐటెం నెం:1 ఆస్తి, ఉత్తరం: సాలి కోటేశ్వరరావు యొక్క ఆస్తి. ఐటెం నెం.1 మరియు 2 కలిపి మొత్తం విస్తీర్ణం 532.29 + 77.77 = 610.06 చ॥గ॥ లేదా 510.06 చ॥మీ॥.
బి-షెడ్యూల్: కృష్ణా జిల్లా, పటమట ఎస్ఆర్ఒ, కానూరు గ్రామం, 610.06 చ॥గ॥ లేదా 510.06 చ॥మీ॥ ఖాళీ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 41.00 చ॥గ॥ లేదా 34.28 చ॥మీ॥ వాటాతో పైన తెలిపిన ఎ-షెడ్యూలులోని ఐటెం నెం. 1 & 2 లో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ క్రింది అంతస్తు, మొదటి అంతస్తు, రెండవ అంతస్తు మరియు మూడవ అంతస్తులు గల "ది వినాయక నిలయం" అనే పేరు గల **గ్రూప్ హౌస్ బిల్డింగ్ మొదటి అంతస్తులోని 689.00 చ॥అ॥ ప్లింత్ ఏరియా + 108.00 చ॥అ॥ ఉమ్మడి ఏరియా + 100.00 చ॥అ॥ కార్ పార్కింగ్ ఏరియా కలిగిన ఫ్లాట్ నెం. FF-2. హద్దులు:** తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: పైన తెలిపిన ఫ్లాట్ మరియు ఎఫ్ఎఫ్-1 మధ్యనున్న గోడ, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: మెట్లు మరియు ఉమ్మడి వరండా.

తేది: 06.05.2024 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విజయవాడ — కెనరా బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
తాడెపల్లి బ్రాంచి, గుంటూరు జిల్లా-521165.

సీజ్‌చేసిన కారు యొక్క ఇ-వేలం

"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన మా రుణగ్రహీతల దిగువ పేర్కొన్న కార్లను ఇ-వేలం కొరకు కొటేషన్లు ఆహ్వానించబడుచున్నవి. రుణగ్రహీతలు ఇఎంఐ చెల్లించుటలో డిఫాల్టిచెందినందున, బ్యాంకు కార్లను సీజ్‌చేసింది మరియు వాటిని **16.05.2024**న **ఆన్‌లైన వేలం** వేస్తుంది.

క్ర సం.	రుణగ్రహీత పేరు, ఖాతా నం.& బ్రాంచి పేరు	కారు వివరాలు, రిజిస్ట్రేషన్ నం.లు	రిజర్వుధర & ధరావత్తు	వేలం సమయం	కారు వివరాల కొరకు సంప్రదించాల్సిన నం.లు
1.	శ్రీమతి కోట నాగమణి, ఖాతా నం.30029037173, బ్రాంచి: తాడెపల్లి (12870)	వోక్స్‌వ్యాగెన్ విర్ట్యూస్ హైలైన్ 1.0లీ.ల టిఎస్ఐ AT/ AP39RA3455/38724 Kms/ MEXJ22D20NT013401/Petrol /2022	Rs.10,20,000/- & Rs. 1,02,000/-	12.00 PM To 12.30 PM	9553204444 హస్విత మేనేజిమెంట్ సర్వీసెస్

ఇ-వేలం యొక్క నియమాలు& నిబంధనలు: (1) ఇ-వేలం అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు "ఆన్ లైన్" నిర్వహించబడుతుంది. వేలం అనునది బ్యాంకు యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, చేత వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com. వద్ద నిర్వహించవచ్చును. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం (అనుబంధం-2, అనుబంధం-3), డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం యొక్క సాధారణ నియమాలు& నిబంధనలు కలిగియున్న ఇ-వేలం అమ్మకం యొక్క టెండరు పత్రం https://www.bankeauctions.com.లో అందుబాటులో ఉంటాయి. (2) అధీకృత అధికారికి తెలిసిన మరియు వారికి సమాచారం ఉన్నంత మేరకు, అందు చరాస్తుల పై రుణభారాలు లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు రుణభారాలు, వేలంకు పెట్టు చరాస్తి/ల టైటిల్ మరియు చరాస్తులకు సంబంధించిన క్లెయింలు/ హక్కులు/బకాయిలును బిడ్ సమర్పించుటకు ముందు విచారించుకోవలెను. ఈ ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఏదేని ఒప్పందం లేదా ఏదేని ప్రాతినిధ్యంకు బాధ్యత వహించదు. బ్యాంకుకు తెలిసిన మరియు సమాచారం ఉన్నంత వరకు చరాస్తుల పై ప్రస్తుత మరియు తదుపరి రుణభారాల అన్నింటితో విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటర్ ఏవేని థర్డ్-పార్టీ క్లెయింలు/ హక్కులు/బకాయిల కొరకు ఏ రూపంలోనూ బాధ్యులు కారు. (3) రిజర్వు ధరలో 10% ధరావత్తును 15.05.2024న లేదా ముందుగా సా॥04.00గం.లలోగా "స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడెపల్లి బ్రాంచి, గుంటూరు జిల్లా" పేరున తీసిన డిమాండ్ డ్రాఫ్టు (డిడి) ద్వారా చెల్లించవలెను. గెలుపొందిన బిడ్డరుదారు మిగతా మొత్తాన్ని పై పేర్కొన్న ఖాతాకు అదే రోజున వేలం జరిగిన వెంటనే చెల్లించవలెను, లేనిచో ఇప్పటికే చెల్లించిన ధరావత్తు మొత్తం జప్తుచేయబడుతుంది మరియు చరాస్తి యొక్క తిరిగి-వేలం నిర్వహించబడుతుంది. (4) అమ్మకం అనునది బ్యాంకు ద్వారా సిఫారసుచేసిన రూల్స్/ షరతుల ప్రాతిపదికన ఉంటుంది మరియు బ్యాంకు ఏ కారణంచూపకుండానే ఏదేని/ అన్ని ఆఫర్లను ఆమోదించు లేదా తిరస్కరించు అధికారాలు కలిగియుంటుంది. కావున, (5) బ్యాంకు ఏ కారణంచూపకనే గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించుటకు ముందు ఏ సమయమునైనా వేలం ప్రక్రియ/ టెండరును రద్దుచేయు ఆస్కారం ఉంటుంది. (6) గెలుపొందిన బిడ్డరుదారులు అతని పేరున వాహనం బదిలీచేయుటకుగాను అవసరమైన పత్రాలు బ్యాంకుచేత ఇవ్వబడుతుంది. (7) వాహనాలు 14.05.2024 నుండి 15.05.2024న ప్రదర్శనకు పెట్టబడుతుంది. (8) రూ.5,00,000/- వరకుగల రిజర్వు ధర కొరకు బిడ్ పెంపుదల రూ.2,000/- & రూ.5,00,000/-కు పైబడిన రిజర్వు ధర కొరకు రూ.5,000/- (9) వేలం వ్యవధి అరగంట, ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో ఉంటుంది. (10) పాల్గొను అభ్యర్థన/ కెవైసి పత్రాలు/ధరావత్తు చెల్లింపు రుజువు మొ॥వాటి దాఖలుచేయుట కొరకు తేది& సమయం 15.05.2024న లేదా ముందుగా సా04.00గం.లు

తేది: 08.05.2024, ప్రదేశం: తాడెపల్లి — సం/- బ్రాంచి మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ — IDFC FIRST Bank
(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000 ఫ్యాక్స్: +91 44 4564 4022.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)** నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభంధనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఎ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)** బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

క్ర. సం	లోను అకౌంట్ నెం	లోను రకం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1	10062752750	BBG	1. మెసెర్స్ సిరి ట్రేడర్స్ 2. కామిశెట్టి నరసింహారావు, 3. ఎమ్. స్వర్ణ కమల, 4. ముద్దంశెట్టి వెంకట దుర్గామల్లేశ్వరరావు	27.04.2024	INR 1,37,43,169.00/-

ఆస్తి చిరునామా
ఆస్తి-1 : ఆంధ్రప్రదేశ్-521228, కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, కొండపల్లి గ్రామం డిఓ పంచాయతీ యొక్క ఆర్ ఎస్.నం.433/2, పంచాయతీ డో.నం.34-91/1, మూల్యాంకనం నం.3532, మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ సైట్ విస్తీర్ణం 145.05 చ.గ.లు. (121-28 చ.మీ.లు.) కలిగి ఉన్న రెండు అంశములతో పాటు ఆర్.సి.సి. భవనం అందులో బేరింగ్ ప్రస్తుత డో.నం.34-40
ఒకటవ అంశం సరిహద్దులు : 136-17 చ.గ.లు. : తూర్పు : బైపాస్ రోడ్డు, పడమర : కుందేటి సూర్యనారాయణ ఆస్తి, ఉత్తరం : 2వ అంశం మరియు ఎమ్.శామ్‌సన్ ఆస్తి, దక్షిణం : బత్తుల విజయబాబు ఆస్తి.
రెండవ అంశం సరిహద్దులు : 8-89 చ.గ.లు. : తూర్పు : ఎమ్.శామ్‌సన్ ఆస్తి, పడమర : కుందేటి సత్యనారాయణ ఆస్తి, ఉత్తరం : ఎమ్.శామ్‌సన్ ఆస్తి, దక్షిణం : 1వ అంశం.
ఆస్తి-2 : ఆంధ్రప్రదేశ్-522403, గుంటూరు జిల్లా, సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రీ, సత్తెనపల్లి మండలం, గండ్లూరు పంచాయతీ, భీమవరం గ్రామం యొక్క స్థలం మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ డో.నం.277-2 విస్తీర్ణం ఎసి. 1-40 సెంట్లు. (0-5656 హెక్టార్లు) మొత్తం స్థలం/ప్లాట్ ఏరియా 6776 చ.గ.లు. మరియు హద్దులు : తూర్పు : గద్దె పెద్దబ్బయి ఆస్తి, పడమర : తాటికొండ చిన్న కోటేశ్వరరావు ఆస్తి, ఉత్తరం : కటారి కాలేశ్వరరావు ఆస్తి, దక్షిణం : కొత్త లక్ష్మయ్య ఆస్తి.
తేది : 27.11.2020న తహసిల్దార్, సత్తెనపల్లి ద్వారా జారీ చేయబడిన సర్టిఫికేట్ ప్రకారం ప్రస్తుత పశ్చిమం వైపు హద్దులు 25 అ.లు. వెడల్పు సర్కార్ రోడ్డు.

మీకు తెలియజేయవలసినది ఏమనగా **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)** కు బకాయిలను చెల్లిచవలసిందిగా మరియు టేబుల్ లో చూపించిన దాని ప్రకారం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం దాని యొక్క తేదీలతో పాటుగా ఇతర ఖర్చులు, చార్జీలు మరియు ఇతరమైనవి ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోగా చెల్లించవలెను., ఒక వేళ మీరు గనుక చెల్లించడంలో విఫలమైనచో దిగువ సంతకాదారుడు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) ప్రకారం **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)** బ్యాంకు వారు వారి యొక్క ప్రక్రియ మొదలుపెడతారు. కనుక మీరు సెక్షన్ 13(13) ప్రకారం మీరు మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అమ్మడం/లీసు కు ఇవ్వడం గానీ లేదా ఇతర పనులు చేయడానికి మీకు అనుమతి లేదు.

తేది: 09.05.2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ — ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 180030008425
Email ID: loanfirst@homefirstindia.com
homefirst We'll take you home

స్వాధీనతా ప్రకటన
రెఫరెన్స్: ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 యొక్క సబ్-రూల్ (1) క్రింద స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం నం.54 ఆఫ్ 2002) క్రింద దిగువ ఇవ్వబడిన దాని సదరు తేదీలలో జారీచేయబడిన డిమాండ్ నోటీసు అనుసరించి మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, మీరు రుణగ్రహీతలను సదరు నోటీసులు స్వీకరించిన తేది నుండి 60 రోజుల్లోగా బకాయి మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. మీరు రుణగ్రహీత అందరు, నిర్ణీత సమయంలోగా సదరు బకాయి మొత్తాలను చెల్లించుటలో విఫలం చెందియున్నందున, **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** సార్ఫసీ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) యొక్క నియమాల క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తుంది మరియు దాని క్రింద, ఇందు దిగువ పేర్కొన్నట్లుగా సెక్యూర్డ్ అసెట్స్‌ను **స్వాధీనంచేసుకుంది.**

క్ర. సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తాలు (రూ.లలో)	స్వాధీనతా తేది
1.	పెద్దపుడి వెంకట సుజాత లక్ష్మి, కీ॥శే॥ పెదపుడి సత్యనారాయణ, కీ॥శే॥ పెదపుడి సత్యనారాయణ యొక్క ఇతర చట్టబద్ధ ప్రతినిధులు	ఫ్లాట్ నం.1, ఆర్.ఎస్.నం.163/1, మాపెల్ ట్రీ, రాజుల కాలనీ, ఎన్.హెచ్.16, విజయవాడ రోడ్, బాపులపాడు గ్రామం& పంచాయతి, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆం.ప్ర.-521105.	04-12-2023	21,75,656	04-05-2024

రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత/ హామీదారు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు పై పేర్కొన్న తేదీన సదరు రూల్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంచేసుకున్నారు. **రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సర్వజనులను** ఇందుమూలంగా హెచ్చరించడమేమగా, పై పేర్కొన్న ఆస్తులు/సెక్యూర్డ్ అసెట్స్‌తోకాని దాని భాగంలోగాని లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు బకాయి మొత్తాలను దానిపై వడ్డీని పూర్తిగా చెల్లించుటకులోబడి ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్దవహించవలసిందిగా కోరబడుచున్నది.

తేది: 09.05.2024 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విజయవాడ — హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

homefirst We'll take you home
Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com
DEMAND NOTICE U/s 13(2)

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలైన మీరు షెడ్యూలులో పేర్కొన్న ఆస్తి తాకట్టు ద్వారా రుణం పొందియున్నారు మరియు రుణ ఒప్పందం కొరకు రుణగ్రహీత/సహ-రుణగ్రహీతగా దిగువ పేర్కొన్న మీరు వాన్నారు. మీరు చెల్లించుటలో డిఫాల్టి చెందియున్నారు, దీ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్పోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (సర్ఫేసి యాక్ట్) యొక్క నియమాల క్రింద, మీ రుణ ఖాతా **05.05.2024**న నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మేము హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ మీచే చూపిన చిరునామాలకు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(13) తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేశాము. సదరు నోటీసు **05.05.2024**న జారీచేయబడినది మరియు అట్టి నోటీసులో పేర్కొన్నది ఏమనగా మీకు మంజూరైన వివిధ రుణాలను తిరిగిచెల్లించుటలో మీరు డిఫాల్టిచెందారని వాంది. కావున ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)కు నియమాలలో సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) యొక్క నియమాల ప్రకారం ప్రస్తుత ప్రకటన ద్వారా మీకు నోటీసు ఇవ్వబడుచున్నది.

క్ర. సం.	ఖాతా, రుణగ్రహీత(ల) & హామీదారు(ల) పేరు& చిరునామా	స్వాధీనం చేసుకొను సెక్యూరిటీ వివరాలు	డిమాండ్ నోటీసు తేది నాటికి పూర్తి బకాయి ప్లస్ తదుపరి వడ్డీ & ఇతర వ్యయాలు (రూ.లలో)
1	సింగరేసు మనోహర్, సింగరేసు కృష్ణారావు, సింగరేసు లావణ్య, సింగరేసు పద్మావతి,	ఇంటి నెం-డి.నెం.223/సి, మంగళగిరి మునిసిపాలిటీ, 5వ వార్డు, డోర్ నెం.5-182/ఏ45, (పన్ను ప్రకారం డోర్ నెం.5-182ఏ25/4 ప్రకారం, అసెస్ట్ నెం.023011661, సాయినగర్, ఆర్‌డబ్ల్యు 5, మంగళగిరి ఎస్ఆర్ఓ, జిల్లా: గుంటూరు, ఆంధ్రప్రదేశ్, 522503	Rs.1,202,424
2	లేట్ దేవరపల్లి రాయప్ప (మరణించారు), దేవరపల్లి మహేష్, దేవరపల్లి మౌనిక, లేట్ దేవరపల్లి రాయప్ప ఇతర చట్టబద్ధమైన ప్రతినిధులు-(మరణించిన)	ఇంటి డోర్‌నెం.393/ఏ/ఏ1, ఫిరంగిపురం గ్రామ తాలూకా, డోర్ నెం.16-151/1, అసెస్ట్ నెం.3206, ఫిరంగిపురం జిపి & గ్రామం, ఫిరంగిపురం ఎస్ఆర్ఓ జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522438	Rs.1,715,853
3	పినిపే సాగర్, పినిపే వరూధిని,	ఇంటి ఆర్.ఎస్‌నెం.497, డోర్ నెం.1-114, అసెస్ట్ నెం.114 శివాలయం వీధి, పెరికీడు గ్రామం &పంచాయతీ, బాపులపాడు మండలం, కృష్ణా డిటి, హనుమాన్ జంక్షన్, ఆంధ్రప్రదేశ్-521110	Rs.1,565,540

పై పేర్కొన్న మొత్తాలను వడ్డీ& ఖర్చులతో ఈనోటీసు ప్రచురణ తేది నుండి 5196 (పాతది), న్యూ మున్సిపల్ నెం.17-2-180, విస్తీర్ణం 300చ.గ.లు, చవాని నది అలీ బేగ్, హైదరాబాద్, తెలంగాణ-500023 నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్ములను కోరబడుచున్నది, లేనిచో, ఏదైతే, రుణగ్రహీతలు, తాకట్టుదారులు మరియు హామీదారుల సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసు కొనుటతోసహా సెక్యూర్డ్ అసెట్స్ అన్ని లేదా ఏదేని ఒకటి లేదా మరిన్ని పై సదరు చట్టం యొక్క నియమాల క్రింద అవసరమైన చర్యను **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** తీసుకొంటుంది. దిగువ వాటితోపాటు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు అందుబాటులోగల అధికారాలు: (1) సెక్యూర్డ్ అసెట్స్‌రియలైజింగ్ కొరకు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయు అధికారలతో సహా రుణగ్రహీతలు/హామీదారుల సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొంటుంది (2) సెక్యూర్డ్ అసెట్స్ రియలైజింగ్ మరియులీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయు అధికారాలతోసహా సెక్యూర్డ్ అసెట్స్ నిర్వహణ మరియు మీచే బదిలీచేయబడినట్లైతే బదిలీచేయబడిన సెక్యూర్డ్ అసెట్స్ రియలైజేషన్ మరియు అన్ని హక్కుల్లో రద్దుఅవుతాయి. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) యొక్క నియమాలలో, మీరు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క ముందస్తు అనుమతి లేకుండా హోమ్ ఫైస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు హైపోతికేటెడ్/ తాకట్టుచేసిన మరియు పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్ ఏదేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతర రూపాలు (మీ వ్యాపారంకు ఇతరత్రా)గా కాని బదిలీచేయుట నుండి మీరు నిషేదింపబడినారు.

ప్రదేశం: గుంటూరు/ క్రిష్ణ — సం/- అధీకృత అధికారి,
తేది: 09-05-2024 — హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

ఇవిఎంకు పూజలు చేసి చిక్కుల్లో పడ్డ మహిళా కమిషన్ అధ్యక్షురాలు

పూణె : మంగళవారం జరిగిన మూడో దశ పోలింగ్ సందర్భంగా పూణెలో ఓ విచిత్రమైన సంఘటన చోటు చేసుకుంది. అభ్యర్థి గెలుపు కోసం ఏకంగా మహిళా కమిషన్ అధ్యక్షురాలు ఇవిఎంకు పూజలు చేసి వార్తల్లో నిలిచారు. పూణెలోని ఖక్వాస్లా ప్రాంతంలోని పోలింగ్ కేంద్రానికి మహారాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు రూపాలి చకంకర్ హారతి పళ్లెంతో వెళ్లి ఇవిఎంకు పూజలు చేశారు. దీంతో స్థానిక ఎన్నికల అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమెపై సంహగఢ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా రూపాలీ మహారాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్‌కి మద్దతుగా ప్రచారం చేశారు.

328 స్థానాల్లోనే కాంగ్రెస్ పోటీ

లోక్‌సభ ఎన్నికల చరిత్రలోనే తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ ఈ తడవ అతితక్కువ స్థానాల్లో పోటీ చేస్తోంది. కేంద్రంలో బిజెపిని ఓడించేందుకు 'ఇండియా' బ్లాక్‌గా ఏర్పడి, పలు రాష్ట్రాల్లో వివిధ భావ సారూప్య పార్టీలతో అవగాహన కుదుర్చుకోవడం వలన కాంగ్రెస్ పోటీ చేసే స్థానాల సంఖ్య ఎన్నడూలేని స్థాయిలో పడిపోయింది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ 328 లోక్‌సభ స్థానాల్లోనే పోటీ చేస్తోంది. 'ఇండియా' పార్టీలకు 101 స్థానాల కేటాయింపుతో కాంగ్రెస్ సీట్లు తగ్గాయి. 2004 లోక్‌సభ ఎన్నికల్లో అతి తక్కువగా 417 స్థానాల్లో కాంగ్రెస్ పోటీచేయగా, 2009లో 440 సీట్లలో, 2019లో 421 స్థానాల్లో పోటీ చేసింది. కాంగ్రెస్‌కు బలమున్న కొన్ని రాష్ట్రాల్లో మిత్రపక్షాలకు సీట్లను వదిలేసింది. కర్ణాటక, ఒడిశాల్లో ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తుండగా ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌ల్లో హస్తం పోటీ బాగా తగ్గిపోయింది. 2019లో కర్ణాటకలో 21 స్థానాల్లో పోటీ చేయగా ఈసారి మొత్తం 28 సీట్లలో బరిలోకి దిగింది. ఒడిశాలోనూ గత ఎన్నికల్లో 18 స్థానాల్లో పోటీ చేయగా ఈసారి 20 స్థానాల్లో పోటీచేస్తోంది. మిజోరాంలో ఒకే ఒక్క స్థానంలో పోటీ చేస్తోంది. ఉత్తరప్రదేశ్‌లో 2019లో 67 స్థానాల్లో పోటీచేయగా ఈసారి సమాజ్‌వాదీ పార్టీతో పొత్తులో భాగంగా 17 స్థానాల్లో పోటీ పడుతోంది. పశ్చిమబెంగాల్‌లో 42 స్థానాలకు గాను గత ఎన్నికల్లో 40 చోట్ల పోటీ చేయగా ప్రస్తుతం ఇండియా కూటమిలోని లెఫ్ట్ పార్టీలకు సీట్లు కేటాయించడంతో 14 స్థానాల్లో పోటీ పడుతోంది. మహారాష్ట్రలో ఇండియా బ్లాక్ పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు జఠిలమయ్యింది. 2019లో ఎన్‌సిపితో భాగస్వామ్యం ఉండగా ఈసారి ఉద్ధవ్ శివసేన కూడా కలవడంతో ముగ్గురిలో సీట్ల సర్దుబాటు చేయడంతో 25 స్థానాలనుంచి 17 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఢిల్లీలో ఆప్ పార్టీకి గట్టి పట్టు ఉండటంతో పొత్తులో భాగంగా మూడు స్థానాల్లోనే పోటీ పడుతోంది. హర్యానా, మిజోరాంలో ఒక స్థానంలోనూ, గుజరాత్‌లో 25 స్థానాల్లో పోటీ చేస్తోంది. రాజస్థాన్‌లో మూడు స్థానాలు... సిపిఎం, ఆర్‌ఎల్‌పి, బిఎపిలకు ఒక్కో సీటును కేటాయించింది. త్రిపురలో సిపిఎంకు ఒక స్థానం అవగాహనలో ఇవ్వగా, జమ్ముకాశ్మీర్‌లో ఐదు స్థానాలకుగాను మూడు చోట్ల పోటీ చేస్తోంది. సూరత్, ఇండోర్ స్థానాల్లో అభ్యర్థుల విరమణతో 330 సీట్ల నుంచి 328 స్థానాల్లోనే బరిలో ఉంది.

ఒడిశాలో మొదటి దశ పోలింగ్ ఈనెల 13న జరుగనుండడంతో ప్రచారం పతాకస్థాయికి చేరింది. రాష్ట్రంలో ఉన్న 147 అసెంబ్లీ, 21 లోక్‌సభ స్థానాలకు నాలుగు దశల్లో పోలింగ్ జరుగుతున్న విషయం విదితమే. బిజెడి, బిజెపి అన్ని అసెంబ్లీ, ఎంపి స్థానాల్లో పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ 145 స్థానాల్లో పోటీ చేస్తోంది. సిపిఎం, జెఎంఎం పార్టీలకు చెరో సీటును కేటాయించింది. పార్లమెంట్ స్థానాలకు సంబంధించి కాంగ్రెస్ 20 స్థానాల్లో పోటీ చేసి, జగత్‌సింగ్‌పూర్ స్థానాన్ని సిపిఐకు కేటాయించింది. సిపిఎం ఎనిమిది అసెంబ్లీ, ఒక ఎంపీ స్థానంలో తన అభ్యర్థులను నిలబెట్టింది. సిపిఐ పది అసెంబ్లీ, ఒక ఎంపీ స్థానంలో పోటీ చేస్తోంది. జెఎంఎం 16 అసెంబ్లీ, ఒక పార్లమెంట్ సెగ్మెంట్ బరిలో అభ్యర్థులను పోటీలో నిలిపింది. 2019 ఎన్నికల్లో బిజెడి 112 అసెంబ్లీ, 12 ఎంపీ సీట్లను కైవసం చేసుకుంది. బిజెపి 23 అసెంబ్లీ, 8 ఎంపీ స్థానాల్లో విజయం సాధించగా, కాంగ్రెస్ తొమ్మిది అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానం గెలుపొందింది. ఈసారి ఎన్నికల్లో ఆధిపత్యం కోసం ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి.

ఒడిశాలో నువ్వా నేనా?

- బిజెడిపై ప్రభుత్వ వ్యతిరేకత
- భాషా, భావోద్వేగాలను రెచ్చగొడుతున్న బిజెపి

తోట బీమారావు

ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో అత్యధిక సీట్లలో విజయం సాధిస్తామని బిజెడి నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిజెపికి ఎన్నికల ముందు వరకు కేంద్రంలో మద్దతు ఇస్తుండడంతో, రెండు పార్టీలూ ఒక్కటేనన్న అభిప్రాయం ప్రజల్లోకి బలంగా వెళ్లింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు, కార్మిక వ్యతిరేక బిల్లులకు బిజెడి మద్దతు ఇవ్వడం, ఆ పార్టీకి కొంత నష్టం తెచ్చిందన్న భావన ప్రజల్లో నెలకొంది. కేంద్ర సమాచార మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాజ్యసభకు ఎన్నికయ్యేందుకు బిజెడి ఎమ్మెల్యేలు సహకరించడమూ ఆ పార్టీకి చేటు తెస్తోంది. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీ ఒక్కటైపోయాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బిజెడి ప్రభుత్వం సుమారు 25 ఏళ్లుగా అధికారంలో కొనసాగతుండడంతో, ప్రజల్లో ఆ పార్టీపై వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈసారి 33 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చింది. ఎంపిలలో ఆరుచోట్ల కొత్తవారికి అవకాశం ఇచ్చింది. నవీన్ పట్నాయక్ ఇమేజ్ తమను గట్టెక్కిస్తుందని బిజెడి శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న బిజెడి, బిజెపి

ప్రస్తుత ఎన్నికల్లో బిజెడి, బిజెపి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. తొలుత ఇరు పార్టీల మధ్య పొత్తు ఉంటుందన్న చర్చ నడిచింది. పొత్తులు విఫలమయ్యాయని, విడివిడిగా పోటీ చేయనున్నట్లు రెండు పార్టీల నేతలు ప్రకటించారు. విడివిడిగా పోటీ చేయడం వెనుక రహస్య అజెండా దాగున్నట్లు తెలుస్తోంది. బిజెపి, బిజెడి కలిసి పోటీ చేస్తే ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్‌కు బదిలీ అయి, ఆ పార్టీ లాభపడుతుందని గుర్తించిన ఇరు పార్టీలూ కూడబలుక్కునే స్నేహపూర్వక పోటీకి సిద్ధమైనట్లు తెలుస్తోంది.

భాషా భావోద్వేగాలు రెచ్చగొడుతున్న బిజెపి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక బిల్లులకు మద్దతు ఇచ్చినప్పటికీ బిజెడిని ఓడించేందుకు బిజెపి సర్వశక్తులూ ఒడ్డుతోంది. ఒడిశా పీఠాన్ని చేజిక్కించుకునేందుకు రకరకాల వ్యూహాలు అమలు చేస్తోంది. బిజెడి ఎంపీలు, ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుంటూ బలహీనపరిచే ప్రయత్నం చేస్తోంది. అయోధ్య రామమందిరం అంశాన్నీ ప్రస్తావిస్తూ బిజెడిని ఇరకాటంలో పెడుతోంది. కేంద్ర మంత్రి అమిత్‌షా గత నెల 26న సోనేపూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో బిజెడి ప్రభుత్వాన్ని దించాలంటూ పిలుపునిచ్చారు. అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవ సమయంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకు నవీన్ పట్నాయక్ ప్రయత్నించారంటూ హిందువులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. ఇటీవల కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ సైతం నవీన్ పట్నాయక్ ప్రభుత్వంపై రకరకాల ఆరోపణలు చేస్తూ 50 పేజీల ఛార్జిషీట్‌ను వెలువరించారు. ఒడియా అస్మిత (ఒడియా గర్వం), ఆత్మగౌరవం అంశం పేరుతో నవీన్ ప్రభుత్వంపై ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు, బిజెపి రాష్ట్ర నాయకులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఒడిశా భాష, సంస్కృతిని నవీన్ పట్నాయక్ అర్థం చేసుకోవడం లేదని దుమ్మెత్తిపోస్తున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే మచ్చకుంద్‌తో పాటు కొన్ని ఒరియా మాట్లాడే ప్రాంతాలు ఒడిశా చిత్రపటంలో గల్లంతయ్యాయని, ఒడిశా ప్రభుత్వ అధికారులు తప్పుడు ఉచ్చారణలతో ఒరియా భాషకు తీవ్ర నష్టం వాటిల్లుతోందంటూ ప్రజల్లో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.

పుంజుకుంటున్న కాంగ్రెస్

ఈ ఎన్నికల్లో 145 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను బరిలో నిలిపింది. సిపిఎం, జెఎంఎంలకు చెరో స్థానాన్ని కేటాయించింది. సుందరఘర్ పార్లమెంట్ సెగ్మెంట్‌లోని బొనై స్థానాన్ని సిపిఎంకు, బిరమిత్రపూర్ స్థానంలో జెఎంఎంకు మద్దతు ఇస్తోంది. గతం కంటే అధిక స్థానాల్లో విజయం సాధించేందుకు ఆ పార్టీ గట్టి ప్రయత్నం చేస్తోంది. బిజెడి ప్రభుత్వ వ్యతిరేక ఓటు తమకు బదిలీ అవుతుందని భావిస్తోంది. పైగా బిజెడి, బిజెపి ఒక్కటేనన్న భావన ప్రజల్లోకి వెళ్లడం తమకు లాభిస్తుందని నాయకులు అంచనా వేస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఐదు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు. అభ్యర్థుల ప్రకటన తర్వాత కాంగ్రెస్ పార్టీ కాస్త పుంజుకున్నట్లు కనిపిస్తోంది. ఆ పార్టీలో లోపాలూ లేకపోలేదు. ఒడిశాలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు బరిలో దిగడంతో ఆయా జిల్లాలకే పరిమితమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బిజెడి, బిజెపి నుంచి వచ్చిన వారికి టికెట్లు ఇవ్వడం, పార్టీని నమ్ముకున్న వారిని పక్కనపెట్టడంతో కొన్నిచోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు రెబల్స్‌గా బరిలో దిగారు. ఇండియా వేదిక పార్టీలను కలుపుకుని అన్నిచోట్లా వారి సహకారం తీసుకుంటే, మెరుగైన ఫలితాలు వస్తాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పర్లాకిమిడిలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బిజుకుమార్ పట్నాయక్

శరత్ పట్నాయక్
ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు

మన్మోహన్ సమాల్
ఒడిశా బిజెపి అధ్యక్షుడు

మార్పు దిశగా కాశ్మీరీలు

- దేశాన్ని ఆకర్షిస్తున్న లడఖ్ ఎన్నికలు
- అనంతనాగ్-రాజౌరీలో త్రిముఖపోటీ
- బిజెపి విద్వేష ప్రచారం

రాజ్యాంగంలోని 370 అధికరణం తొలగించి జమ్మూకాశ్మీర్‌ను జమ్మూకాశ్మీర్, లడఖ్ రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా మోడీ సర్కారు విభజించిన తదుపరి తొలి సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. జమ్మూకాశ్మీర్‌లో 2019 నుంచి కొనసాగుతున్న కేంద్రపాలన తీవ్రమైన అణచివేతకు దారితీసింది. స్వయం ప్రతిపత్తి రద్దు, రాష్ట్ర హోదా పోయి కేంద్రపాలిత ప్రాంతాల ఏర్పాటుతో స్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతోంది. మార్పు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఆర్టికల్ 35ఎతో కూడిన ప్రత్యేకహోదాను డిమాండ్ చేస్తూ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి), జమ్మూ అండ్ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి), సిపిఐ(ఎం) ఇతర ప్రధాన కాశ్మీరీ రాజకీయ పార్టీలు కలిసి పీపుల్స్ అలయన్స్‌గా ఏర్పడి స్థానిక సమస్యలపై పోరాడుతున్నాయి. కానీ లోక్‌సభ ఎన్నికల్లో కొన్ని చోట్ల విడిగా తలపడుతున్నాయి.

అంతర్జాతీయ సరిహద్దు

విస్తీర్ణపరంగా దేశంలోనే అతి పెద్ద నియోజకవర్గం లడఖ్. కార్గిల్‌లో ముస్లింల, లేహ్‌లో భౌద్ధులు మెజారిటీ ఓటర్లుగా ఉన్నారు. ఇండియా కూటమి సీట్ల సర్దుబాటులో భాగంగా జమ్మూకాశ్మీర్‌లో మూడు చోట్ల, లడఖ్ ఒక సీటుకు కాంగ్రెస్ అభ్యర్థులను నిలబెట్టాయి. లడఖ్‌లో భౌద్ధమతానికి చెందిన త్సెరింగ్ నమ్‌గ్యాల్‌ను కాంగ్రెస్ నుంచి బరిలో దించడంతో ఇండియా బ్లాక్‌లో అంతర్గతంగా మనస్పర్ధలు పొడసూపాయి. ముస్లిం మెజారిటీ ఉన్న కార్గిల్‌కు చెందిన అభ్యర్థిని నిలబెట్టాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హాజీ అస్గర్ అలీ కర్బాలియా, ఎన్‌సి ఖమార్ అలీ డిమాండ్ చేశారు. దీంతో అభ్యర్థి ఎంపిక విషయంలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. వేదిక భాగస్వామ్యులతో చర్చించి ఒకతాటి మీదికి కాంగ్రెస్ తీసుకురాలేకపోయింది. కార్గిల్‌లోని కాంగ్రెస్ యూనిట్ షియా ముస్లిం హాజీ హనీఫా జాన్, కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ (కెడిఎ) నుంచి సజ్జద్ స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. ఇక బిజెపి తమ అభ్యర్థిగా తషి గ్యాల్‌సన్‌ను నిలబెట్టింది. 2019లో బిజెపి తరుపున త్సెరింగ్ నమ్‌గ్యాల్ గెలుపొందారు. ఈసారి ఆయన కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్నారు. 2023లో జరిగిన లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఎన్నికల్లో ఎన్‌సి, కాంగ్రెస్ కలిసి పాల్గొన్నాయి. ఈ కూటమి 26 స్థానాల్లో 19 గెలుపొందగా, బిజెపి రెండు, ఇతరులు 5 గెలుచుకున్నారు. లడఖ్‌కు రాష్ట్ర హోదా, ఆరవ షెడ్యూల్ కోసం 57 రోజులుగా పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిర్వహిస్తున్న శాంతియుత ఆందోళన ఎన్నికల్లో చర్చనీయాంశమైంది. లడఖ్‌లో మొత్తం 1,82,571 మంది ఓటర్లు ఉన్నారు. 91,703 మంది పురుషులు మరియు 90,867 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇక్కడ మే 20న పోలింగ్ జరగనుంది.

తషి గ్యాల్‌సన్

త్సెరింగ్ నమ్‌గ్యాల్

కమలం సోషల్ ఇంజనీరింగ్

బిజెపి వ్యూహాల్లో భాగంగా రజౌరీ ఓటర్లను ఆకట్టుకునేందుకు పహారీ గిరిజనులను ఎస్‌సి జాబితాలో చేర్చింది. అగ్రవర్ణ కులాల్లో వెనకబడిన వారికి ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీలిచ్చింది. బరిలో లేకపోయినా జాఫర్ మహ్నాస్‌కు మద్దతిస్తోంది. మే7న జరగాల్సిన ఈ ఎన్నిక మే 25 కి వాయిదా పడటంతో బిజెపి తనకు అనుకూలంగా పావులు కదుపుతుందనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

ఎలక్షన్ డెస్క్

అనంతనాగ్‌లో ముఫ్తీకి గిరిజన ఓటు బ్యాంక్

అనంతనాగ్ - రజౌరీలో త్రిముఖ పోటీ నెలకొంది. పీపుల్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి) అభ్యర్థి మెహబూబా ముఫ్తీ, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) అభ్యర్థి అల్తాఫ్, జమ్మూకాశ్మీర్ అపనీ పార్టీ నుంచి జాఫర్ మహ్నాస్ బరిలో ఉన్నారు. ఓటమి భయంతో ఈ స్థానంలో బిజెపి అభ్యర్థిని నిలబెట్టకపోయినా అపనీ పార్టీకి మద్దతు ఇచ్చింది. 2019 ఆగస్టులో పిడిపి, ఎన్‌సిలు గుప్కర్ కూటమిగా ఏర్పడి జమ్మూకాశ్మీర్ పునరుద్ధరణ, ప్రత్యేకహోదా కోసం కలిసి పనిచేశాయి. ఈ ఎన్నికల్లో విడిగా తలపడుతున్నాయి. కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి, ప్రత్యేకహోదా, సహజవనరుల కార్పొరేటీకరణ వంటి ప్రధాన అంశాలపై దృష్టి సారించాయి. అనంతనాగ్ తన సొంత నియోజకవర్గం కావడంతో గెలుపుపై ముఫ్తీ దృష్టి సారించింది. 2018లో గుజ్జార్ బాలిక అత్యాచారానికి వ్యతిరేకంగా, 2019లో అటవీ భూముల నుంచి గుజ్జర్లను, బకర్వాల్‌లను ఖాళీ చేయించడానికి వ్యతిరేకంగా ముఫ్తీ చేపట్టిన నిరసన కార్యక్రమాల వల్ల ఆమెకు గిరిజన ఓటు బ్యాంకు పెరిగింది. ఈ సీటు గెలుపు ప్రభావం రాబోయే అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం పడనుండటంతో ఎన్‌సి కూడా విజయం కోసం పోరాడుతోంది. పిడిపి నుంచి దక్షిణకాశ్మీర్ నాయకులను తనవైపు తిప్పుకోవాలని చూస్తోంది.



కలం బాణాలు

మైనార్టీలో హర్యానా సర్కార్

నూరుగొడ్ల తిన్న పిదప
గాలికూలె రాబందు
హర్యానా ఎదురు దెబ్బ
మోడీజీ ఏమందు?

సమయముంది గనక
వేయకపోతార ఎత్తు
కుటిలనీతి తోటిమళ్ళి
ప్రజాస్వామ్య మే చిత్తు?

మోడీతో చెప్పిస్తారా : బాబుకు వడ్డే ప్రశ్న

అదిమాత్రం అడక్కండి
శోభనాద్రిగారు
నిప్పులు కక్కేబాబు
చిక్కుల్లో పడతారు

లాండ్‌యాక్టుపై పాపం
ఎంత యాక్టు చేసినా
ఆదేశించిన మోడీ
అసలురంగు దాగునా?

ఎన్డీయే గెలిస్తే ఉక్కు పరిరక్షణ అసాధ్యం : జగన్

ఎన్డీయే కేయు ఓటు
ఉక్కు ఫ్యాక్టరీకి చేటు
చాలా ఆలస్యమైన
ఒక్కనిజం ప్రజకు చాటు

మొత్తానికి మోడీ పై
ముఖ్యమంత్రి విమర్శనం
మూడేళ్ళుగ సాగుపోరు
సత్యానికి నిదర్శనం

- తె.ర

పేట ఎంపిగా సిటింగా ! కొత్తవారా !!

- మరోసారి గెలవడానికి శ్రీకృష్ణదేవరాయలు పట్టు
- బిసి కార్డుతో విజయం తనదేనంటున్న అనిల్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నర్సరావుపేట ఎంపి స్థానానికి జరుగుతున్న ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరికి వారు తమదే విజయమనే ధీమాగా ఉన్నారు. 2019 ఎన్నికల్లో వైసిపి నుంచి ఎంపిగా గెలుపొందిన లావు శ్రీకృష్ణదేవరాయలు ఈసారి టిడిపి నుంచి, నెల్లూరు ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌యాదవ్ వైసిపి నుంచి, అలెగ్జాండర్ సుధాకర్ ఇండియా వేదిక తరపున కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఇతరులు పోటీలో ఉన్నా ...ప్రధాన పోటీ వీరి మధ్యే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెపుతున్నారు. 1952 నుంచి 2019 వరకూ 15 సార్లు ఎన్నికలు జరగగా, తొమ్మిది సార్లు కాంగ్రెస్, నాలుగు సార్లు టిడిపి, ఒకసారి వైసిపి, ఒకసారి ఇండిపెండెంట్ గెలుపొందారు. స్థానికేతరులుగా నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, కె.రోశయ్య, మోదుగుల వేణుగోపాలరెడ్డి, రాయపాటి సాంబశివరావు, శ్రీకృష్ణదేవురాయలు ఎంపిలుగా గెలుపొందారు. స్థానిక, స్థానికేతరులను ఆదరించిన ఘనత ఈ నియోజకవర్గ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.

గత ఎన్నికల్లో శ్రీకృష్ణదేవరాయలు 1,53,979 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. ఈసారి మెజార్టీ తగ్గినా గెలుపు తనదేనని ఆయన ధీమాగా ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఓటు ప్రభావంతో గత ఐదేళ్లుగా ప్రజలతో మంచి సంబంధాలు కొనసాగించిన శ్రీకృష్ణదేవరాయలు పట్ల కొన్ని తరగతుల ప్రజల్లో సానుకూలత ఉండటం టిడిపికి అనుకూలాంశం. అనిల్‌కుమార్ వైసిపి అభ్యర్థిగా ఖరారైన కొద్ది రోజులకే ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి వైసిపికి

లావు శ్రీకృష్ణదేవరాయలు

పి.అనిల్‌కుమార్‌యాదవ్

రాజీనామా చేసి శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో టిడిపిలో చేరారు. అనిల్‌కుమార్ బిసి కార్డుకు జంగా ద్వారా 'బ్రేకులు' వేయాలని శ్రీకృష్ణదేవరాయలు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం జంగా టిడిపి గెలుపునకు విస్తృతంగా తిరుగుతున్నారు. శ్రీకృష్ణదేవరాయలు ఐదేళ్లుగా పలు పథకాలను మంజూరు చేయించడం, సౌమ్యుడిగా, నిజాయితీ పరుడుగా పేరు ఉండటం వల్ల అన్ని తరగతుల్లో ఆదరణ ఉందని టిడిపి నాయకులు చెపుతున్నారు.

ఇక్కడ ఇప్పటివరకు ఏ పార్టీ ఒక్కసారీ బిసిలకు అవకాశం ఇవ్వని నేపథ్యంలో సిఎం జగన్ తొలిసారి తనకు అవకాశం ఇచ్చినందున విజయం చేకూర్చాలని వైసిపి అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ తన ప్రచారంలో చెపుతున్నారు. అంతేగాక తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయంటున్నారు అనిల్. ప్రభుత్వ వ్యతిరేకత కొంతున్నా బిసిలు అధిక సంఖ్యలో ఉండటం వల్ల అనిల్‌కుమార్‌తో పాటు తమ విజయావకాశాలూ మెరుగుపడతాయని వైసిపి అసెంబ్లీ అభ్యర్థులు కూడా ఆశలు పెట్టుకున్నారు. చిలకలూరిపేట, సత్తెనపల్లి, వినుకొండ, గురజాల టిడిపికి, పెదకూరపాడు, మాచర్ల, నరసరావుపేట వైసిపికి అనుకూలంగా ఉన్నాయనే చర్చ గత

అలెగ్జాండర్ సుధాకర్

కొద్దిరోజులుగా రాజకీయ నాయకుల మధ్య జరుగుతోంది.

గతంలో కాంగ్రెస్‌కు బలమైన నియోజకవర్గంగా ఉండడం వల్ల కాంగ్రెస్ అభ్యర్థి అలెగ్జాండర్ సుధాకర్ ఈసారి ఎన్నికలలో కొంత ప్రభావం చూపించనున్నారు. బిజెపిని వ్యతిరేకిస్తున్నవారు అటు టిడిపి, ఇటు వైసిపికి ఓటు వేయడానికి ఇష్టపడటం లేదు. వీరి ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి దక్కించుకునే అవకాశం ఉంది. దీనివల్ల అటు వైసిపికి, ఇటు టిడిపికి కొంత నష్టం జరగవచ్చు.

ఇండియా ఫోరం బలపరచిన సిపిఐ(ఎం) అభ్యర్థి జొన్నా శివశంకరరావు విజయాన్ని కాంక్షిస్తూ.. తాడేపల్లిలో బుధవారం జరిగిన బహిరంగ సభలో 'నయవంచన' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, చిత్రంలో మధు, కె రామకృష్ణ

జనసేనకు 'చిరు' మద్దతుపై సస్పెన్స్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

చిరంజీవి... ఆ పేరు తెలియని వాళ్లు రాష్ట్రంలోనే ఉండరు. చిత్ర పరిశ్రమలో రారాజుగా వెలిగి కొంతకాలం ప్రజారాజ్యం పార్టీకి అధ్యక్షునిగా ఉండి, ఎంఎల్ఎగా, రాజ్యసభ సభ్యునిగా, కేంద్ర మంత్రిగా కూడా పనిచేసిన చిరంజీవి మద్దతు తమకు ఉంటే బాగుంటుందని అనేక పార్టీల నేతలు ఎదురుచూస్తుంటారు. ఆయనకు ఉన్న అభిమానుల సంఖ్య లక్షల్లో ఉండడమే ఇందుకు కారణం. అయితే ఇప్పుడు అదే చిరంజీవి అవలంబిస్తున్న విధానం అనేక ప్రశ్నలకు తావిస్తోంది. అయన మద్దతు తన తమ్ముడైన పవన్ కల్యాణ్ పార్టీకి సంపూర్ణంగా ఉందా అన్నదే ప్రస్తుత సందేహం. తెలుగుదేశం, బిజెపిలతో కలిసి కూటమిలో జనసేన కూడా ఉంది. రాష్ట్రంలో 21 శాసనసభ స్థానాల్లో, రెండు పార్లమెంట్ స్థానాల్లో ఆ పార్టీ పోటీ చేస్తోంది. పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పిఠాపురం అసెంబ్లీ బరిలో ఉన్నారు. అయితే తాజాగా చిరంజీవి కొన్ని వీడియోలు విడుదల చేశారు. అందులో ముందుగా అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి సిఎం రమేష్, విశాఖ జిల్లాలోని పెందుర్తి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పంచకర్ల రమేష్‌లకు మద్దతుగా చిరంజీవి మాట్లాడారు. అలాగే సొంత తమ్ముడు పవన్‌పైనా చిరంజీవి ప్రశంసలు గుప్పిస్తూ... ప్రజల గురించి, వారి సమస్యల గురించే ఎక్కువ తపన పడుతుంటారని వ్యాఖ్యానిస్తూ అతనిని పిఠాపురం ఓటర్లు గెలిపించాలని కోరారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ తమ్ముని సొంత పార్టీ అయిన జనసేనకు మాత్రం అధికారికంగా మద్దతు ప్రకటించకపోవడం గమనార్హం. అదే వీడియోలో మొత్తం జనసేన అభ్యర్థులందరినీ గెలిపించాలని కోరి ఉంటే బాగుండేదని ఆ పార్టీ అభ్యర్థులు అంటున్నారు. అదే భావన పవన్‌కల్యాణ్‌లోనూ ఉందని, మరి ఆయన ఈ విషయాన్ని చిరంజీవికి చెప్పారా లేదా తెలియడం లేదని కొంతమంది జన సైనికులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే చిరంజీవి నుంచి మరికొన్ని వీడియోలే వస్తాయా, లేక తమ్మునికి సాయంగా ప్రత్యక్షంగా ఎన్నికల ప్రచారంలోకి దిగుతారా అన్నది చూడాల్సి ఉంది. చిరంజీవి తన రాజకీయ ప్రస్థానంలో చివరిగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు.



విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో హోరా హోరీ

- పోటాపోటీగా కేశినేని సోదరుల ప్రచారం
- ప్రజలను ఆకట్టుకుంటున్న ఇండియా వేదిక అభ్యర్థి భార్గవ్ ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలో వైసిపి, టిడిపి, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య ప్రధానంగా పోటీ నెలకొంది. వైసిపి తరపున కేశినేని శ్రీనివాస్ (నాని), టిడిపి తరపున కేశినేని శివనాథ్ (చిన్ని), కాంగ్రెస్ తరపున వల్లూరి భార్గవ్ బరిలో ఉన్నారు. సిట్టింగ్ ఎంపి కేశినేని నాని ఎన్నికల షెడ్యూల్‌కు కొద్దిరోజులు ముందు టిడిపిని వీడారు. ఆయన రెండుసార్లు వరుసగా ఆ పార్టీ తరపున ఎంపిగా ఎన్నికయ్యారు. మూడోసారి బరిలోకి దిగిన ఆయన ఈసారి వైసిపి తరపున పోటీ చేస్తున్నారు. ఆయనకు టికెట్ నిరాకరించిన టిడిపి... కేశినేని చిన్నిని రంగంలోకి దింపింది. ఆయన నానికి స్వయాన సోదరుడే. సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ, ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి భార్గవ్ పోటీలో ఉన్నారు. వీరితోపాటు బిఎస్‌పి తదితర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 19 మంది పోటీలో ఉన్నారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలో విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పుతోపాటు తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాలున్నాయి. ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని తీవ్రతరం చేశారు.

వల్లూరి భార్గవ్ ఉధృత ప్రచారం

ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి వల్లూరి భార్గవ్ తన ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఆయన తరపున ప్రచారానికి ఎపిసిసి అధ్యక్షులు షర్మిల విజయవాడ, తిరువూరు తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. వేదిక తరపున సిపిఎం, సిపిఐ రాష్ట్ర స్థాయి నేతలు కూడా ప్రచారం చేస్తున్నారు. సిపిఎం, సిపిఐ పోటీ చేస్తున్న విజయవాడ సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థి భార్గవ్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.



కేశినేని ట్రస్టు ద్వారా ఉచిత వైద్య శిబిరాలు

తన సోదరుడు కేశినేని నాని పార్టీకి వెన్నుపోటు పొడిచినట్లు టిడిపి అభ్యర్థి చిన్ని ప్రచారం చేస్తున్నారు. అధినేత చంద్రబాబు రెండుసార్లు ఎంపిగా అవకాశం ఇచ్చినా వైసిపిలోకి వెళ్లిన నానికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఓటర్లకు పిలుపునిస్తున్నారు. కేశినేని ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు, అన్న క్యాంటీన్లు పున:ప్రారంభించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే ముస్లిం రిజర్వేషన్లపై బిజెపి నేతల వ్యాఖ్యలతో టిడిపికి నష్టం కలిగించే అవకాశం ఉంది. ఇక్కడ టిడిపి ఎంపి అభ్యర్థి చిన్నికి క్రాస్ ఓటింగ్ నష్టం కలిగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అలాగే ఎంపి నియోజకవర్గ పరిధిలోని విజయవాడ పశ్చిమ, సెంట్రల్, జగ్గయ్యపేట, మైలవరం నియోజకవర్గాల్లో అభ్యర్థి విజయాన్ని ప్రభావితం చేయగలిగే సంఖ్యలోనే ముస్లిం ఓటర్లు ఉన్నారు. నందిగామ, తిరువూరు ఎస్‌సి నియోజకవర్గాల్లోని దళితుల ఓట్లూ టిడిపికి దూరమయ్యే అవకాశం కనిపిస్తోంది. ముస్లిములు అధికంగా ఉన్న, అత్యంత సున్నిత ప్రాంతమైన పశ్చిమలో పోటీ ఆసక్తికరంగా మారింది. ఇక్కడ బిజెపి వ్యూహాత్మకంగా సుజనా చౌదరిని అభ్యర్థిగా బరిలో నిలిపింది. స్థానికుడు కాకపోయినా ధన బలంతోనైనా నెట్టుకువచ్చేందుకు బిజెపి ఆయనను అభ్యర్థిగా పెట్టిందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

హ్యాట్రిక్‌పై కన్ను..!

ఎంపి కేశినేని వరుసుగా మూడోసారి ఎన్నికల బరిలో నిలిచి హాట్రిక్ విజయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేకుండా, రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారాలు చేసుకుంటున్న కేశినేని శివనాథ్ (చిన్ని) ఏడాది కాలంగా టిడిపిలో పనిచేస్తూ తన సోదరుడైన నానికి పోటీగా నిలిచి ప్రచారం సాగిస్తున్నారు. 2014, 2019 ఎంపిగా గెలిచిన తాను తన పదవీ కాలంలో చేసిన అభివృద్ధి పనులను ఎంపి నాని ప్రచారం చేసుకుంటున్నారు. టాటా గ్రూప్ ట్రస్ట్ ద్వారా మంచినీటి ట్రాక్టర్ల ద్వారా ఫ్లోరిన్ ప్రభావిత మండలంగా ఉన్న ఎ.కొండూరుతోపాటు పలు గ్రామాల్లో చేసిన మంచినీటి సరఫరా, రోగులకు వైద్య సదుపాయం కల్పన వంటి సేవలను కూడా ఆయన తన ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు. తనను మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెబుతున్నారు. టిడిపి అధినాయకత్వం తనను పలు సందర్భాల్లో అవమానాలకు గురిచేసిందని, కొందరి నాయకుల వల్ల తాను బయటకు వచ్చి వైసిపిలోకి వెళ్లాల్సి వచ్చిందని చెబుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

టిడిపి అభ్యర్థి అనుచరుడి ఇంట్లో నోట్ల డంప్

- కోటి రూపాయలు స్వాధీనం
- 300 మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి - యంత్రాంగం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎక్కడికక్కడ అక్రమ నగదు సరఫరాను అధికారులు అడ్డుకుంటున్నారు. అధిక మొత్తంలో తరలిస్తున్న డబ్బును, మద్యం, ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుంటున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండం గొల్లపూడిలో నోట్ల డంప్ దొరికింది. బిజెపి, జనసేన బలపరచిన టిడిపి మైలవరం అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ అనచరుడు అలూరు సురేష్ ఇంట్లో బుధవారం పోలీసులు, ఎన్నికల అధికారులు తనిఖీలు

జగ్గయ్యపేటలో మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

నిర్వహించారు. కోటి రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు చూపకపోవడంతో సీజ్ చేశారు.

జగ్గయ్యపేట మండలం రామచంద్రునిపేటలో 300 మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టణానికి చెందిన పగిడిపర్తి రాము అనే వ్యక్తి కోదాడ నుండి షేర్ మహమ్మద్‌పేటకు ఆటోలో మద్యం బాటిళ్లను తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. అతని వద్ద నుండి మద్యం బాటిళ్లు, ఆటోను స్వాధీనం చేసుకున్నారు.

గాజువాకలో ముక్కోణం

రాష్ట్రంలో అతి ముఖ్యమైన నియోజకవర్గాల్లో గాజువాక ఒకటి. ప్రభుత్వ రంగ సంస్థలకు నెలవుగా ఉన్న విశాఖలోని ఈ ప్రాంతంపై ఎన్నికల సమయంలో అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. అయితే ఈ నియోజకవర్గంలో ముక్కోణపు పోటీ నెలకొంది. వైసిపి, టిడిపి, సిపిఎం అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

- స్టీల్‌ప్లాంట్‌కు ప్రధాన పార్టీలు ద్రోహం
- ఎన్నికల్లో గెలిచేందుకు వైసిపి, టిడిపి 'పరిరక్షణ' మాటలు
- కార్మిక, ప్రజాదరణ పొందుతున్న సిపిఎం

32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడి, లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ గాజువాక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను 100 శాతం అమ్మకానికి పెట్టిన కేంద్రంలోని బిజెపిపై పోట్లాడకుండా 2024 ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారంలో ఎత్తులు వేస్తున్నాయి. ఒకరినొకరు నిందించుకుంటూ గడుపుతున్నాయి తప్ప గాజువాక అభివృద్ధికి సరైన ప్రణాళికను వెల్లడించడం లేదు. నిన్న, మొన్నటి వరకూ స్టీల్‌ప్లాంట్ రక్షణ అజెండాను కూడా వైసిపి, టిడిపిలు పక్కనబెట్టేశాయి. ఎలాగూ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గరపడింది కావున స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు తామూ కృషి చేస్తామని ఆ పార్టీలు మాయమాటలు చెబుతున్నాయి. ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయం వెలువడినప్పటి నుంచీ మోడీ సర్కారుపై పోరాడని ఆ పార్టీలు నేడిలా ఉత్తుత్తి మాటలు చెప్పడాన్ని ఇక్కడి కార్మికవర్గం, ప్రజానీకం నమ్మడం లేదు.

3.22 లక్షల మంది ఓటర్లు

గాజువాక అసెంబ్లీ పరిధిలో 3.22 లక్షల మంది ఓటర్లున్నారు. ఈసారి ఈ నియోజకవర్గంలో స్టీల్‌ప్లాంట్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు కీలకంగా మారనున్నారు. చిన్నా, చితక ప్రైవేట్ పరిశ్రమల్లో పనిచేస్తున్నవారు, అసంఘటితరంగ కార్మికులూ ఇక్కడ కీలకపాత్ర పోషించనున్నారు. గత పదేళ్లలో పాలకుల తీరుతో వీరితోపాటు సామాన్య ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయ ప్రభావం గాజువాకలోని చిన్నా, చితకా పరిశ్రమలపై పడింది. ఆటోనగర్‌లో ఇప్పటికే పలు పరిశ్రమలు మూతపడ్డాయి. ప్రైవేటీకరణ కత్తి ప్లాంట్‌పై వేలాడుతూనే ఉన్నా 2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు స్టీల్‌ప్లాంట్‌ను తాము కాపాడతామంటే తాము కాపాడతామంటూ ఎన్‌డిఎ కూటమిలోని టిడిపి, రాష్ట్రంలోని అధికార పార్టీ వైసిపి నమ్మబలుకుతున్నాయి. గడిచిన మూడున్నరేళ్లుగా సిపిఎం, వామపక్షాలు, ఇండియా వేదికలోని కాంగ్రెస్ ఆధ్వర్యాన విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం పోరాటాలు నిరంతరం సాగుతున్నాయి. వీరి వెంటే కార్మికవర్గం ఈ ఎన్నికల్లో నడిచే అవకాశముందని పలువురు భావిస్తున్నారు.

అదానీ గంగవరం పోర్టు ద్రోహంపై నోరుమెదపని ప్రధాన పార్టీలు

అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను నష్టపరిచి కేంద్రం అడుగులకు మడుగులొత్తుతూ ఉక్కును వశపరచుకునేందుకు సుమారు నెల రోజులుగా మూడున్నర లక్షల టన్నుల కోల్, లైమ్‌స్టోన్‌ను పోర్టు నుంచి కదలనివ్వడం లేదు. దీంతో ప్లాంట్ ఉత్పత్తికి తీవ్రస్థాయిలో గండిపడింది. పోర్టులో కార్మికుల వేతనాలు, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్ 10 నుంచి సమ్మెలో ఉండడంతో దీన్ని సాకుగా అదానీ యాజమాన్యం చూపిస్తూ బొగ్గు సరఫరాను ఆపేసింది. హైకోర్టు ఆదేశాలను సైతం అదానీ యాజమాన్యం లెక్కచేయలేదు. ఆస్ట్రేలియా, అమెరికా, ఇండోనేషియా, ఇతర గల్ఫ్ దేశాల నుంచి వస్తున్న ఈ కోల్‌ను ప్లాంట్‌కు సరఫరా కాకుండా అదానీ పోర్టు ఆడుతున్న నాటకంపై గాజువాక బరిలో ఉన్న సిపిఎం మాత్రమే పోరాడుతోంది. వైసిపి, టిడిపి అభ్యర్థులు అదానీ పోర్టు వ్యవహారంపై మాట్లాడకపోవడం పట్ల గాజువాక ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



గాజువాక అభివృద్ధికి సిపిఎం 1970వ దశకం నుంచీ కృషి



ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి మరడాన జగ్గునాయుడు గాజువాక అసెంబ్లీ బరిలో ఉన్నారు. ఆయన కార్మిక నాయకుడు. గాజువాక ప్రాంత ప్రజలు, స్టీల్ కార్మికులు, వారి కుటుంబ సభ్యుల మద్దతు ఆయనకు ఉంది. స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఛైర్మన్‌గా జగ్గునాయుడు మూడేళ్లుగా విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్షా శిబిరాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. గాజువాక నియోజకవర్గంలోని స్థానిక సమస్యలపైనా ఆయన ఉద్యమించారు. ఇక కూటమి తరపున బరిలో ఉన్న టిడిపి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, వైసిపి అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ మాటలు తప్ప ఉక్కు ప్రైవేటీకరణపై సరైన పోరాటం సాగించిన దాఖలాల్లేవు. గాజువాక ప్రాంతంలో 1970వ దశకం నుంచీ సిపిఎం ఆధ్వర్యాన అనేక పోరాటాలు నడిచాయి. ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం ఉద్యమాలు జరిగాయి. విజయాలూ దక్కాయి. బిహెచ్‌పివి, హిందుస్థాన్ జింక్, విశాఖ ఉక్కు కర్మాగారం, ఇలా అన్నింటా సిపిఎం నిర్వహించిన కార్మిక ఆందోళనల కృషి ఇప్పటికీ ఇక్కడ ప్రసిద్ధం. సిపిఎం అభ్యర్థిగా బరిలో నిలిచిన జగ్గునాయుడు ఈ ప్రాంతంలో కార్మికవర్గం ఎదుర్కొనే సమస్యలపై 25 ఏళ్లుగా పనిచేస్తున్నారు. గంగవరం పోర్టు కాలుష్యం, విశాఖ డెయిరీ కాలుష్యంతో గాజువాక ప్రాంత ప్రజలు పడుతున్న అవస్థలపై అనేక ఆందోళనలకు ఆయన నాయకత్వం వహించారు.

సంపాదకీయం

హర్యానా షాక్!

లోక్‌సభ ఎన్నికల వేళ... హర్యానా సర్కారుకు ముగ్గురు స్వతంత్ర సభ్యులు మద్దతు ఉపసంహరించుకోవటంతో– అధికార బిజెపికి గట్టి షాక్ తగిలింది. ఇండిపెండెంట్ల సపోర్టుతో నెట్టుకొస్తున్న ప్రభుత్వం ఉన్న పళంగా మైనారిటీలో పడింది. తగిన సంఖ్యాబలం లేకపోయినా ఇతర పార్టీల సభ్యులను భయపెట్టో, ప్రలోభపెట్టో తన వైపునకు తిప్పుకొని అక్రమ మార్గాల్లో అధికారం వెలగబెట్టే కాషాయ దళానికి ఈ పరిణామం మింగుడుపడనిది.

ఈ విడత లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగానే 370 సీట్లు గెలిచేస్తామని ఉద్వేగ వ్యూహానికి తెర లేపిన బిజెపికి – పోలింగు దశలు ముగుస్తున్నకొద్దీ తమది ఏపాటి బలమో తెలిసొస్తోంది. సగటు పౌరుడి బతుక్కి కనీస గ్యారంటీ ఇవ్వలేని పదేళ్ల అధ్వాన పాలనపై ప్రజలు భ్రమలు వీడుతున్న వాస్తవ దృశ్యం కళ్లకు కడుతోంది. రామమందిరం, 370 అధికరణ రద్దు వంటి ఉద్వేగ ప్రచారం ప్రసంగాల పటాటోపంగానే మిగిలిపోతోంది. ఉద్యోగం, ఉపాధి లేమి, ధరల పెరుగుదల వంటి వాస్తవ జీవన అంశాలే ప్రజలకిప్పుడు ప్రాధాన్యాంశాలుగా కనిపిస్తున్నాయి. ఈ నిజం క్రమంగా అర్థమవుతున్నకొద్దీ మోడీ షా ద్వయంలో ఉక్రోశం తన్నుకొస్తోంది. మైనారిటీ ప్రజలను బూచిగా చూపించే దుర్బుద్ధీ, దుస్సాహసం మోడీలో ప్రధాని స్థాయిని మరచి మరీ ప్రదర్శితమవుతుంది. పదేళ్ల పాలనలో సాధించిన ఘనతలేమిటో, ప్రజోపయోగకరమైన పనులేమిటో విస్పష్టంగా ప్రకటించి, ఓట్లు అడగాల్సింది పోయి, దిగజారుడు ప్రచారంతో లబ్ధి పొందాలని మోడీ ఉవ్విళ్లూరడంతోనే ఆ పార్టీ బలహీనత దేశ ప్రజలకు అర్థమవుతుంది. ఇండియా బ్లాక్‌ని అధికారంలోకి తేవాలని పాకిస్తాన్ కోరుకుంటుందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ముస్లిములకు ప్రాధాన్యం ఇస్తుందని, రామమందిరానికి తాళాలు వేస్తుందని ప్రధాని స్థాయి వ్యక్తి విద్వేషాన్ని, అవాస్తవాలను వెళ్లగక్కడం దేశ చరిత్రలో ఇదే మొదటి ఉదంతం. ప్రపంచ దేశాల్లో మన దేశాన్ని పలుచన చేసే పరమ అధ్వాన నిర్వాకం.

దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ప్రతి పరిణామం... దానికి ఆనుకొని ఉన్న హర్యానాపై ఎక్కువ ప్రభావాన్నే చూపిస్తుంది. మోడీ తెచ్చిన నల్లచట్టాలపై రైతుల పోరాటం, బ్రిజ్‌భూషణ్ లైంగిక వేధింపులపై రెజ్లర్ల నిరసనల పర్వం వంటివన్నీ ఢిల్లీ పాలకుల విధానాలను మాత్రమే కాదు; హర్యానా ఏలికల ధోరణినీ ప్రజలు గ్రహించేలా చేశాయి. రైతులను, రెజ్లర్లనూ వేధించటంలో, నిరసనల అణచివేయడంలో హర్యానా రాష్ట్ర ప్రభుత్వం అతి కిరాతకంగా వ్యవహరించింది. ఆ కాలంలో ముఖ్యమంత్రిగా ఉన్న మనోహర్ లాల్ ఖట్టర్ దుర్మార్గంగా ప్రవర్తించి, జనాగ్రహాన్ని మూటగట్టుకున్నారు. వచ్చే అక్టోబరులో జరగనున్న శాసనసభ ఎన్నికలకు అతడి ఆధ్వర్యంలోనే ముందుకెళితే– అభాసుపాలవ్వడం ఖాయమని కాషాయ దళం గ్రహించింది. నష్టనివారణ కోసం రెండు నెలల క్రితం ఖట్టర్‌ని తప్పించి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న నాయబ్ సింగ్ సైనీని ముఖ్యమంత్రి పీఠం మీద కూచోబెట్టింది. గతంలో బిజెపితో కలిసొచ్చిన ప్రధాన సామాజిక తరగతులు ఈసారి ఆ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నాయనే వార్తలొస్తున్నాయి. అన్ని తరగతుల రైతుల్లోనూ మోడీ విధానాలపై ఆగ్రహం పెల్లుబుకుతోంది. శాశ్వత ఉపాధినిచ్చే సైనిక ఉద్యోగాలకు బదులు నాలుగేళ్లకే ఇంటికి పంపే 'అగ్నివీర్' పథకాన్ని తీసుకురావడం హర్యానా యువతలో తీవ్ర అసంతృప్తిని రగిలిస్తోంది.

అడుగు జారిపోతున్న బిజెపికి మద్దతుగా నిలవడం తమ పుట్టి ముంచుతుందని మద్దతు పార్టీలు గ్రహిస్తున్నాయి. పదిమంది సభ్యులున్న జెజెపి మూడు నెలల క్రితం ప్రభుత్వంలోంచి బయటికొచ్చింది. ఆరుగురు స్వతంత్రుల ఊతంతో బిజెపి ప్రభుత్వాన్ని నిలబెట్టుకొంది. ఇప్పుడు అందులో ముగ్గురు బయటకొచ్చి, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి పనిచేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో మైనారిటీలో పడిన బిజెపి సర్కారు తక్షణం రాజీనామా చేయాలి. విపక్ష ప్రభుత్వాలను పడగొట్టడమే గొప్ప రాజకీయ వ్యూహంగా చంకలు గుద్దుకునే కమలనాధులకు ఈ రాజకీయ సంక్షోభం నడినెత్తిన పిడుగుపడ్డ చందమే! విశ్వాసం కోల్పోయిన భారతీయ జనతా పార్టీ ఏలుబడికి హర్యానా పరిణామం ఒక కొండ గుర్తు.

మహనీయుల మాట

చదువుకున్న పౌరులు లేకుండా
ఏ దేశమూ అభివృద్ధి చెందలేదు.
కట్లు తెంపుకోవడానికి
కత్తి లాంటి ఆయుధం
చదువొక్కటే.
- నెల్సన్ మండేలా

ఫాసిజాన్ని నాడు ఓడించింది, నేడు ఓడించగలిగేది సోషలిజమే!

సందర్భం

ఆర్. రఘు

నేడు ప్రపంచ వ్యాపితంగానే ఫాసిస్టు శక్తులు విజృంభిస్తున్నాయి. పచ్చి మితవాద, నయా ఫాసిస్టు శక్తులు మన దేశంలో లాగానే టర్కీ, నెదర్లాండ్స్, మయన్మార్, ఇజ్రాయిల్, అర్జెంటీనా వంటి దేశాల్లో అధికారంలోకి వచ్చాయి. అభివృద్ధి చెందిన ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ, అమెరికా వంటి దేశాలలో సైతం మితవాదులు బలపడుతున్నారు. ఉదారవాద ప్రజాస్వామ్యం ఈ క్రమంలో బలహీనపడుతున్నది. దాని స్థానంలో మితవాద, నయా ఫాసిస్టు శక్తులకు దారి కల్పించడం 21వ శతాబ్దంలో ఓ ముఖ్య పరిణామం. ఈ నేపథ్యంలో ఫాసిజంను ఎదుర్కోవడం, తుదముట్టించడం గురించి తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయి. అందుకు కృషి కూడా జరుగుతున్నది. అందువలన ఈ సందర్భంలో 'మే 9 విక్టరీ డే' గురించి ఒకసారి మననం చేసుకోవాలి.

విక్టరీ డే – ప్రపంచ జేజేలు

ప్రతి దేశంలోనూ విక్టరీ డేలు వుంటాయి. కాని మే 9 ప్రపంచ మనవాళి యావత్తు విజయోత్సవం జరుపుకోవాల్సిన రోజు. 1945 మే 9న ఆరేళ్లు సాగిన 2వ ప్రపంచ యుద్ధం ముగిసింది. రష్యన్ ఎర్రసైన్యం నాజీ ఫాసిస్టు హిట్లర్ (జర్మనీ) సైన్యాన్ని తరిమి తరిమి కొట్టింది. ప్రంపంచాన్నే గడగడలాడిస్తున్న జర్మనీ ఫాసిస్టు సైన్యం ఎర్రసైన్యం దాడి ముందు తలొంచి మే 9న లొంగిపోయింది. నరరూప రాక్షసుడు హిట్లర్ ఓటమి భరించలేక ఆత్మహత్య చేసుకుని చచ్చాడు. యావత్ ప్రపంచం ఊపిరి పీల్చుకుంది. ఫాసిస్టు హిట్లర్ ఆక్రమించుకున్న 10 దేశాలను, దాదాపు 12 కోట్ల మంది జనాభాను సోవియట్, సోషలిస్టు రష్యా తొలి కార్మిక వర్గ రాజ్యం విముక్తి చేసింది. మే 8వ తేదీన బ్రిటన్ అధినేత చర్చిల్ సోషలిస్టు రష్యా ప్రజలకు పంపిన సందేశంలో "నాజీ నియంతను మీ భూభాగం నుండి తరిమికొట్టడంలో సాధించిన విజయాలకు హృదయపూర్వకంగా మా అభినందనలు తెలుపుకొంటున్నాను." అని పేర్కొన్నాడు. ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్ "మార్షల్ స్టాలిన్, ఐరోపా ఖండంలో యుద్ధం విజయవంతంగా ముగించినందుకు మీ దేశ ప్రజల ధైర్య, సాహసాలకు ప్రశంసలు, ప్రేమాభిమానాలు పంపుతున్నాను" అన్నాడు. సామ్రాజ్యవాద దేశాల నాయకులే కాదు. విముక్తి చెందిన దేశాల నాయకులు కూడా సోషలిస్టు రష్యాకి అశేష త్యాగాలు గావించిన సోవియట్ ప్రజలను వేనోళ్ల పొగిడారు. యుగోస్లేవియా నాయకుడు జోసఫ్ టిటో "మానవ జాతిని కాపాడి, దానికి మంచి భవిష్యత్‌ను ప్రసాదించిన ఎర్ర సైన్యానికి, రష్యా ప్రజలకు మా దేశ ప్రజల జేజేలు" అన్నాడు. ఆస్ట్రియా దేశాధినేత "రష్యాలోని సోషలిస్టు వ్యవస్థ, ఎర్రసైన్యం...మమ్మల్ని, ప్రపంచాన్ని కాపాడినందుకు మేము మా భవిష్యత్ తరాలు కూడా ఎంతో రుణపడి వుంటాము." అని నాడు ప్రకటించాడు. ఇటలీ, ఈ యుద్ధంలో హిట్లర్ పక్షాన వుండింది. సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్స్ సాధించిన ఈ ఘన విజయం సందర్భంగా రష్యన్ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నాము" అని ప్రకటించాడు.

ఫాసిజం – సామ్రాజ్యవాదం – సోషలిజం

సామ్రాజ్యవాద దశను వివరిస్తూ లెనిన్ "ఇది పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క అత్యున్నత దశ, ఇది సోషలిస్టు విప్లవాల దశ" అని నిర్వచించారు. సోషలిజాన్ని, సోషలిస్టు వ్యవస్థను అంతం చేయాలన్నది ఫాసిస్టు లక్ష్యం. దాని పుట్టుక నుండి ఇది కనబడుతూనే వుంది. 1939–45 వరకు ఆరేళ్లు సాగిన రెండో ప్రపంచ యుద్ధంలో నాలుగేళ్లు (1941 జూన్ 22 నుండి) ఫాసిస్టు జర్మనీకి, సోషలిస్టు రష్యాకు మధ్యే యుద్ధం సాగింది. రెండు శిబిరాలుగా ఏర్పడి తమ లాభార్జనకు, భూమండలాన్ని పంచుకోవడానికి సాగిన మొదటి ప్రపంచ యుద్ధం (1914–18) ముగిసిన 20 ఏళ్లలోనే సామ్రాజ్యవాదులు తన్నుకుని మరలా ప్రపంచాన్ని భయానకమైన యుద్ధంలోకి లాగారు. అమెరికా, ఇంగ్లండ్ ఫ్రాన్స్‌లు ఒక వైపు, జర్మనీ, ఇటలీ, జపాన్‌లు మరోవైపు. నాటికి జరిగిన మరో ముఖ్యమైన రెండు పరిణామాలు మన దృష్టిలో వుండాలి. 1. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసే నాటికి (1917) తొలి కార్మిక రాజ్యం, సోషలిస్టు వ్యవస్థ రష్యాలో ఏర్పడి వున్నాయి. నిజానికి ఈ తొలి కార్మిక రాజ్యం అవతరించగానే తమ దేశం ప్రపంచం యుద్ధం నుండి వైదొలుగుతుందని ప్రకటించడంతోనే యుద్ధం ముగిసింది. ఇక రెండవది ఫాసిజం పుట్టుక, రష్యాలో సోషలిస్టు విప్లవం జయప్రదమై రష్యా అప్రతిహతంగా ముందుకు సాగుతుంటే

> ఈ చరిత్ర ఏం చెబుతోంది!! ఫాసిజం ఏ రూపంలో వున్నా, ఏ దేశంలోనైనా దాన్ని అంతిమంగా ఓడించగలిగేది సోషలిస్టు శక్తులే. ఫాసిజం అనేది అనుకోని ఓ చారిత్రక ఘటన కాదు. పెట్టుబడి వ్యవస్థ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే సందర్భంలో ఆ వర్గ పాలనే సంక్షోభంలోకి దిగిపోయేటప్పుడు వచ్చే రాజకీయ విధానం. ఈ క్రమంలో ఉదారవాద ప్రజాస్వామ్యం క్రమంగా బలహీనపడుతూ ఓ గుణాత్మకమైన పరిణామంగా ఫాసిజం తెరపైకి వస్తుంది అంటారు ఫాస్టర్.

పెట్టుబడిదారీ ప్రపంచం ఆర్థిక సంక్షోభంలోకి దొర్లిపోయింది. ప్రపంచ మానవాళి చూపు సోషలిజం వైపు మళ్లింది. అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు ఆవిర్భవించాయి. మార్క్సిస్టు సిద్ధాంతం ఔన్నత్యం విస్తరించనారంభించింది. ఈ పురోగమనాన్ని నిలువరించడానికి సామ్రాజ్యవాదం పుట్టించిన సిద్ధాంతమే ఫాసిజం. కమ్యూనిస్టు పార్టీలకు ప్రతిగా అనేక దేశాల్లో ఫాసిస్టు పార్టీలు పుట్టుకొచ్చాయి. ఇటలీలో ముస్సోలినీ, జర్మనీలో హిట్లర్, జపాన్‌లో టోజో, స్పెయిన్‌లో ఫ్రాంకో, పోర్చుగల్ సల్జార్‌ల నాయకత్వాన ఫాసిజం విజృంభించింది. సరిగ్గా ఆ కాలంలోనే (1925) మన దేశంలో ఫాసిస్టు సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ పుట్టింది. ఫాసిజాన్ని, దాని ప్రమాదాన్ని నాటి ఉదారవాద ప్రజాస్వామ్యవాదులూ, సోషల్ డెమొక్రాట్లు అంటే అనేక బూర్జువా మధ్యేవాద పార్టీలు గుర్తించలేదు. కానీ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సరిగ్గా గుర్తించింది. "ఫాసిజం శ్రామిక జన బాహుళ్యంపై పెట్టుబడి చేసే అతి క్రూరమైన దాడి. అది అతి నీచమైన జాతి ఉన్మాదం. పచ్చి మితవాదానికి పరాకాష్ఠ. ఫాసిజం అనేది ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం. కార్మికవర్గం, విప్లవోన్ముఖమైన రైతాంగం, మేధావులపై కక్ష తీర్చుకునే ఉగ్రవాద సంస్థ. విదేశస్తులపై విద్వేషం విరజిమ్మే సంస్థ" అని కమ్యూనిస్టు ఇంటర్నేషనల్, సోవియట్ యూనియన్లు ప్రకటించాయి. ఈ పరిపక్వమైన అవగాహన వల్లనే ఫాసిజం ప్రమాదం నుండి ప్రపంచాన్ని రక్షించింది.

మరోవైపు ప్రపంచ యుద్ధానికి పరిస్థితులు దారితీస్తున్నా సామ్రాజ్యవాద దేశాలు ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటూ కూడా ఫాసిజం, సోషలిజాన్ని నాశనం చేస్తుందన్న విశ్వాసాన్ని ప్రకటిస్తూ వచ్చారు. ఇంగ్లండ్ ప్రధాని చర్చిల్ 1927లో ఓ సభలో మాట్లాడుతూ "నేను ఇటలీ దేశస్తుడనై వుంటే మీతోపాటు ఫాసిస్టుగా కచ్చితంగా వుండేవాడిని. లెనినిజం అనే మృగం ఆకలికి, కోరికలకి వ్యతిరేకంగా మీరు చేస్తున్న పోరాటంలో చివరివరకు మీతో వుండేవాడిని" అని ఫాసిజాన్ని ప్రశంసించడం మన గమనంలో వుండాలి. అంతే కాదు, యుద్ధం ప్రారంభమై ఫాసిస్టు హిట్లర్ దేశదేశాల్ని ఆక్రమిస్తూ ముందుకొస్తున్నాడు, కలిసి రండని రష్యన్ కమ్యూనిస్టు ప్రభుత్వం పదే పదే కోరినా అమెరికా, ఇంగ్లండ్‌లు స్పందించకుండా వుండిపోయాయి. బీరాలు పలికిన ఫ్రాన్స్ హిట్లర్ పాదాక్రాంతం అయిపోయింది. ఇంగ్లండ్ ఇక తమ దేశం బలికానున్నదని వణికిపోతున్న తరుణంలో హిట్లర్ ఉన్నపళంగా యుద్ధాన్ని రష్యా పైకి మళ్లించాడు. అప్పటికీ మిత్రదేశాలు స్పందించకపోగా సోషలిస్టు రష్యా నాశనం చేయబడితే తమ వర్గ ప్రత్యర్థి అంతం అయిపోతాడని కలలుకన్నారు. అమెరికా నాటి అధినేత (తర్వాత కాలంలో ఆ దేశ అధ్యక్షుడైన) హారీ ట్రూమన్ "యుద్ధంలో జర్మనీ గెలిచేటట్లు వుంటే రష్యాకు, రష్యా గెలిచేటట్లుంటే జర్మనీని బలపర్చుదాం. ముందు వాళ్లలో వాళ్లని కొట్టుకుని ఎంత మందిని చంపుకుంటారో చంపుకోనీ" అనడాన్ని బట్టి వారి అసలు ఉద్దేశం అర్థమవుతుంది.

> ప్రతి దేశంలోనూ విక్టరీ డేలు వుంటాయి. కాని మే 9 ప్రపంచ మనవాళి యావత్తు విజయోత్సవం జరుపుకోవాల్సిన రోజు. 1945 మే 9న ఆరేళ్లు సాగిన 2వ ప్రపంచ యుద్ధం ముగిసింది. రష్యన్ ఎర్రసైన్యం నాజీ ఫాసిస్టు హిట్లర్ (జర్మనీ) సైన్యాన్ని తరిమి తరిమి కొట్టింది. ప్రంపంచాన్నే గడగడలాడిస్తున్న జర్మనీ ఫాసిస్టు సైన్యం ఎర్రసైన్యం దాడి ముందు తలొంచి మే 9న లొంగిపోయింది. నరరూప రాక్షసుడు హిట్లర్ ఓటమి భరించలేక ఆత్మహత్య చేసుకుని చచ్చాడు. యావత్ ప్రపంచం ఊపిరి పీల్చుకుంది.

ఏమైనా రష్యానే గెలిచింది

సామ్రాజ్యవాదులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, సోషలిస్టు రష్యా ఒంటి చేతి మీద ఫాసిస్టు జర్మనీని మట్టి కరిపించింది. రెండు కోట్ల మంది రష్యన్‌లు ఈ యుద్ధంలో సోషలిస్టు వ్యవస్థను కాపాడుకోవడానికి, ఫాసిజం నుండి ప్రపంచ మానవాళిని రక్షించడానికి ప్రాణతర్పణ చేశారు. అసామాన్యమైన యుద్ధ వ్యూహంతో, ప్రజాబలంతో, శక్తివంతమైన సోషలిస్టు సిద్ధాంత పటిమతో రష్యా, దాని అధినేత స్టాలిన్ నాయకత్వాన జర్మనీ సైన్యాన్ని, ఫాసిస్టు శక్తుల్ని మట్టి కరిపించగలిగారు. ఇక యుద్ధంలో రష్యా విజయం తథ్యమని తేలిపోవడంతో అమెరికా, ఇంగ్లండ్‌లు మల్లగుల్లాలు పడ్డాయి. 1945 ఏప్రిల్ 1న చర్చిల్ "రష్యా గెలిస్తే ప్రజల మనస్సులో రష్యా స్థానం బలంగా పెరుగుతుంది. ఇది మనకు నష్టం కదా! అందువలన ఇక మనం రంగంలోకి దిగాలి. ఇక లోపాయికారిగా జర్మనీ సైన్యం రష్యాను చుట్టుముట్టడాన్ని చూసీచూడకుండా వదిలేయకూడదు." అని సందేశం పంపాడు.

ఈ చరిత్ర ఏం చెబుతోంది!!

ఫాసిజం ఏ రూపంలో వున్నా, ఏ దేశంలోనైనా దాన్ని అంతిమంగా ఓడించగలిగేది సోషలిస్టు శక్తులే. ఫాసిజం అనేది అనుకోని ఓ చారిత్రక ఘటన కాదు. పెట్టుబడి వ్యవస్థ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే సందర్భంలో ఆ వర్గ పాలనే సంక్షోభంలోకి దిగిపోయేటప్పుడు వచ్చే రాజకీయ విధానం. ఈ క్రమంలో ఉదారవాద ప్రజాస్వామ్యం క్రమంగా బలహీనపడుతూ ఓ గుణాత్మకమైన పరిణామంగా ఫాసిజం తెరపైకి వస్తుంది అంటారు ఫాస్టర్. వలస కార్మికుల పైన (కాందిశీకుల పైన), మహిళలు, పర్యావరణవాదులు, ట్రాన్స్‌జండర్ల పైన, వారి హక్కుల పైన కార్మిక/ కర్షక ఉద్యమాలపైన విషం కక్కుతూ, భౌతిక దాడులు చేస్తూ ప్రారంభమైన ఫాసిజం జాతి ఉన్మాదాన్ని రెచ్చగొట్టి అందలం ఎక్కుతుంది. ప్రముఖ కమ్యూనిస్టు సిద్ధాంతకారుడు రజనీ పామీదత్ తన గ్రంథం "ఫాసిజం–సాంఘిక విప్లవం"లో "బూర్జువా ప్రజాస్వామ్యంపై ఆధారపడి ఫాసిజాన్ని ఓడించలేము. కార్మిక వర్గం పీడిత వర్గాలను కలుపుకుని చేసే పోరాటాల ద్వారానే ఫాసిజాన్ని తుదముట్టించగలం" అన్న మాటలు గుర్తుంచుకుందాం.

/వ్యాసకర్త సిపిఐ(ఎం) కృష్ణా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, సెల్ : 9490098422 /

★

జనవాక్యం

పన్ను పోట్లు తగ్గించరా?

నేడు మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలతోనే ఎన్నికల్లో గెలుస్తామన్న భ్రమతో రాజకీయ పార్టీలు పోటా పోటీగా జనాకర్షక పథకాలను ప్రకటిస్తున్నాయి. ఏ ప్రభుత్వ రాయితీలైనా ఆసరా లేని నిరుపేదలకే దక్కాలి. అయితే మరోవైపు వివిధ పన్నుల రూపంలో ప్రజానీకంపై భారం పెరుగుతూ పోతోంది. విద్యుత్, ఇంధన ధరలు, ఇంటి పన్నులు, బస్సు చార్జీల వంటివి భారీగా పెంచుతూ పోతుంటే సంచి లాభం చిల్లి పూడ్చింది అన్నట్లు వారు లబ్ధి పొందకపోగా, ఆ పథకాలను పొందని, ఆశించని సామాన్యులు ఈ అదనపు భారాలు మోయలేక పోతున్నారు. ప్రభుత్వాల అడ్డగోలు పన్నుల బాదుడుతో ప్రజలు అష్టకష్టాలూ పడుతూ కూడా ప్రశ్నించే నైతిక హక్కును ప్రలోభాల మాయలో పడి కోల్పోతున్నారు. గతంలో విద్యుత్ చార్జీలు, పెట్రోల్ చార్జీల పెంపు వంటి వాటిపై పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు జరిగాయి. ఆ పన్నుల బాదుడు తగ్గిస్తామని నిన్న మొన్నటి వరకూ చెప్పిన మన రాజకీయ నాయకులు ఆ ఊసే ఎత్తటం లేదు. పెరిగిపోతున్న ఈ పన్నుల భారం ఉపశమనం కోసం ఈ నేతలపై మరింత ఒత్తిడి చేద్దాం.

- తిరుమలశెట్టి సాంబశివరావు,
నరసరావుపేట

మీ రచనలను
పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

నవ్వుల్

కళ్ళు తెరిపించిన కల

సుబ్రమణ్యం

ఇదేంటి? కళ్ళు మూతబడితేనే కదా కలలు వస్తాయి? అని మీకు డౌటు రావొచ్చు. తప్పు లేదు. అసలు డౌట్లు వస్తేనే గదా తెలుసుకోవాలన్న తాపత్రయం పెరుగుతుంది?

గెలిచేవాడికే ఓటు వెయ్యాలా? లేక మన ఓట్లు ఎక్కువ ఎవడికి వేస్తే వాడు గెలుస్తాడా? అన్న డౌటు వస్తేనే కదా మనకి మంచి అభ్యర్థిని ఎంచుకుని ఓటు వెయ్యాలన్న ఇంగిత జ్ఞానం కలిగేది? అదీ సంగతి.

ఇంతకీ నా కల గురించి చెప్పాలని కదా మొదలుబెట్టేను? నిన్న మా మేనల్లుడు మా స్వగ్రామం నుండి ఫోను చేసి చెప్పిన శుభవార్త ఏంటంటే మా తాత ముత్తాతల నాటి నుండీ సాగు చేసుకుంటున్న భూమి మీద మాకు హక్కులున్నట్టు రుజువు చేసుకోవాల్ట. లేకపోతే ఆ భూమిని గవర్నమెంటు భూమిగా కలిపేసుకుంటార్ట. ఎప్పుడో మా తాతకి పట్టా ఇచ్చేరు. అతగాడికి తొమ్మిది మంది సంతానం. మా తాత ఏ రాతకోతలూ లేకుండానే పోయేడు. అతని బిడ్డలు అందరూ కూడబలుక్కుని ఆ భూమిని ఉమ్మడిగా సాగు చేస్తూ వచ్చేరు. ఇప్పటికీ ఆ భూమి పట్టా మా తాత పేరనే ఉంది. మా తండ్రులెవరూ ఇప్పుడు బతికి లేరు. ప్రస్తుతం మేమే తాతలం. మా తాత రాసిచ్చిన కాగితం ఏదీ లేదు. మేమే అతడి వారసులం అని చెప్పడానికి ఏ రికార్డూ లేదు. ఐనా ఇంతవరకూ ఇబ్బంది రాలేదు. కాని ఇప్పుడు అదేదో కొత్త చట్టం వచ్చిందట. దానిని ముందు మోడీ తెచ్చేడట. అలా తెచ్చినప్పుడు చంద్రబాబు శభాష్ అని మెచ్చుకున్నాట్ట కూడా. ఆ తర్వాత నేనేనా తక్కువ తిన్నది? అని జగన్ అదే చట్టాన్ని మన రాష్ట్రంలో తెచ్చేడట. ఈ గొడవలేవీ నాకు తెలీలేదు. ఇప్పుడు ఉన్నట్టుండి మేమే మా తాతలకి మనవలం అని రుజువు చేయడం ఎలా? ఇన్నాళ్ళూ ఆ భూమాతనే నమ్ముకున్నాం. ఇప్పుడేది గతి? అని ఆలోచిస్తూంటే నిద్ర పట్టేసింది. నిద్రలో కల వచ్చింది. ఆ కలలోకి ఏకంగా భూమాత వచ్చింది.

ఎవరు తల్లీ మీరు? అని నేనడిగాను. ఒరే! నేను భూ మాతను రా ! అని చెప్పింది.

"నీ గురించే ఆలోచిస్తూంటే ఏకంగా నువ్వే వచ్చేశావా తల్లీ ! అని కూర్చోమన్నాను.

"ఒరే మూర్ఖా! నువ్వే నా మీద కూచున్నావురా. అది కూడా తెలీడం లేదా నీకు? అని కోప్పడింది. అప్పుడు నేను కూడా నిలబడక తప్పలేదు.

"ఇంతకూ నన్నెందుకు తలుచుకున్నావురా?" అనడిగింది.

అప్పుడు మా భూమి మాకు కాకుండా పోతోందన్న విషయాన్ని ఆ తల్లికి చెప్పేను.

అప్పుడు ఆమె "మీ మానవుల్ని చూస్తుంటే నవ్వాలో ఏడవాలో తెలీడం లేదురా అబ్బీ. ఈ భూమ్మీద పుట్టిన వారందరిదీ ఈ భూమి కాదా? ఆ మాటకొస్తే ఈ భూమ్మీద ఉన్న అన్ని జీవరాసులదీ కాదా? మరి ఈ భూమ్మీద మానవులకే, అందునా కొందరికే హక్కు ఉన్నట్టు మాట్లాడుతున్నారే ?" అంది.

"నిజమే తల్లీ, కాని మా మానవుల మధ్య భూములను కొనడం, అమ్మడం, ఆ లావాదేవీల మీద గవర్నమెంటు రిజిస్ట్రేషన్ చార్జీలు కూడా వసూలు చేయడం ఇదంతా ఏమిటంటావు?" అనడిగేను.

'ఓరి అజ్ఞానీ!' అన్నట్లు నన్ను చూసింది భూమాత ఒక్క క్షణం. ఎంతైనా తల్లి మనసు కదా. అందుకని వివరంగా చెప్పిందిలా: "ఒరే! నేను 450 కోట్ల సంవత్సరాల క్రితం పుట్టేనని మీ మానవులే లెక్కలు చెప్తూంటారు. మరి మీ మానవులేమో కేవలం కొన్ని లక్షల సంవత్సరాల క్రితమే నా మీదకి వచ్చేరు. చేతుల్లో కర్రో రాయో పట్టుకుని తిండి కోసం ప్రయత్నించడం, నిప్పు తయారీ వంటివి మీకు తెలిసింది 40 వేల సంవత్సరాల క్రితం. మాట్లాడడం తెలిసింది ఆ తర్వాత. అక్షరాలు రాయడం తెలిసింది మూడు వేల సంవత్సరాల క్రితం. సాగు చేసే భూమికి కొలతలు తీయడం తెలిసింది 1600 సంవత్సరాల క్రితం. అదీ చాలా కొద్దిమందికే తెలిసింది. రాజులు పాలించిన కాలంలో ఆ రాజ్యంలోని భూమి అంతా రాజు అజమాయిషీ కిందే ఉన్నట్టు లెక్క వేసేవారు. కొన్ని భూములను దేవాలయాలకో, పండితులకో రాజులు దానాలిచ్చేవారు. అది కూడా ఆ భూమిని వాడుకోడానికే. ఆ తర్వాత రకరకాలుగా భూమి వినియోగం చేతులు మారుతూ వచ్చింది. బ్రిటిష్ వాడొచ్చాకనే కదా స్టాంపు పేపర్ల మీద మన భూముల్ని మనకు రాసిచ్చి వాడేమో ఆ స్టాంపు పేపర్ల డబ్బంతా పట్టుకుపోయింది?"

"మన్నించు తల్లీ! నువ్వు చరిత్ర అంతా చెప్తున్నావు కాని ఇప్పుడు మా టౌన్‌లో గజం భూమి లక్ష రూపాయలు పలుకుతోంది తెలుసా?" అని అడ్డం పడ్డాను.

"నాకు తెలీకపోవడమేమిటి? చెప్పేది విను. ఏతా వాతా భూమి ని అనుభవించే హక్కు మాత్రమే చేతులు మారుతోంది తప్ప భూమి మీద సంపూర్ణమైన హక్కు అంటూ ఎవరికీ లేదు. ఇప్పుడు హిరణ్యాక్షుడి సంతతి వాళ్ళు కొందరు బయల్దేరారు. ఈ భూమినే స్వాహా చేసేద్దాం అనుకుంటున్నారు. అందుకే చట్టాలంటూ హడావుడి చేస్తున్నారు. ఇవేవీ చెల్లవు" అంది భూమాత.

"ఏమో తల్లీ! నువ్వేమో ఇలా చెప్తున్నావు కాని తెల్లారితే మళ్ళీ కనిపించవు. కోర్టుకొచ్చి సాక్ష్యం చెప్పవు. మరి నిన్నే నమ్ముకున్న మాకు దిక్కెవ్వరు తల్లీ?" అని వేడుకున్నాను.

"ఓరి వెర్రివాడా! ఇంత అమాయకుడివి నా కడుపున ఎలా పుట్టేవురా? " అనడిగింది జాలిగా భూమాత.

"నేను ఉండబట్టలేక, "తల్లిదండ్రుల పోలికలే కదా పిల్లలకి వస్తాయి?" అన్నాను.

ఒక్క మొట్టికాయ పెట్టింది. మళ్ళీ నాకు మా అమ్మ గుర్తుకొచ్చింది.

అప్పుడు భూమాత ఇలా చెప్పింది: "ఒరే! భూమిని వినియోగించే హక్కు మాత్రమే ఉండాలి. ఇదే కదా ఇంతవరకూ నడుస్తోంది. ఆ హక్కుని వాళ్ళు అమ్ముకుంటారో లేదో అది వాళ్ళ ఇష్టం. అది వేరే సంగతి. కాని ఇన్ని సంవత్సరాలూ ఆ భూమ్మీద మీ కుటుంబమే బతుకుతోందంటే ఆ భూమి మీదే కదా? మీరు ఎవడికో ఎందుకు సంజాయిషీ చెప్పుకోవాలి? అలా చెప్పుకోవాలని చేసే చట్టాల్ని మీరెందుకు ఒప్పుకోవాలి? అటువంటి దిక్కుమాలిన చట్టాల్ని తెచ్చినవాళ్ళని ఎందుకు ఊరికే వొదిలిపెట్టాలి? దున్నేవాడిదే భూమి. ప్రతీవాడికీ ఈ భూమ్మీద తల దాచుకోడానికి భూమి కలిగివుండే హక్కు ఉండాలి. సాగు చేసేవాళ్ళందరికీ భూమి మీద హక్కు ఉండాలి. అనాదిగా ఇదే ఉండేది. మధ్యలో బ్రిటిష్ వాడొచ్చిన దగ్గరి నుంచీ పాడైపోయింది. ఇప్పుడు మరీ దరిద్రంగా తయారు చేస్తున్నాయి మీ ప్రభుత్వాలు." అంది.

"అవును తల్లీ! మేం కూడా చదువుకునేటప్పుడు దున్నేవాడికే భూమి అని ఎర్రజెండాలు పుచ్చుకుని తిరిగేం. ఆ తర్వాత ఆ జెండా వదిలేసి ఇదిగో, ఇలా అయోమయంలో పడ్డాం." అన్నాను.

"మరింకేం? మళ్ళీ ఆ జెండా పుచ్చుకో, అదే దారి" అంది భూమాత.

నాకు ఉత్సాహం ఎక్కువై గట్టిగా "దున్నేవాడికే భూమి! ఇల్లు కట్టుకోడానికి స్థలం! భూమాతా జిందాబాద్! అంటూ అరిచేను.

ఇంతలో నా భార్య గట్టిగా నన్ను కుదిపి 'ఏవిటా అరుపులు!' అనడంతో లేచాను.

ఇప్పుడు మీరే చెప్పండి. నాకు వచ్చిన కల నా కళ్ళు తెరిపించిందా? లేదా?

★

కవిత్వం

ఆ అవ్వే మరణిస్తే...

జీవితపు చరమాంకంలో
పింఛనుకై పోరాడుతూ
శోషతో చివరి శ్వాశ
మండుటెండలో కలుస్తున్నా
పట్టించుకున్న నాథుడెవ్వరు?
తమ జీవితం చివరిదాకా
ఇంట్లో భారం కాకూడదని
పోరాటం చేస్తూనే రాలిపోయే
పండుటాకులను కూడా
బలవంతంగా రాల్చుతున్న
రాజకీయ వైచిత్రి
కరడు కట్టిన మీ శత్రుత్వపు
అమానవీయ నైజం
మాటల యుద్ధం మాటున
ప్రాణాలకు విలువలేని
ప్రమాణాల ధ్యాసలేని
వికృత అధికార దాహం
రెండు శరభాల మధ్య నలిగిన
మేక పిల్ల తీరున
మీ అస్తిత్వ పోరాటంలో
మీరు సమిధగా మార్చిన
ఆ అవ్వే మరణించినప్పుడు
కంట నీరు కూడా
భానుడి కిరణాల ధాటికి
ఆవిరైపోయిన వైనం
ఆ పాపం ఎవ్వరిదన్న
ప్రశ్నకు సమాధానమేదీ?

- జంధ్యాల రఘుబాబు
9849753298

వివేకా కేసులో పిల్ కొట్టివేత

ప్రజాశక్తి-అమరావతి

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై మాట్లాడకుండా ఆయన కుమార్తె సునీత, ఎపిసిసి అధ్యక్షులు షర్మిలను నిలువరించాలంటూ, వారి ప్రసంగాలను ప్రచురించకుండా మీడియాను అడ్డుకోవాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని హైకోర్టు కొట్టేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం బుధవారం తీర్పు చెప్పింది. గుంటూరు జిల్లా తొట్లెంపూడికి చెందిన ఎర్రా శ్రీనివాసరెడ్డి ఈ పిల్ దాఖలు చేశారు. అభ్యంతరం ఎవరికుంటే వారు కోర్టుకు వస్తారని, వారి వ్యాజ్యాలపై అభ్యంతరం ఉంటే సంబంధిత వ్యక్తులే కోర్టుకు వస్తారని ధర్మాసనం పేర్కొంది. 'ఎన్నికల్లో పోటీ చేసేవారికి లేని బాధ మీకెందుకు' అని పిటిషనరును ప్రశ్నించిన అనంతరం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

ప్రలోభ పెట్టు.. ఓటు పట్టు..

- నగదు పంపిణీకి అభ్యర్థుల ప్రయత్నాలు
- ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కొనుగోలు?
- మద్యం, విందులు షరా మామూలే

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఓటరుకు అడ్డదారులు తొక్కయినా విజయం సాధించాలనే పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. అందుకే ఓటర్లను పెద్ద ఎత్తున ప్రలోభాలకు గురి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విషయంలో ప్రధానంగా వైసిపి ఒక అడుగు ముందే ఉందని ప్రచారం జరుగుతోంది. తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న వైసిపి ఓటర్లను ఒడ్డిక చేసైనా ప్రలోభాలకు గురి చేసేందుకు సిద్ధంగా ఉంది. చేసిన పాపిని అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓట్లు వేయడని ఆలాగాలని అధికార పార్టీ అభ్యర్థులు మరోసారి ఎలాగైనా అసెంబ్లీలో అడుగు పెట్టాలని లక్ష్యంతో ప్రలోభాలకు తెర లేపుతున్నారు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను ప్రలోభాలకు గురి చేసిన అధికార పార్టీ ఆ సాధారణ ఓటర్లపై దృష్టిని సారించింది. తునిలో మంత్రి దాడిశెట్టి రాజా అనుచరులు మహిళలకు చీరలు, కొంత నగదు పంపిణీ చేస్తున్నట్లు ఇటీవల ఆరోపణలు వచ్చాయి. కాకినాడ స్మార్ట్ సిటీలో ఇప్పటికే కొన్ని డివిజన్లలో ఓటుకు రూ.3 వేల చొప్పున బలవంతంగా ఓటర్లకు పంపిణీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇది కాక కొన్ని నియోజకవర్గాల్లో వచ్చేది మళ్లీ తమ ప్రభుత్వమే అని ఓటుకు వేయకపోతే పథకాలను వేరే విధంగా ఉంటాయని ఆయా పార్టీ నేతలు కొన్ని వర్గాలను బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల పోస్టల్ బ్యాలెట్ ఓట్ల విషయంలో కొంత గందరగోళం జరిగింది. ఉద్యోగులను అధికార పార్టీ అభ్యర్థుల అనుచరులు బెదిరించినట్లు కొన్నిచోట్ల ఆరోపణలు వచ్చాయి. ఇటు టిడిపి, జనసేన అభ్యర్థులు కూడా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందంటూ ప్రచారం చేస్తున్న ఆ పార్టీల అభ్యర్థులు వర్గాలవారీగా పెద్దలను పిలిపించి వారిని ఒత్తిడికి గురి చేసి ఓట్లను వేయించుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇప్పటికే ఆయా సామాజిక వర్గాలకు చెందిన కుల పెద్దలకు పెద్ద ఎత్తున సొమ్ములు ఆశ చూపిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పోటీ చేస్తుండడంతో అధికార పార్టీ ఈ నియోజకవర్గంపై పూర్తి ఫోకస్ పెట్టింది. నియోజకవర్గవ్యాప్తంగా ప్రజా ప్రతినిధులకు కొంత నగదు ముట్టజెప్పినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికలకు మరో మూడు రోజులే సమయం ఉండడంతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తరపున ఆయన అనుచరులు సైతం ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు అన్ని మార్గాలనూ ఎంచుకున్నారు. అధికార పార్టీ నుంచి భారీగా చేరికలపై దష్టిని పెట్టిన కూటమి నేతలు పార్టీలోకి చేరిన వారికి పెద్ద ఎత్తున నగదును ముట్ట చెప్పినట్లుగా విమర్శలు అధికార వైసిపి నేతలు నుంచి వినిపిస్తున్నాయి. ఇటు రావులపాలెం అలమూరు, కొత్తపేట తదితర ప్రాంతాల్లో అధికార పార్టీ అభ్యర్థి అనుచరులు చీరలు, నగదును పంపిణీ చేస్తున్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate
కానుమోలు బ్రాంచ్ (13346)
కానుమోలు, కృష్ణా జిల్లా-521106
ఫోన్: 08656-242075, 9440905125

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
(1) **శ్రీ వెంకటేశ్వరమ్మ తురక, భర్త: టి. పుల్లయ్య,** హెచ్.నెం. 4-135/5, బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్, ఆంధ్రప్రదేశ్-521105. **(2)శ్రీ పుల్లయ్య తురక, తండ్రి: దిబ్బయ్య,** హెచ్.నెం. 4-135/5, బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్, ఆంధ్రప్రదేశ్ -521105.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా **కెనరా బ్యాంక్, కానుమోలు** బ్రాంచ్ నుండి **శ్రీ వెంకటేశ్వరమ్మ తురక మరియు శ్రీ పుల్లయ్య తురక** పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ప్రస్తుత తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
మార్టుగేజ్ అకౌంట్ నెం. 164002543153	రూ.18,50,000/- & 12.08.2022	రూ. 17,74,473.58/-	14.45%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది 11.04.2024 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.17,74,473.58/- (అక్షరాల పదిహేడు లక్షల డబ్బై నాలుగు వేల నాలుగు వందల డబ్బై మూడు రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

కానుమోలు ఎస్ఆర్ఓ, బాపులపాడు మండలం, సర్వే నెం. 73/6, డి.నెం.4-146/1 కలిగిన **92.70 చ॥గ॥ల స్థలంతో అందులోని ఆర్.సి.సి రూఫ్డ్ బిల్డింగ్. హద్దులు:** తూర్పు: షేక్ అబ్దుల్లా ప్రహరీ గోడ, దక్షిణం: నాలి సుబ్బారావు స్వంత ప్రహరీ గోడ, పడమర: పంచాయితీ బజారు, ఉత్తరం: ఆళ్ల కావ్యకు అమ్మిన ఆస్తి.

తేది: 12.04.2024, ప్రదేశం: కానుమోలు **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
డి.నెం.4-1-1, గాయత్రీ ప్లాజా, 1వ అంతస్తు, కొరిటెపాడు, మెయిన్ రోడ్డు, గుంటూరు-522007. ఫోన్: 0863-2333064, సెల్ : 7625079146
E Mail-guntur@canfinhomes.com (CIN : L85110KA1987PLC008699)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి నిబంధన 8(6) క్రింద హామీ స్థిరాస్తుల అమ్మకం యొక్క ప్రకటన

టు
1) **శ్రీమతి కూకట్ల కళ్యాణి (ఋణగ్రహీత 1),** ఫ్లాట్ నెం.505, 5వ అంతస్తు, స్కై లార్క్ టవర్స్, శ్యామలా నగర్, గుంటూరు-522006.
2) **శ్రీ గొడుగుల మదన్ కుమార్ (ఋణగ్రహీత 2),** ఫ్లాట్ నెం.505, 5వ అంతస్తు, స్కై లార్క్ టవర్స్, శ్యామలా నగర్, గుంటూరు-522006.

మీలో నెం.1 & 2 గా ఉన్నవారు మా గుంటూరు బ్రాంచి నుండి గృహ ఋణము వినియోగించుకున్నారు మరియు అందులకు హామీగా ఈ దిగువ చెప్పిన **నెం.1** గా ఉన్న వారికి చెందిన ఆస్తి తనఖా ఉంచడమైనది. మీ ఋణఖాతా **తేది.29.01.2024న** నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది మరియు తదుపరి **తేది.01.02.2024** నాటి మా డిమాండ్ నోటీసు నందు చెప్పిన బకాయి మొత్తము చెల్లించవలసినదిగా మిమ్ములను కోరడమైనది.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, కట్టెవరం గ్రామ పంచాయితీ, డి.నెం.321/4, డోర్ నెం.7-6లో ఉన్న 192.5 చ॥గ॥ లేదా 161.7 చ॥మీ॥ల భూమి మరియు అందు గల ఆర్‌సిసి నివాసం భవనము యావత్తు ఆస్తినకు **హద్దులు: తూర్పు:** తోట నాగభూషణం మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం:** గల్లీ బజార్, **పడమర:** బజార్, **ఉత్తరం:** గ్రామ కంఠం.

అయినప్పటికినీ మీరు మా డిమాండ్ నోటీసు నందు చెప్పబడిన చట్టబద్ధ కాలపరిమితి లోగా బకాయిలు తిరిగి చెల్లింపు నందు విఫలమైనారు కావున, ఈ దిగువ సంతకందారుడు అధీకృత అధికారిగా సదరు హామీ స్థిరాస్తులను పైన చెప్పిన చట్టం యొక్క సెక్షను 13(4) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8 నిబంధన ప్రకారం, స్వాధీనత తీసుకున్నారు.

కావున మీరు ఋణఖాతాలోని పూర్తి బకాయిలు **తేది.01.02.2024 నాటికి రూ.28,90,237/-** మరియు తదుపరి వడ్డీ మరియు ఒప్పందరేటు ప్రకారం ఇతర ఛార్జీలతో కలిపి చెల్లించవలెను. ఈ సమాచారము రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా మీ చివరి తెలిపిన చిరునామాకు పంపబడినది మరియు సదరు నోటీసు మీచే స్వీకరింపబడక త్రిప్పి పంపబడినది కావున ఈ ప్రచురణ చేయబడినది.

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంటు) యొక్క నిబంధన 8(6) తో చదవబడే క్రింద ఈ నోటీసు మీకు చిట్టచివరిదిగా మీ యొక్క పూర్తి బకాయి మొత్తములను ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ జారీ చేయబడినది. అట్లు విఫలమైన ఎడల ఈ దిగువ సంతకందారుడు వేలం తేది. నిర్ణయించి, వేలం ప్రకటన ప్రచురించి మరియు హామీ స్థిరాస్తులు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002, నందలి నిబంధనల ప్రకారం విక్రయం జరిపి తమ బకాయి మొత్తములను వసూలు చేసుకొనగలరని దయచేసి గమనించవలెను.

తేది : 08.05.2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : గుంటూరు **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్.,**

గుజరాత్‌లో ఓటింగ్‌కు దూరంగా గ్రామీణ ప్రజలు

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

నో రోడ్, నో ఓట్ అనే బ్యానర్ ప్రదర్శిస్తున్న చెహ్వాన మువడా గ్రామ ప్రజలు

అహ్మదాబాద్ : గుజరాత్ గ్రామీణ ప్రాంత ప్రజలు ఓటింగ్ పట్ల విముఖత ప్రదర్శించారు. ఏళ్ల తరబడి తమ సమస్యలను అక్కడి బిజెపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఇందుకు కారణం. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మూడు గ్రామాలకు చెందిన సుమారు వెయ్యి మంది ఓటర్లు లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్‌ను బహిష్కరించారు. అనేక ఇతర గ్రామాల వారు ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చకపోవటంతో ఎన్నికల ప్రక్రియకు పాక్షికంగా దూరంగా ఉన్నారని అధికారులు తెలిపారు. ప్రాథమిక సమాచారం మేరకు బరూచ్ జిల్లాలోని కేసర్ గ్రామం, సూరత్ జిల్లాలోని సనాధార, బనస్కాంత జిల్లాలోని భఖారీ ఓటర్లు ఓటింగ్‌ను పూర్తిగా బహిష్కరించగా.. జునాగఢ్ జిల్లాలోని భట్గాం గ్రామం, బోడోలి, మహిసాగర్ జిల్లాలోని కుంజర గ్రామాలు దీనిని పాక్షికంగా బహిష్కరించాయి. సనాధార గ్రామం బార్డోలి లోక్‌సభ స్థానం పరిధిలోకి వస్తుంది. ఇక్కడ 320 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల సంఘం నివేదిక ప్రకారం.. స్థానిక పోల్ అడ్మినిస్ట్రేషన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బయటకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిని ఒప్పించేందుకు ప్రయత్నించినప్పటికీ.. 320 మంది ఓటర్లలో ఎవరూ ఓటు వేయకపోవటం గమనార్హం.

పటాన్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే బఖ్రీ గ్రామంలోని దాదాపు 300 మంది ఓటర్లు.. తమ గ్రామ పంచాయతీ విభజనకు నిరసనగా సమిష్టిగా ఓటింగ్‌ను బహిష్కరించాలని నిర్ణయించుకున్నారు. ఎంతగా ఒప్పించే ప్రయత్నాలు చేసినా.. వారు తమ ఓటు హక్కును వినియోగించుకోకూడదనే నిర్ణయానికే బలంగా కట్టుబడి ఉన్నారు. తెల్లవారుజాము నుంచే పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసి పోలింగ్ అధికారులు వేచి చూసినా గ్రామస్తులు ఓటింగ్‌కు రాలేదు. బిజెపి అభ్యర్థి భరత్‌సింగ్ దాభి కూడా గ్రామానికి చేరుకుని ఎన్నికల ప్రక్రియలో భాగం కావాలని అభ్యర్థించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. భరూచ్ జిల్లాలోని కేసర్ గ్రామంలో దాదాపు 350 మంది ఓటర్లు కూడా తమ ఓటు వేయకూడదనే నిర్ణయంపై ఐక్యంగా ఉన్నారు. ఏ ఒక్కరూ ఓటు వేయకుండా పోలింగ్‌కు దూరంగా ఉన్నారు. ప్రజలు తమ ఓట్లను బహిష్కరించడం ఇదే తొలిసారి కాదు. నదిపై వంతెన నిర్మించాలని పలుమార్లు డిమాండ్ చేసినా ప్రభుత్వం నెరవేర్చకపోవటంతో గతంలో కూడా ఇలాగే చేశామని స్థానికులు తెలిపారు. గుజరాత్‌లోని మొత్తం 26 లోక్‌సభ స్థానాలకు గాను 25 స్థానాలకు మంగళవారం ఒకే దశలో పోలింగ్ జరిగింది.

కుప్పంలో ప్రత్యేక మేనిఫెస్టో

- నారా భువనేశ్వరి హామీ

ప్రజాశక్తి - రామకుప్పం

నారా చంద్రబాబునాయుడు సిఎం అయిన తరువాత కుప్పంలో ప్రత్యేక మేనిఫెస్టోను అమలు చేస్తారని ఆయన సతీమణి నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు. అత్యధిక మెజార్టీ తీసుకొచ్చిన పోలింగ్ బూత్ ప్రాంతాన్ని తాను దత్తత తీసుకొని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కుప్పం నియోజకవర్గంలో బందార్లపల్లి, పల్లికుప్పం, పంద్యాల మడుగు, ననియాల, 89 పెద్దూరు, వీర్నమల, గోవిందపల్లి గ్రామ పంచాయతీల మీదుగా రోడ్ షో నిర్వహించారు. రామకుప్పం మండలం వీర్నమల గ్రామం ఎస్‌టి మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. కుప్పం ప్రజలు చంద్రబాబును గత 40 ఏళ్లుగా గెలిపిస్తూనే ఉన్నారని, తమ కుటుంబం అంతా కుప్పంకు రుణపడి ఉంటుందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఎపిని కట్టుబట్టలతో రోడ్డున పడేస్తే, ఎపిని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు చంద్రబాబు అహర్నిశలు శ్రమించారన్నారు. చంద్రబాబును అరెస్టు చేసిన సందర్భంలో 53 రోజులు మనోవేదనకు గురయ్యారన్నారు. రాష్ట్రానికి రాజధాని లేదు, యువతకు ఉద్యోగాలు లేవన్నారు. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి కూటమి సిద్ధంగా ఉందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తెచ్చి రాష్ట్ర ప్రజల భూములను వైసిపి దోచుకుంటోందన్నారు.

'గన్నవరం' నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం

- 25 రోజుల్లో కూటమిదే అధికారం
- జనసేన అధినేత పవన్ కల్యాణ్

బహిరంగ సభలో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-ఉంగుటూరు (కృష్ణా)

గన్నవరం విమానాశ్రయ విస్తరణ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మరో 25 రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అధికారంలోకి రాగానే మెగా డిఎస్‌సి ప్రకటిస్తామని చెప్పారు. కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్‌లో జరిగిన బహి రంగ సభలో ఆయన మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత ఇసుకతో పాటు భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటామని, రైతాంగ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తప్పులు చేసిన అధికారులను ఎలక్షన్ కమిషన్ మారిస్తే అధికార పక్ష నాయకులు గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని, అభివృద్ధి, సంక్షేమం సమంగా చూస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే వంశీ మోహన్ అవినీతికి జడిసి పారిశ్రామికవేత్తలు పారిపోయారని ఆరోపించారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చా రు. మల్లవల్లి భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. బందరు ఎంపి అభ్యర్థి వల్లభనేని బాలశౌరిని, నూజివీడు అభ్యర్థి పార్థసారథి, పెనమలూరు అభ్యర్థి బోడే ప్రసాదును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజక వర్గ ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ, జిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి-అయినవిల్లి (కోనసీమ జిల్లా)

కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం లోని విలస దుర్గ కాలనీ వాసులు తాగునీటి కోసం ఖాళీ బిందెలతో బుధవారం నిరసన తెలిపారు. అమలాపురం నుంచి ముక్తేశ్వరం వెళ్లే ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో రోడ్డుకు అడ్డంగా నిలబడి నిరసన తెలిపారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో అయినవిల్లి ఎస్ఐ రాజేష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. సమస్య పరిష్కరించినందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసనకారులు ఆందోళన విరమించారు. వేసవికాలం కారణంగా కొన్ని రోజులుగా తాగునీరు అందకపోవడంతో నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు పంచాయతీ అధికారులకుచ దృష్టికి తీసుకెళ్లినా తాగునీరు అందించేందుకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదని తెలిపారు. తాగునీరు కొనుక్కుని తాగే పరిస్థితి నెలకొందని కనీసం తాగునీరు తాత్కాలికంగా అందించేందుకు అయినా చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులతో టిడిపి నాయకులు అక్కిశెట్టి దుర్గరావు మాట్లాడారు అధికారుల దృష్టికి తీసుకెళతానన్నారు.

'ఉక్కు' ప్రయివేటీకరణ కుట్రలను తిప్పికొడతాం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు మెడకు ఉచ్చు బిగించి నిర్వీర్యం చేయాలని చూస్తున్న కేంద్రంలోని బిజెపి, స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం కుట్రలను పోరాటాలతో తిప్పికొడతామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 1182వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ సిఐసిసిపి విభాగానికి చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రగతిలో కీలకపాత్ర పోషించిన కార్మికుల వేదన కేంద్ర ప్రభుత్వానికి పట్టకపోవడం దారుణమన్నారు. ఎన్నికల సభకు ఇటీవల అనకాపల్లి జిల్లాకు వచ్చిన ప్రధాని మోడీ విశాఖ ఉక్కుపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం శోచనీయమన్నారు.

గాజాలో మూడొంతులు ధ్వంసం!

- ఐదు ఆస్పత్రులు నేలమట్టం
- శాటిలైట్ వ్యూలో వెల్లడి

గాజా : గత ఏడు మాసాలుగా గాజాపై జరుగుతున్న యుద్ధంలో మూడు వంతులకు పైగా నగరం నేలమట్టమైందని, ఐదు ఆస్పత్రులు శిధిలాల కుప్పలుగా మారాయని ఉపగ్రహ ఛాయా చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. జనాభాతో కిక్కిరిసి పోయిన రఫాలోకి ఇంకా పదాతిదళాలు ప్రవేశించడానికి ముందుగానే మొత్తంగా ఆ ప్రాంతమంతా ధ్వంసమైంది. గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో నష్టాన్ని, విధంసాన్ని తాము చూడలేదని, అధ్యయనం చేయలేదని న్యూయార్క్ యూనివర్శిటీలో పిహెచ్‌డ్ చేస్తున్న కారే సచెర్ వ్యాఖ్యానించారు. గాజా ఉపగ్రహ చిత్రాలపై ఆయన అధ్యయనం చేస్తున్నారు. ఈ భూమండలంపై అత్యంత జన సాంద్రత కలిగిన ప్రాంతాల్లో ఒకటైన గాజాలో యుద్ధం మొదలవడానికి ముందు 23లక్షల మంది ప్రజలు నివసించేవారు. కేవలం 365 చదరపు కిలోమీటర్ల భూభాగంపైనే వీరందరూ మనుగడ సాగిస్తున్నారు.

ఏప్రిల్ 21నాటికి గాజా భవనాల్లో 56.9శాతం ధ్వంసమయ్యాయి. దాడులు జరపడం ఆరంభించిన మొదటి రెండు మూడు నెలల్లోనే చాలా వేగంగా విధ్వంసం చోటు చేసుకుందని సచెర్, ఓరెగాన్ యూనివర్శిటీలో భౌగోళిక శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ అయిన జమాన్ వాన్ డెన్ హోక్‌లు తెలిపారు. అయిదు ఆస్పత్రులు నేలమట్టమయ్యాయి. ప్రతి మూడు ఆస్పత్రుల్లో ఒకటి కేవలం పాక్షికంగా పనిచేస్తోంది. 70శాతానికి పైగా పాఠశాలలు రాళ్ళ గుట్టలుగా మారాయి. ఇక ఆరాధనా స్థలాలకు వస్తే 61.5శాతం మసీదులు ధ్వంసమయ్యాయి. రెండో ప్రపంచ యుద్ధంలో బాగా ధ్వంసమైన జర్మన్ నగరం డ్రెస్డన్ కన్నా గాజాలో విధ్వంసం స్థాయి ఎక్కువగా వుందని వారు వ్యాఖ్యానించారు.

పారిశ్రామికవాడ అభివృద్ధికి కృషి : బాలకృష్ణ

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజక వర్గంలో టిడిపి గెలుపును ఎవరు అడ్డుకోలేరని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా టిడిపి అధికారంలోకి వస్తుందని, ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడంతో పాటు హిందూపురం ప్రాంతంతో పాటు పారిశ్రామిక వాడను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆయన లేపాక్షి మండలంతో పాటు హిందూపురం రూరల్ మండలం, పట్టణంలో పలు ప్రాంతాలలో రోడ్ షో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే విధంగా వాసవి ధర్మశాల కన్యక పరమేశ్వరి హాల్‌లో ఆర్య వైశ్యులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. బాలకృష్ణ మాట్లాడుతూ.. 2014-19 లో ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.

సవరణ

తేది.03.05.2024న ఈ దినపత్రికలో ప్రచురించబడిన అనుబంధం-4 (రూల్ 8(1) భౌతిక స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)కు సంబంధించి సూచనగా
రుణగ్రహీత పేర్లు:
1) శ్రీ. మణి ప్రసాద్ కోడె, తండ్రి హనుమంత రావు, (రుణగ్రహీత) 2) శ్రీమతి స్వాతి కోడె, భర్త మణి ప్రసాద్ కోడే (సహ-రుణగ్రహీత), రుణ ఖాతా నెం: AP/VWD/BENZ/A000000534 **మరియు**
1) శ్రీ జానకి రాము గుమ్మా, తండ్రి చలమయ్య, (రుణగ్రహీత),
2) శ్రీమతి భాగ్యశ్రీ గుమ్మా, భర్త శ్రీ.జానకి రాము గుమ్మా, (సహ-రుణగ్రహీత)
రుణ ఖాతా నెం. AP/VWD/BENZ/A000000539 & AP/VWD/VJDA/A000000205
మేము పేర్కొన్న ప్రకటనలో భౌతిక స్వాధీనతా తేదీ: 28-04-2024 గా పేర్కొన్నాము, **దీనిని భౌతిక స్వాధీనతా తేదీ: 27-04-2024** గా సవరించి చదవగలరు. సదరు ప్రకటనలో ప్రచురించబడిన అన్ని నియమ నిబంధనల్లో ఏలాంటి మార్పులేదు.
సం/- అధీకృత అధికారి

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో ఐడిఎఫ్‌సి ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)
IDFC FIRST Bank
సిఐఎన్: L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్ఎమ్ టవర్స్, 8వ అంతస్తు, హరింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం- IV (రూల్ 8(1)
స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, తేది: **15.03.2023**న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. పిలువబడిన రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు **1.చిన్నం దాసు, 2. చిన్నం కన్యాకుమారి, 3. చిన్నం దాసు,** లను నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న మొత్తం **రూ.19,51,745.27/-** (పంతొమ్మిది లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల నలభై ఐదు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే) 14.03.2023 నాటికి పేర్కొన్న నోటీసు రసీదు తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **04 మే, 2024న లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపేందుకు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో సమ్మిళితమైంది)** కు మొత్తం **రూ.19,51,745.27/-** (పంతొమ్మిది లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల నలభై ఐదు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించి జరుపవలెను.

రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ

ఆంధ్రప్రదేశ్, పిన్-521106, కృష్ణాజిల్లా, కనుమోలు సబ్ రిజిస్ట్రీ, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామం యొక్క ఆర్.ఎస్.నం.74-2 వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ సైట్ విస్తీర్ణం 207 చ.గ.లు.తో ఆర్‌సిసి భవనం బేరింగ్ డో.నం.3-22 మరియు హద్దులు : తూర్పు : కొండూరు పెంటయ్య సైట్ 60 లిం.లు., పడమర : పిల్లి బుల్లియ సైట్ 64 లిం.లు., ఉత్తరం : 9 లిం.లు. వెడల్పు పాత్ మరియు దాసరి కనక రత్నం సైట్ 60 లిం.లు., దక్షిణం : వీరిశెట్టి కోటేశ్వరరావు సైట్ 69 లిం.లు.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)

తేది: 04 మే, 2024
ప్రదేశం: కృష్ణ
రుణ ఖాతా నం: 40408941

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చేబ్రోలు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ -02701),
గుంటూరు జిల్లా, పిన్: 522212

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు దిగువ వారికి

ఋణగ్రహీత : శ్రీ పాలడుగు శ్రీనివాస్, తండ్రి : సాంబశివ రావు,
డి.నెం.9-140, గొల్లమూడి వారి వీధి, చేబ్రోలు, గుంటూరు జిల్లా-522 212.
సహ-ఋణగ్రహీత : శ్రీమతి పాలడుగు రాధాశ్రీ, భర్త : శ్రీనివాస్,
డి.నెం.9-58, చేబ్రోలు, గుంటూరు జిల్లా-522 212.

మీరు ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖా ఉంచి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చేబ్రోలు బ్రాంచ్, గుంటూరు జిల్లా** నుండి **EB-Home Loan** ఖాతా నెం. **37867143031, మరియు KCC** ఖాతా నెం. **31415183823** సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతాలో **తేది.04.05.2024** నాటికి **రూ. 12,78,657/- (అక్షరాల పన్నెండు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే)** సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలు బకాయి ఉన్నవి.

స్థిరాస్తి వివరములు

పాలడుగు శ్రీనివాస్, తండ్రి : సాంబశివ రావు గారికి చెందిన ఆస్తి.
గుంటూరు జిల్లా, చేబ్రోలు సబ్-జిల్లా, చేబ్రోలు గ్రామ పంచాయితీ ఏరియా, చేబ్రోలు గ్రామం, బ్లాక్ నెం.10, అసెస్‌మెంట్ నెం.4059, డి.నెం.261/6 వద్ద ఉన్న మొత్తం 0-15 సెంట్లులో విస్తీర్ణం 205 చ॥గ॥లు లేదా 171.10 చ॥మీ॥లు ఇంటి స్థలం మరియు అందుగల కొత్త డోర్ నెం.10-105తో ఉన్న ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ భవన నిర్మాణం యావత్తు ఆస్తి చేబ్రోలు ఎస్ఆర్ఓ పరిధిలోగల రిజిష్టర్డ్ అమ్మకపు దస్తావేజు నెం. 3267/2017, తేది.16.11.2017 ప్రకారం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఉమ్మనేని వెంకటేశ్వర్లు గారి గోడ-47'-90", **దక్షిణం :** జవ్వాజి అప్పారావు మొ॥వారి ఆస్తి-39'-60", **పడమర :** మండవ శ్రీదేవి గారి ఆస్తి-44'-10", **ఉత్తరం:** పచ్చా హైమావతి గారి ఆస్తి (28'-90") మరియు ఉమ్మడి నడవ (12-00")-40'-90".
పై హద్దుల మధ్య విస్తీర్ణం 205 చ॥గ॥లు లేదా 171.10 చ॥మీ॥లు ఇంటి స్థలం మరియు ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ భవనము నిర్మాణము ఉన్నది.

మీరు బ్యాంకునకు బాకీవున్న మొత్తమునకు పైన ఉదహరించిన మీకు చెందిన ఆస్తులను తనఖా పెట్టినారు. పైన పేర్కొనబడిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద **డిమాండ్ నోటీసును ది.04.05.2024** న బ్యాంకు మీకు జారీచేసినది. కాని మీకు పంపినట్టి నోటీసులు మీకు చేరక తిరిగి వెనుకకు వచ్చినది.

అందువల్ల ఈ పత్రికా ప్రకటన ఇవ్వబడినది. మా జారీ షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా క్రమము తప్పి ఆర్.బి.ఐ మార్గదర్శకాల ప్రకారం **తేది.03.05.2024న** ఎన్.పి.ఎగా వర్గీకరించబడినది. ఈ నోటీసు ప్రకటన తేది నుండి కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి పైన తెలిపిన సదరు మొత్తమును 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడలా ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూరిటీ పైన SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ అగు దిగువ సంతకందారు సంసిద్ధులౌతారు.

ఉద్దేశించబడిన చట్టంలో మరియు లేదా అమలులో ఉన్న ఏ ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏ ఇతర హక్కులకు భంగం కలుగకుండా ఇవి జారీచేయడమైనది.

ప్రదేశం : చేబ్రోలు **సం/- అధీకృత అధికారి**
తేది : 08.05.2024 **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

FORMAT C-2
(For Political Party to Publish in websites ,newpapers,TV)
Declaration about Criminal antecedents of candidateset up by the party
(As Per the judgement dated25 th September ,2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011) (Public interest Foundation & Ors Vs Union o India & Anr)
Name Of Political Party: TELUGU RAJADHIKARA SAMITI PARTY
Name Of Election : AP GENERAL ELECTIONS-2024.
Name of State/UT: ANDHRA PRADESH

1	2	3	4		5	
Sl.No	Name of Candidate	Name of Constituency	Pending Criminal Cases		Details about cases on Conviction For criminal of Offences	
			Name of the Court ,Case No.& Status of the Case(s)	Section(s) of Act Concerned and Brief description of offence(s)	Name of Court & Date (s)ofOrder(s)	Discriptionofoffence(S) &Punishment Imposed
1	Barre Sreenivasarao	Vijayawada Parliament	III Addl.Junior Civil Judge, Vijayawada & Cr.No.629/17 Vijaywada& Pending	Sec417,467, 420IPC & Cheating, Dishonestly	Not Applicable	Not Applicable
			Court Not Known , CrNo.926/20 Vijayawada&UI	Sec182,506IPC&155(2) CrPC&FalseI nformation	Not Applicable	Not Applicable
			Court Not Known , CrNo.574/22,KanchikaCherla,UI	Sec447,506,r/w34IPC&Criminal Trespass & Intimidation	Not Applicable	Not Applicable
2	Sasidhar Mareedu	Penamaluru Consistuency	II Addl.District Cum Metropolitan Session Judge, Vijayawada & Cr.No.117/16 machavaram &Pending	Sec384,385,386,450,452,506 , r/w 34 IPC&punishment of extortion ,putting person in fear of injury in order to commit extortion ,house trespass, assault, criminal intention and common intention	Not Applicable	Not Applicable

Sd/- BARRE SREENIVASARAO , President , TELUGU RAJADHIKARA SAMITI PARTY.

జీవన సౌరభం

మన ఆలోచనా సరళే మనం చేసే పనులను నిర్ణయిస్తుంది.

అడవిలో అవసరం

కోసల రాజు సుదర్శన వర్మ వేటకు వెళ్ళి అడవిలో దారి తప్పాడు. ఆ అడవిలో గుర్రం అదుపు తప్పి, ఇష్టమొచ్చినట్టు పరుగులు తీసింది. కొమ్మలు, ముళ్ల కంపలు తగిలి అతడి బట్టలు చిరిగి పోయాయి. అతడు గుర్రం మీద నుంచి కిందికి దూకేశాడు. దాహంతో నోరు పిడచ గట్టుకు పోతోంది. ఆ సమయంలో ఓ ముసలి అవ్వ చిన్న కడవతో నీరు తీసుకుపోవడం రాజు కంట పడింది.

"ఓ.. అవ్వా... నాకు చాలా దాహంగా వుంది కొద్దిగా నీరు పోయవా! నీకు ఈ వజ్రాల హారం ఇస్తాను" అన్నాడు.

"ఇంకా.." అంది అవ్వ.

"చేతికి వున్న బంగారు కడియాలు కూడా ఇచ్చేస్తాను" అన్నాడు అతడు.

అవ్వ నవ్వుతూ "ఇంకా" అంది. మహారాజు నీరసంగా "చెవులకి వున్న రత్నాలు పొదిగిన కర్ణాభరణాలు ఇస్తాను' అన్నాడు. "మీరు చూస్తే .. మహారాజులా వున్నారు. నేను ఇంకా.. ఇంకా.. అంటున్నా మీకు తెలియక పోవడం ఆశ్చర్యం వేస్తోంది. మీరు ఇచ్చే కానుకలు ఈ అడవిలో నేను ఏం చేసుకుంటాను. ఇదిగో దాహం తీర్చుకొండి" అంటూ నీరు పోసింది. మహారాజు తృప్తిగా నీరు తాగాడు.

ఇంతలో మిగిలిన సైనికులు రావడంతో అవ్వ పక్కకి తప్పుకుంది. వారంతా మహారాజుని తీసుకుని రాజ్యానికి వెళ్ళి పోయారు. కానీ మహారాజుకి అవ్వ నీరు అడిగినప్పుడు ఇంకా.. ఇంకా.. అనడం మరలా మరలా జ్ఞాపకం రాసాగింది. మరుసటి రోజు కొందరు సైనికులని పంపి ఆ అవ్వను తీసుకురమ్మన్నాడు. వారు అడవిలో వెతికి ఆమెను రాజధానికి తీసుకువచ్చారు. మహారాజు ఆమెను ఒక ఆసనంపై కూర్చోపెట్టి రత్నాలు, వజ్రాలు, ధనం పెద్ద పళ్ళెంతో తెప్పించి ఇచ్చాడు.

"అవసరమైన సమయంలో నా దాహం తీర్చావు. అందుకే ఈ బహుమానం" అన్నాడు రాజు. "మహారాజా.. నిన్న నన్ను చూసి కూడా మరలా మీరు ఇలా బహుమానం ఇవ్వడం చూస్తే నాకు నవ్వు వస్తోంది. అడవిలో వుండే నాకు ఈ ధనం ఎందుకు? ఒక్కో సమయంలో ఈ డబ్బు పనికి రాదని నిన్న మీరు గ్రహించే వుంటారు. పైగా ఈ ధనం నాకు ఆపదను కూడా తెస్తుంది" అంది.

"మరి ఏం కావాలో కోరుకో" అన్నాడు మహారాజు. 'పక్క రాజ్యం వెళ్లాలంటే ఈ అడివిలో నుండే దగ్గర మార్గం వుంది. కొంతమంది అలా వెడుతూ దాహం కోసం, విశ్రాంతి కోసం చూస్తున్నారు. కనుక అడవి మార్గంలో కొన్నిచోట్ల బావులు తవ్వించండి. చిన్న చిన్న శాలలు కట్టించండి. అవి అందరికీ ఉపయోగం అంది" అవ్వ. "నీ మంచి మనసు నాకు తెలుసు. అందరికీ తెలియాలనే ఇక్కడి దాకా రప్పించాను. నీ పేరు మీదే ఆ బావులు, పర్ణశాలలు నిర్మిస్తాను" అన్నాడు మహారాజు.

– కూచిమంచి నాగేంద్ర
91821 27880

ఆరోగ్యామృతాలు

రకరకాల పండ్లు
రంగు రంగుల నుండు
పోషకాలు మెండు
ఆరోగ్యం నిండు

విటమిన్లు సమ్మిళితం
పేదవారి ఆరోగ్యామృతం
రోజుకొకటి తినడం
జామపండుతో సాధ్యం

క్యారట్ తింటే
రక్తం కలుగు
బీట్ రూట్ తింటే
హార్ట్ బీట్ పెరుగు

ప్రకృతి ప్రసాదితాలు పండ్లు
తింటే తొలుగు అనారోగ్య కడగండ్లు
వెల్లివిరియు ఆరోగ్యపు హరివిల్లు
ప్రశాంత జీవనపు తొలకరి జల్లు

– ఆళ్ల నాగేశ్వరరావు,
74166 38823.

గమనిక

వేసవి సెలవుల్లో పిల్లలకు తోడుగా ప్రతిరోజూ 'వేసవి విడిది' ముస్తాబై వస్తోంది. విద్యార్థినీ విద్యార్థుల రచనలను ఆహ్వానిస్తోంది. కథలు, కవితలు, బొమ్మలు, సెలవుల్లో మీ అనుభవాలు, ప్రయాణ విశేషాలు, ఇతరత్రా కబుర్లు మెయిల్‌కి లేదా వాట్సాప్ నెం : 8332925496కి పంపండి.

మెయిల్ ఐడీ :
chinnaarips@gmail.com
– ఎడిటర్



బొమ్మరిల్లు

మంతిని సంధ్య, 8వ తరగతి
ఐఎన్‌కెపిఎం హై స్కూలు,
కొత్తవలస, పార్వతీపురం మన్యం జిల్లా.

రకరకాల 'మామిళ్ల' తోట...

మామిడితోటను పెంచటం, మామిడిపండ్లను పండించి, అమ్మడం మనవాళ్లకు ఎప్పటినుంచో తెలిసిందే! దానికి భిన్నంగా ఆ తోటను రకరకాల మామిళ్లతో తీర్చిదిద్ది, దాన్నొక సందర్శనా క్షేత్రంగా మార్చింది ఓ కుటుంబం. ఇప్పుడు అదొక సరికొత్త వ్యాపారంగా అవతరించింది. కుటుంబం మొత్తానికి ఏడాదంతా ఇష్టమైన వ్యాపకాన్ని, మంచి ఆదాయాన్ని సమకూరుస్తోంది. ఈ అనుభవం తెలుసుకోవటానికి గిర్ అడవుల సమీపంలోని బాల్చేల్ అనే ఊరిని సందర్శించాలి మనం.

1985 నాటి సంగతి. నూర్ ఆలీ వీర ఝరియా అనే పెద్దాయన తన గ్రామం సంగోద్రలో ఉన్న ఆరెకరాల భూమిని అమ్మేసి, ఆ పక్క ఊరు బాల్చేల్‌లో పదెకరాలు కొన్నాడు. రాళ్లూ రప్పలతో ఉన్న ఆ భూమిని సాగుకు అనుకూలంగా మార్చాడు. మామిడి మొక్కలు నాటాడు. తొలుత కేసరి రకం మామిడిని ఎక్కువగా సాగుచేశాడు. తోటలో రకరకాల మామిళ్లు ఉండాలనేది అతడి ఆలోచన. ఆ చుట్టుపక్కల గ్రామాల్లో దొరికే రకాలన్నిటినీ తెచ్చి నాటాడు. కొన్నేళ్లకు దిగుబడి మొదలైంది. అందరిలా ఎవరో ఒకరికి తోటను ఏకమొత్తంగా అమ్మేసే పద్ధతిని అవలంబించలేదు. మామిళ్లు కావాల్సిన వారు తోటకు నేరుగా వచ్చేలాగ, తమకు ఇష్టమైన మామిడి రకాలను వారే స్వయంగా ఎంచుకునేలాగ ప్రచారం చేశాడు. ఇది చాలామందికి నచ్చింది. ఎక్కడెక్కడి జనం తోటకు రావడం, తోటంతా తిరిగి కావాల్సిన కాయలను కోయించుకోవడం ఒక అలవాటుగా మారింది. అదే ఇప్పుడు ఒక 'లాభదాయక వ్యాపారం'గా అవతరించింది. 1996 నాటికి ఆ తోటలో 14 రకాల మామిళ్లు ఉండేవి. కొంతమంది ఆ రకాల మొక్కలు తమకూ కావాలీ అంటే– ఒక మామిడి నర్సరీని కూడా మొదలు పెట్టాడు ఝరియా.

నూర్ ఆలీ ఝరియా కొడుకు సంసుద్దీన్ తండ్రి బాటలోనే నడిచి, తోటను మరింతగా విస్తృతపరిచాడు. మరిన్ని రకాల కోసం అనేక రాష్ట్రాలు తిరిగాడు. వ్యవసాయ విశ్వ విద్యాలయాలకు వెళ్లాడు. రైతులతో, శాస్త్రవేత్తలతో మాట్లాడి, మరిన్ని రకాల సేకరించాడు. తెచ్చిన మొక్కలను జాగ్రత్తగా పెంచి, దానితో వివిధ రకాల మామిళ్లకు అంటుకట్టి, ప్రయోగాలు చేసేవాడు. అది సరైన ఫలాలను ఇస్తుందో లేదో తెలియటానికి కనీసం నాలుగేళ్లు పట్టేది. అప్పటివరకూ జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ, సాకేవారు. ఆ తరువాత తోటలో ఉత్పత్తికి, నర్సరీలో అమ్మకానికీ మొక్కలను పెంచేవారు. ఇప్పటికీ అదే పద్ధతి కొనసాగుతోంది.

ఝరియా మనవళ్లు అనిల్, సుమిత్ ఎదిగొచ్చాక ఒకపక్క తోట, మరోపక్క వారి వ్యాపారం మరింతగా విస్తరించాయి. ఆ అన్నాతమ్ముళ్లు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని, సమాచార వ్యవస్థలను ఉపయోగిస్తున్నారు. అమెరికా, థాయ్‌ల్యాండ్, ఆస్ట్రేలియా, ఇజ్రాయేల్ తదితర దేశాల నుంచి కొత్త రకాల మామిడి మొక్కలను రప్పించి, సాగు చేస్తున్నారు. తండ్రి హయాంలో 80 రకాల మామిళ్లు ఉంటే– వారు ఇప్పుడు 230 రకాలను పెంచుతున్నారు. నర్సరీలోనూ ఆ రకాల మొక్కలను అమ్ముతున్నారు. "అనిల్ మ్యాంగో అగ్రో ఫామ్స్' పేరిట విక్రయ సంస్థను ఏర్పాటు చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచే వెళ్లే సందర్శకులు అక్కడ బస చేయటానికి, ఆ తోటల మధ్య కొన్ని రోజులు గడపటానికి కూడా కాటేజీలు నిర్మించారు. ఆ తోటల సందర్శన అతిథులకు గొప్ప

ఆనందాన్నిస్తుందని చెబుతున్నాడు సుమిత్.

"మా తోటలో, నర్సరీలో మామిడి రకాలను మేం స్వయంగా తయారు చేస్తున్నామని కొంతమంది అనుకుంటారు. మేము చేస్తున్న పని వివిధ ప్రాంతాల నుంచి అప్పటికే సాగు చేస్తున్న రైతుల నుంచి సేకరించటమే! వాటిని మరిన్ని మొక్కలుగా ఇక్కడ అభివృద్ధి చేస్తాం, అంతే!" అని చెప్పాడు సుమిత్.

"మా తోటలో చాలా విశేషాలున్నాయి. ఒక మామిడి చెట్టు 80 రకాల మామిళ్లు కాస్తుంది. అంటే దాని కొమ్మలకు 80 రకాల అంట్లు కట్టారన్నమాట. కొన్ని చెట్లు ఏడాది మొత్తం కాస్తూనే ఉంటాయి. కొన్ని మామిళ్లు రకరకాల రంగుల్లో ఉంటాయి. కొన్ని కాయలుగా ఉన్నప్పుడు అత్యంత మధురంగా ఉంటాయి. టెంకలు లేని విదేశీ మామిళ్లు ఈ తోటలో ఉన్నాయి. కొన్ని 100 గ్రాములు దాటని మామిళ్లయితే, కొన్ని ఏడెనిమిది కేజీల దాకా ఉంటాయి. ఇలా వైవిధ్యభరితమైన మామిడితోట మాది. అందుకనే కొనటానికే కాదు; స్వయంగా వచ్చి చూట్టానికి కూడా కొనుగోలుదారులు ఇష్టపడతారు." అని వివరించాడు.

ఇప్పుడు ఈ నర్సరీ ద్వారా ఏడాదికి 2 లక్షల మామిడి మొక్కలు అమ్ముడవుతున్నాయి. పక్వానికొచ్చిన మామిడి కాయలు చెట్ల మీదనే అమ్ముడైపోతున్నాయి. ఇలా ఈ పదెకరాల తోట, నర్సరీ ద్వారా ఏడాది రూ.కోటి వరకూ ఆ ఝరియా కుటుంబం వ్యాపారం చేస్తోంది. సాంప్రదాయ సాగుకు కొత్త ఆలోచనలు జోడించటం తమ అభివృద్ధికి మూలం అని చెబుతున్నారు అనిల్, సుమిత్. "ఇది వొట్టి మామిడితోట కాదు; వందల రకాలుగా కనిపించే సజీవ మామిడి మ్యూజియం.." అంటున్నారు, నవ్వుతూ.

17న 'బాహుబలి : క్రౌన్ ఆఫ్ బ్లడ్' విడుదల

'బాహుబలి' సినిమాలతో సినీప్రియుల్ని అలరించారు దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి. ఇప్పుడీ ఫ్రాంఛైజీ నుంచి వస్తున్న యానిమేటెడ్ సిరీస్ 'బాహుబలి: క్రౌన్ ఆఫ్ బ్లడ్'. దీనికి జీవన్ జె.కాంగ్, నవీన్ జాన్ దర్శకత్వం వహించారు. గ్రాఫిక్ ఇండియా, ఆర్కా మీడియా వర్క్స్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థలతో కలిసి రాజమౌళి, శరద్ దేవరాజన్, శోభు యార్లగడ్డ నిర్మించారు. ఇది ఈ నెల 17న ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దర్శకుడు రాజమౌళి మాట్లాడారు. 'బాహుబలి సినిమా ప్రపంచాన్ని సృష్టించే సమయంలో అందులోని ప్రతి పాత్రకు సంబంధించిన పూర్తి స్టోరీని రాసి పెట్టుకున్నాం. మొత్తం కథను రెండు భాగాల్లో చెప్పడం అసాధ్యమని అర్థమై.. దాన్ని ఇలా గేమ్స్, యానిమేటెడ్ సిరీస్ రూపాల్లో బయటకు తీసుకురావాలని ప్రయత్నించాం. అయితే ఈ ప్రయాణంలో సరైన వ్యక్తులతో జత కట్టాలని మాకు అర్థమైంది. అప్పుడే శరద్ తన ఆలోచనని నాతో పంచుకున్నారు. యానిమేషన్‌లో ఆయన విజన్ నాకు చాలా నచ్చింది. ఆ తర్వాత ఆయనతో చాలా కథాచర్చలు జరిగాయి. ఈ కథను ముందుకు తీసుకెళ్లమని శరద్‌కు చెప్పడానికి నా మనసుకు చాలా కష్టంగా అనిపించింది. నా ప్రమేయం లేకుండా బాహుబలి కథ చెప్పడమా అనిపించింది (నవ్వుతూ). కానీ, శరద్ 'బాహుబలి'లోని పాత్రలపై నాకున్న ప్రేమను అర్థం చేసుకుని.. తన బృందంతో కలిసి చక్కగా 'బాహుబలి: క్రౌన్ ఆఫ్ బ్లడ్' కథను సిద్ధం చేసి తీసుకొచ్చారు. అది నాకు బాగా నచ్చడంతో ఈ సిరీస్ మొదలైంది. ఇది 'బాహుబలి'కి సీక్వెల్ లేదా ప్రీక్వెల్‌లా ఉండదు. ఆ రెండు భాగాలకు మధ్యలో జరిగే కథ ఇది." అని అన్నారు. ఈ కార్యక్రమంలో శరద్ కేల్కర్, శరద్ దేవరాజన్, గౌరవ్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

'కల్కి'కి మహేష్ 'మాట' సాయం

హీరో ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'కల్కి 2898 ఏడీ'. సలార్ తర్వాత ప్రభాస్ నుంచి రాబోతున్న సినిమా ఇదే. ఇప్పటికే అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశాపతాని లాంటి స్టార్స్‌ను ఇందులో కీలకపాత్రలు పోషిస్తున్నారు. ప్రభాస్ ఇంట్రో, ఎలివేషన్‌కు మహేష్‌బాబు వాయిస్ ఇవ్వనున్నారని తెలుస్తోంది. గతంలోనూ మహేశ్ పలువురు స్టార్ హీరోల సినిమాలకు వాయిస్ ఓవర్ ఇచ్చారు. పవన్ కల్యాణ్ 'జల్సా', ఎన్టీఆర్ 'బాద్షా', చిరంజీవి 'ఆచార్య' సినిమాలకు మహేశ్ తన స్వరంతో కథారంభాన్ని వినిపించిన విషయం తెలిసిందే!

'డియర్ స్టూడెంట్స్'లో నయనతార



నయనతార, నివిన్ పౌలీ జంటగా నటిస్తున్న వినోదాత్మక చిత్రం 'డియర్ స్టూడెంట్స్. సందీప్ కుమార్, జార్జ్ ఫిలిప్‌రాయ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఈ విషయాన్ని నయన్ సామాజిక మాధ్యమాల వేదికగా తెలిపింది. నివిన్, నయన జంటగా 2019లో వచ్చిన 'లవ్ యాక్షన్ డ్రామా' ప్రేక్షకుల్ని అలరించింది. ఇన్నేళ్లకు మళ్లీ ఈ జోడీ నటిస్తున్న 'డియర్ స్టూడెంట్స్' కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో నయనతార టీచర్‌గా కనిపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈమె నటించిన 'టెస్ట్' విడుదలకు సిద్ధంగా ఉంది.

ఐటెం సాంగ్స్ గురించి సుకుమార్ ...

'ఐటమ్ సాంగ్స్ అంటే నాకిష్టం లేదు. అ అంటే అమలాపురం లిరిక్ నాకు నచ్చింది. అది రాసేటప్పుడు టైం లేదు. వేటూరి దగ్గరకు పంపించాను. 'అల్లు గారి పిల్లగాడా' అంటే ఏంటి? అతను నా హీరో ఆర్య.. అల్లు గారి అబ్బాయి కాదు' అని చెప్పా. ఆర్య వచ్చి హీరోయిన్‌ను వెతుక్కోవాలి కానీ.. అరవింద్ గారి అబ్బాయి అంటే ఈజీగా హీరోయిన్‌ను పడగొట్టేస్తాడు. ఆర్యకు బైక్ కూడా లేదు. చాలా పూర్. సైకిల్ మాత్రమే ఉంది' అంటూ నవ్వారు. నాకిష్టం లేకపోయినా నేను చేసే ప్రతి సినిమాలోనూ ఐటం సాంగ్ వచ్చేసింది. కానీ ఆ తర్వాత నాకు అర్థమైంది. ఐటమ్ సాంగ్ ఉంటే సినిమాను ఇంత దూరం తీసుకెళ్తుందా? ఇంత వైబ్ వస్తుందా? అనే మూడ్‌లోకి వచ్చేశాను. కానీ దిల్ రాజు ఏమో ఒక్క ఐటెం సాంగ్ కూడా లేకుండా కళాత్మకంగా సినిమాలు చేస్తున్నారు' అని దర్శకుడు సుకుమార్ అన్నారు. 20 ఏళ్ల క్రితం రూ.4 కోట్లతో తెరకెక్కించిన 'ఆర్య' సినిమా అప్పట్లో మంచి హిట్ అయ్యింది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ 20 ఏళ్ల వేడుకలను హైదరాబాద్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈవెంట్‌లో డైరెక్టర్ సుకుమార్ పైన పేర్కొన్న కామెంట్స్ చేశారు. వీరిద్దరి కాంబినేషన్‌లో పుష్ప–2 సిద్ధమవుతున్న విషయం తెలిసిందే!

దేవయాని శర్మ ఫోన్ హ్యాక్



'సేవ్ ద టైగర్స్', 'సైతాన్' సిరీస్‌లతో తెలుగులో గుర్తింపు తెచ్చుకున్న దేవయాని శర్మ ఫోన్ హ్యాక్ అయినట్లుగా పేర్కొన్నారు. 'కొన్నిరోజుల క్రితం నా ఫోన్ హ్యాక్ అయ్యింది. నా వ్యక్తిగత సమాచారం అంతా వాళ్ల దగ్గరే ఉంది. అయితే ఇది ఏ ఉద్దేశంతో చేస్తున్నారో నాకైతే తెలీదు. కానీ ఈ విషయాన్ని ఇప్పుడు చెబుతున్నాను. అలానే నా వాట్సాప్ కూడా హ్యాక్ అయింది. ఎందుకంటే ఫోన్‌లో మార్పులు కనిపిస్తున్నాయి. ఒకవేళ నా నంబర్ నుంచి ఎవరికైనా ఎలాంటి మెసేజులు వచ్చినా స్పందించొద్దు. ఇప్పటికే దీనివల్ల మానసికంగా చాలా ఇబ్బంది పడుతున్నాను. ముంబయి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాను. ఇదేదే నా పరువు తీసి, చెడుగా ప్రొజెక్ట్ చేసే ఉద్దేశంతో చేస్తున్నారని అనిపిస్తుంది." అని దేవయాని తన ఇన్‌స్టా స్టోరీలో రాశారు.

సన్‌రైజర్స్ ఘన విజయం

- లక్నోపై10 వికెట్ల తేడాతో గెలుపు
- బౌలింగ్‌లో భువనేశ్వర్, బ్యాటింగ్‌లో హెడ్, అభిషేక్ మెరుపులు

హైదరాబాద్: ఉప్పల్ స్టేడియంలో లక్నోతో జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఘన విజయం సాధించింది. తొలుత భువనేశ్వర్ కుమార్(2/12)కి తోడు వ్యాషక్, షాబాజ్ కూడా కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో లక్నో జట్టు నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 4 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. ఆ లక్ష్యాన్ని సన్‌రైజర్స్ వికెట్లేమీ కోల్పోకుండా 9.4ఓవర్లలోనే ఛేదించింది. అభిషేక్ శర్మ(75; 28బంతుల్లో 8ఫోర్లు, 6సిక్సర్లు), హెడ్(89; 30బంతుల్లో 8ఫోర్లు, 8సిక్సర్లు) వికెట్ పడకుండా ముగించారు.

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్‌జెయింట్స్‌ను సన్‌రైజర్స్ ఆరంభం నుంచి కట్టడి చేసింది. లక్నో జట్టు మూడో ఓవర్‌లోనే క్వింటన్ డికాక్ (2) వికెట్‌ను కోల్పోయింది. ఐదో ఓవర్‌లో రెండో బంతికి స్టాయినిస్ (3).. సన్వీర్ సింగ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. హైదరాబాద్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో వికెట్లను కాపాడుకునే క్రమంలో లఖ్‌నవూ బ్యాటర్లు కేఎల్ రాహుల్(29), కృనాల్ పాండ్యా(24) వికెట్లు కాపాడుకునే పనిలో పడి పరుగులు రాబట్టడంలో వెనుకబడ్డారు. దీంతో లక్నో జట్టు పవర్‌ప్లే 6ఓవర్లు ముగిసేసరికి 27 పరుగులే చేసింది. పదో ఓవర్‌లో కెఎల్ రాహుల్ రూపంలో లక్నో మూడో వికెట్ కోల్పోయింది. కమిన్స్ వేసిన ఈ ఓవర్‌లో చివరి బంతికి భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించిన కేఎల్ రాహుల్.. నటరాజన్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే కృనాల్ పాండ్యా కూడా ఔటయ్యాడు. 12వ ఓవర్‌లో కృనాల్ పాండ్యా రనౌటై పెవిలియన్‌కు చేరాడు. టాపార్డర్ విఫలమైన వేళ క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్(48), బదోని (55) లక్నోను ఆదుకున్నారు. వీరిద్దరూ చివర్లో ఆదుకోవడంతో లక్నో జట్టు గౌరవప్రద స్కోర్ చేయగల్గింది. దీంతో నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 4వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ బౌలర్లు భువనేశ్వర్‌కు రెండు, కమిన్స్‌కు ఒక వికెట్ లభించింది. కమిన్స్, నటరాజన్ ధారాళంగా పరుగులు సమర్పించు కున్నారు. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సన్‌రైజర్స్ ఓపెనర్లు ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. ఓ వైపు అభిషేక్ శర్మ, మరోవైపు ట్రివిస్ హెడ్ కలిసి విధ్వంస ఇన్నింగ్స్ ఆడారు. వీరిద్దరూ కలిసి కేవలం 58బంతుల్లోనే 167పరుగులు చేశారు.

స్కోర్‌బోర్డు(సంక్షిప్తంగా)

లక్నో : 165/4(20ఓవర్లలో
బదోని 55నాటౌట్; భువనేశ్వర్ 2/12)
సన్‌రైజర్స్ : 167/0(9.4ఓవర్లలో)
(అభిషేక్ 75నాటౌట్; హెడ్ 89నాటౌట్)

ఫ్రాన్స్‌కు చేరిన ఒలింపిక్ జ్యోతి

పారిస్: ఒలింపిక్ జ్యోతి టార్చ్ ఆతిథ్య దేశం ఫ్రాన్స్‌కు చేరింది. గ్రీస్ నుంచి ఒలింపిక్ టార్చ్‌ను త్రీ–మాస్ట్ ఓడ ద్వారా ఫ్రాన్స్‌లోని దక్షిణ సముద్ర తీర ప్రాంతం మార్సెయిల్‌కు చేరింది. ఏప్రిల్ 16న గ్రీస్‌లోని ప్రాచీన ఒలింపియాలో 2024 ఒలింపిక్స్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన విషయం తెలిసిందే. సముద్ర మార్గం గుండా ఏథెన్స్‌ను దాటి మార్సెయిల్‌కి చేరుకుంది. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, అభిమానుల కోలాహలం మధ్య ఫ్రాన్స్‌లోని మార్సెయిల్‌కు బుధవారం సాయంత్రం చేరింది. బెలిమ్ అనే ఓడ ద్వారా రిలేను ఫ్రాన్స్‌కు తీసుకొచ్చారు. ఒలింపిక్ జ్యోతిని అథ్లెట్లు మార్సెయిల్‌లో ప్రదర్శనగా తీసుకెళ్లారు. జులై 14వరకు ఫ్రాన్స్‌లోని వివిధ నగరాల్లో తిరిగి జులై 14న ఆతిథ్య పారిస్ నగరాని చేరి 26న పారిస్ జరిగే ప్రాంతానికి చేరుకోనుంది.

సిద్ధార్థ్ కౌల్‌కు పిలుపు

కౌంటీ ఛాంపియన్‌షిప్

లండన్: భారత పేసర్ సిద్ధార్ధ్ కౌల్ జాక్‌పాట్ కొట్టాడు. కౌంటీల్లో ఆడేందుకు సిద్ధార్ధ్ కౌల్‌కు బుధవారం పిలుపు వచ్చింది. ఆస్ట్రేలియాకు చెందిన క్రిస్ ట్రెమైన్ స్థానంలో నార్తాంప్టన్‌షైర్ తరపున సిద్ధార్ధ్ ఇంగ్లండ్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడనున్నాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో ఆ జట్టు చివరి మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. దీంతో పంజాబ్‌కు చెందిన సిద్ధార్ధ్ మే 10న గ్లాసెస్టర్‌షైర్‌తో జరిగే మ్యాచ్ నుంచి నార్తాంప్టన్‌షైర్‌కు అందుబాటులో ఉండనున్నాడు. 33ఏళ్ల సిద్ధార్ధ్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 284వికెట్లు తీయగా.. ఇందులో 16సార్లు ఐదు వికెట్లకు పైబడి సాధించాడు. దీంతో అతడు ఆఘమేఘాల మీద ఇంగ్లండ్‌కు పయనమై వెళ్లిపోయాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నార్తాంప్టన్‌షైర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నట్లు, ప్రతి గేమ్‌లోనూ గెలుపు శాయశక్తులా ప్రయత్నిస్తానని తెలిపాడు.

ఐపిఎల్‌లో నేడు

పంజాబ్ కింగ్స్ × రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
వేదిక: ధర్మశాల; రా.7.30 గంటలకు

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68

వైసిపి, టిడిపి దొందూ.. దొందే..!

• వాటి విధానాల్లో ఎలాంటి మార్పులూ లేవు • సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

మీడియాతో మాట్లాడుతున్న బివి రాఘవులు, పక్కన రమాదేవి, మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఎన్నికల్లో పోటీ చేస్తున్న వైసిపి, టిడిపి దొందూ..దొందేనని, వాటి విధానాల్లో ఎలాంటి మార్పులూ లేవని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. నెల్లూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. దేశంలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయని, ఈ ఎన్నికల్లో మూడు పక్షాలు పోటీలో ఉన్నాయని, రాష్ట్రంలో ఓ వైపు అధికార వైసిపి, ప్రతిపక్ష పార్టీ టిడిపి, బిజెపి, జనసేన మరోవైపు, ఇండియా వేదిక భాగస్వాములైన కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ ఇతర పార్టీలు ఓ వైపున పోటీ చేస్తున్నాయన్నారు. రాజకీయంగా, సిద్ధాంత, విధాన పరంగా చూసినప్పుడు రాష్ట్రంలో మూడు శిబిరాలు కాదని, రెండు శిబిరాలు మాత్రమే పోటీలో ఉన్నాయని తాము భావిస్తున్నామని చెప్పారు. వైసిపి, బిజెపి, టిడిపి, జనసేన పార్టీల్లో విధాన, సిద్ధాంత పరమైన విభేదాలు ఏమీ లేవని విమర్శించారు. వారి మధ్య వ్యక్తిగత దూషణలు, అధికార కోసం పోటీ తప్ప విధానపరమైనవి ఏమీ లేవన్నారు. తన అవినీతి నుంచి బయటపడడానికే మోడీతో జగన్ రహస్య ఒప్పందం చేసుకున్నారని ఇటీవల చంద్రబాబు వ్యాఖ్యానించారని, ఐదేళ్లపాటు జగన్ అవినీతిని రక్షించిన మోడీతో చంద్రబాబు ఎందుకు పొత్తు పెట్టుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. తమను తాము రక్షించుకునేందుకు మోడీతో జగన్, చంద్రబాబు జత కట్టారని విమర్శించారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని కేంద్రం తీసుకొచ్చినప్పుడు ఇద్దరు నేతలు మద్దతు తెలిపారని, ఇప్పుడు ఇద్దరూ అమలు జరపబోమని ఇప్పుడు మోసపూరిత మాటలు చెబుతున్నారని వివరించారు. ఈ చట్టాన్ని పూర్తిగా వ్యతిరేకించింది ఇండియా వేదిక పార్టీలేనని గుర్తు చేశారు. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు పెట్టాలని మోడీ చెప్పారని, ఇందుకు జగన్ అంగీకరించారని, ఈ అంశంపై చంద్రబాబునాయుడు గుంభనంగా ఉన్నారని విమర్శించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అని చెబుతున్నారని, దీనిని దేశవ్యాపితంగా అమలు చేయాలని మోడీ చెబుతున్నారని, దీనికి వారు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇండియా వేదిక వల్లే దేశానికి, రాష్ట్రానికి న్యాయం జరుగుతుందన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కె. రాజు, నెల్లూరు నగర అసెంబ్లీ అభ్యర్థి మూలం రమేష్‌ను గెలిపించాలని కోరారు. వీరు చట్టసభలకు వెళ్తే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, నెల్లూరు నగర సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇద్దరు రైతుల మృతి

ప్రజాశక్తి-పుట్లూరు, కళ్యాణదుర్గం

తాము సాగు చేసిన పంటలను దక్కించుకునేందుకు నీరుపెట్టేందుకు పొలం వద్దకు వెళ్లిన రైతులు విద్యుదాఘాతంతో మరణించారు. అనంతపురం జిల్లాలో వేర్వేరు చోట్ల ఈ ఘటనలు చోటు చేసుకున్నాయి. తోటి రైతుల కథనం ప్రకారం.. పుట్లూరు మండలం యల్లనూరు మండలం గడ్డవారిపల్లి గ్రామానికి చెందిన రైతు గోపాల్ రెడ్డి (56) బుధవారం ఉదయం తన పంటకు నీరు పెట్టేందుకు వెళ్లారు. మోటార్‌కు విద్యుత్ వైర్లను తగిలిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మరణించారు. సమీప రైతులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కళ్యాణదుర్గం మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన మనోహర్ (32) టమోటా పంటకు నీరు పెట్టేందుకు తన పొలానికి వెళ్లారు. ఈ సమయంలో మోటార్ వద్ద ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మరణించారు.

గోపాల్ రెడ్డి మృతదేహం వద్ద గుమిగూడిన స్థానికులు

గాజు గ్లాసు గుర్తుపై టిడిపి పిటిషన్ వాపస్

ప్రజాశక్తి-అమరావతి

గాజు గ్లాసు గుర్తు జనసేన పార్టీకే కేటాయించాలంటూ టిడిపి.. హైకోర్టులో దాఖలు చేసిన వ్యాజ్యాన్ని వెనక్కి తీసుకుంది. టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా చట్టసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నందున రాష్ట్రంలోని అన్నీ అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల్లో గాజు గ్లాసు గుర్తును జనసేన పార్టీకే కేటాయించాలంటూ టిడిపి దాఖలు చేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకుంది. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ మొదలైనందున మార్పులు చేసేందుకు రాజ్యాంగం అనుమతించదని కేంద్ర ఎన్నికల సంఘం హైకోర్టుకు నివేదిక ఇచ్చింది. ఈ నేపథ్యంలో టిడిపి దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం వాపస్ తీసుకుంది. పిటిషన్ ఉపసంహరణకు హైకోర్టు అనుమతినిచ్చింది. ఈ మేరకు జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆసరా, ఇబిసి నేస్తం నిధుల నిలుపుదలపై వ్యాజ్యాలు

• ఇసి వివరణ కోసం విచారణ నేటికి వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

వైఎస్ఆర్ ఆసరా 4వ విడత డబ్బులు విడుదలకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతినివ్వకపోవడాన్ని గుంటూరు వాసులు కె వెంకట దుర్గాదేవి, జె రత్నకుమారి హైకోర్టులో సవాల్ చేశారు. వైఎస్ఆర్ ఇబిసి నేస్తం మూడో విడత నిధులు విడుదలకు ఇసి అనుమతినివ్వకపోవడాన్ని సవాల్ చేస్తూ గుంటూరు జిల్లా, ఫిరంగిపురానికి చెందిన డి శివపార్వతి మరో పిటిషన్ వేశారు. వీటిని జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ బుధవారం అత్యవసరంగా (లంచ్‌మోషన్ రూపంలో) విచారణ చేపట్టారు. ఇబిసి నేస్తం, వైఎస్ఆర్ ఆసరా పథకాల కింద లబ్ధిదారులకు నిధుల పంపిణీ ఆవశ్యకతను తెలియజేస్తూ రాష్ట్రం ఇచ్చే వినతిపత్రంపై ఇసి తీసుకునే నిర్ణయాన్ని ప్రొసీడింగ్స్ రూపంలో తమకు నివేదించాలని ఇసిని ఆదేశించారు. విచారణను గురువారానికి వాయిదా వేశారు. ఇదే తరహాలో చేయూత, విద్యాదీవెన నిధుల పంపిణీ నిలిపివేతపై దాఖలైన పిటిషన్లతో ఈ రెండు పిటిషన్లను జత చేయాలని హైకోర్టు రిజిస్ట్రీకి ఉత్తర్వులు జారీ చేశారు.

వైఎస్ఆర్ ఆసరా కింద గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక బృందాలు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని పిటిషనర్ల తరపున న్యాయవాది చెప్పారు. 7.98 లక్షల స్వయం సహాయక బృందాలకు చెందిన 78.94 లక్షల మంది గత నాలుగేళ్లలో రూ.25,570 కోట్ల మేర లబ్ధి పొందారని, 3 విడతల కింద రూ.4,551 కోట్లు పంపిణీ జరిగిందని, 4వ విడత కింద రూ.1,843 కోట్లు పంపిణీ కావాల్సి వుందని వివరించారు. ఇసి అనుమతి నిరాకరణ అన్యాయమన్నారు. గవర్నమెంట్ స్పెషల్ ప్లీడర్ చింతల సుమన్ ప్రతివాదన చేస్తూ, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ ఇబిసి నేస్తం పథకాలు పాతవేనని, అయినప్పటికీ ఇసి నిరాకరించిందని చెప్పారు. ఇసి వివరణ కోసం విచారణ గురువారానికి వాయిదా పడింది.

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం సింగనవలసలో ఉపాధి కార్మికులతో మాట్లాడుతున్న ఎస్.పుణ్యవతి

కర్నూలు జిల్లా కల్లూరులో ప్రచారం నిర్వహిస్తున్న డి.గౌస్‌దేశాయ్

ప్రశ్నించే గొంతుకలను ఎన్నుకోండి

ఊరూరా సిపిఎం ప్రచారం

ప్రజాశక్తి - యంత్రాంగం

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, పాలకపక్షాలను ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక అయిన ఉద్యమ నేతలను చట్ట సభలకు ఎన్నుకోవాలని కోరుతూ సిపిఎం నేతలు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిజెపి, టిడిపి, వైసిపి పార్టీల విధానాలను ప్రజల్లో ఎండగట్టారు.

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ, భామిని మండలాల్లో అరకు ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్సకు మద్దతుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి ప్రచారం నిర్వహించారు. సింగనవలసలో ఉపాధి కార్మికులతో మాట్లాడారు. బిజెపి అవలంభిస్తోన్న విధానాలతో వ్యవసాయ, పారిశ్రామిక రంగం, చిల్లర వర్తకం పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తోందన్నారు. రాష్ట్రానికి గుండెకాయలాంటి విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మకానికి పెట్టిందన్నారు. బిజెపిని, దాని పొత్తు, తొత్తు పార్టీలను ఓడించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవాలని, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గిరిజనుల అభివృద్ధికి, గిరిజన హక్కుల రక్షణకు, అటవీ భూముల రక్షణకు సిపిఎం కృషి చేస్తోందన్నారు. అరకు ఎంపి అభ్యర్థి అప్పలనర్సను గెలిపించాలని కోరారు. కురుపాం, కొమరాడ మండలాల్లో కురుపాం అభ్యర్థి మండంగి రమణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కర్నూలు జిల్లా కల్లూరు అర్బన్ ముజఫర్ నగర్‌లో పాణ్యం అభ్యర్థి డి గౌస్‌దేశాయ్ చేపట్టిన ఎన్నికల ప్రచారంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ పాల్గొన్నారు. వారి ప్రచారానికి ప్రజానీకం నుంచి మంచి ఆదరణ లభించింది. స్థానికులు తమ సమస్యలను నాయకుల వద్ద ప్రస్తావించారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ ఈ కాలనీ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు తాగునీరు, డ్రెయినేజీ వంటి సమస్యలు పరిష్కరించ లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి, నియోజవర్గ అభివృద్ధికి సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

విజయవాడలోని 58, 59, 60, 61, 62, 63, 64 డివిజన్లలో సిపిఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు, కాంగ్రెస్ విజయవాడ ఎంపి అభ్యర్థి వల్లూరు భార్గవ్ విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో మోడీ పెత్తనాన్ని ఎదుర్కోవాలంటే కమ్యూనిస్టులను, కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. నిత్యం ఘర్షణలతో రెచ్చగొడుతున్న వెలంపల్లి, బోండాలకు బుద్ధి చెప్పాలని కోరారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, రాజధాని అమరావతి నిర్మాణం, విశాఖ ఉక్కు తదితర అంశాలపై సమాధానం చెప్పలేక ప్రధాని మోడీ అయోధ్య రామాలయం అంశాన్ని ముందుకు తేవడం శోచనీయమన్నారు. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవాలని మోడీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని సత్యనారాయణ పురం, జాకీర్ హుస్సేన్ నగర్ తదితర ప్రాంతాల్లో అభ్యర్థి మూలం రమేష్ ఎన్నికల ప్రచారంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవినీతిలో కూరుకుపోయాయని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని తెలిపారు. అటువంటి పార్టీకి వైసిపి, టిడిపి, జనసేన మద్దతు ఇవ్వడం దారుణమని అన్నారు. రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చేసిన ఈ పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదన్నారు.

గుంటూరు జిల్లా మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ పరిధిలోని కుంచనపల్లిలో మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్న శివశంకరరావు ప్రచారం నిర్వహిస్తూ.. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాల సమస్యలపై, రైతాంగ, కార్మిక సమస్యలపై నిరంతరం వామపక్ష పార్టీలు పోరాడుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి తనను గెలిపించాలని కోరారు.

విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గ పరిధిలోని అగనంపూడి పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు ప్రచారం చేశారు. తాను గెలిస్తే స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు, అగనంపూడి టోల్‌గేట్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో రంపచోడవరం అభ్యర్థి లోతా రామారావు ప్రచారం చేశారు. రామారావు, అప్పలనర్సను గెలిపించాలని కోరుతూ దేవీపట్నం, వి.ఆర్.పురం, వై.రామవరం మండలాల్లో సిపిఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. చింతూరు మండల కేంద్రంలోని సంత మార్కెట్‌లో కరపత్రాలు పంపిణీ చేశారు. చిడుమూరు గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అరకు ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్సకు మద్దతుగా డుంబ్రిగుడ, ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల్లో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.

మోడీకి ఎపిలో అడుగుపెట్టే అర్హత లేదు

• రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి
• ప్రధానికి రేడియో బహుమతి ఇస్తా : షర్మిల

ప్రజాశక్తి-కడప

ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హతే లేదని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల అన్నారు. వైఎస్ఆర్ జిల్లా డిసిసి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మొదటగా రాష్ట్ర ప్రజలకు మోడీ క్షమాపణ చెప్పాలన్నారు. 'మీరు ఎన్నికల ప్రచారం కోసం కాకుండా అభివృద్ధి కోసం ఒక్కనాడైనా వచ్చారా' అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడుతానని రాత పూర్వక అఫిడవిట్ రాసి ఇచ్చిన తర్వాతే రాష్ట్రంలో అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎపి ప్రజలను మోడీ మనుషులుగా చూడటం లేదని, ఓటు వేసే యంత్రాలుగా చూస్తున్నారని విమర్శించారు. పదేళ్లలో ఒక్క హామీ అయినా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచారని చెప్పారు. ఆయన వన్నీ దిగజారుడు రాజకీయాలేనని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో టిడిపితో బహిరంగ పొత్తు, జగన్‌మోహన్‌రెడ్డితో అక్రమ పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. మొదటి ఐదేళ్లు చంద్రబాబుతో, తర్వాత ఐదేళ్లు దత్తపుత్రుడు జగన్‌తో పొత్తు పెట్టుకున్నారని పేర్కొన్నారు. బిజెపికి అన్ని బిల్లుల్లో జగన్ సహాయం చేశారని, రాష్ట్రాన్ని మోడీకి తాకట్టు పెట్టారని విమర్శించారు. రిలయన్స్‌కి పదవులు ఇచ్చారని, గంగవరం పోర్టు అదానీకి అప్పగించారని పేర్కొన్నారు. 'రాష్ట్ర ప్రజల మన్‌కి బాత్ వినండి, మా ప్రజల పక్షాన మీకు ఛార్జ్‌షీట్ పంపుతున్నాం. పదేళ్లు మీరు చేసిన మోసానికి పది ప్రశ్నలు పంపుతున్నాము' అని పేర్కొన్నారు. ముందు వాటికి సమాధానం చెప్పిన తరువాతే ఆంధ్రాలో అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. తిరుపతి వేదికగా ఎపికి పదేళ్ల హోదా ఇస్తామని మోడీ చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి పదేళ్లు దాటినా ప్రత్యేక హోదా లేదని, విభజన హామీలు ఒక్కటైనా నెరవేర్చలేదని షర్మిల వివరించారు.

మోడీకి రేడియో బహుమతిగా పంపుతున్నానని చెబుతున్న వైఎస్ షర్మిల

మోడీకి షర్మిల పది ప్రశ్నలు

- నాడు పార్లమెంటు సాక్షిగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా అని, ఎపికి హోదా ఎందుకు ఇవ్వలేదు.
- జగన్ రివర్స్ టెండరింగును అడ్డుకోకుండా, పోలవరం ప్రాజెక్టు వినాశనానికి ఎత్తు తగ్గించే కుట్రలు ఎందుకు చేస్తున్నారు.
- మీ చేతులమీదుగా భూమిపూజ జరిపించుకున్న అమరావతి రాజధాని పదేళ్ల తర్వాత కూడా ఎందుకు పూర్తి కాలేదు.
- పోరాటాలు, ప్రాణార్పణ ద్వారా సాకారమైన విశాఖ ఉక్కును అమ్మేందుకు చూడడం ఎంత వరకూ సమంజసం.
- కడప స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ వంటివి ఎందుకు తుంగలోతొక్కి, రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేశారు.
- ఢిల్లీలో కేజ్రీవాల్‌ను అరెస్టు చేయించిన మీరు మద్యం సిండికేటు నడుపుతూ, కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్న జగన్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదు.
- రాష్ట్రంలో దళితులపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నా, మీ కమిషన్లకు ఫిర్యాదులు చేస్తున్నా, రాష్ట్ర సర్కారును ప్రశ్నించలేదు, చర్యలకు ఉపక్రమించలేదు ఎందుకని?
- ఇసుక, మద్యం, ఖనిజాలు, అక్రమ కాంట్రాక్టులు, దొంగదారిలో రాష్ట్రం చేస్తున్న అప్పులు, కేంద్ర ఇచ్చే నిధుల మళ్లింపు, ఇలా ఎటు చూసినా రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతున్నా, కేంద్రం ఎటువంటి చర్యలు ఎందుకు తీసుకోలేదు?
- కర్నూలులో అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి వచ్చిన సిబిఐ శాంతిభద్రతల సమస్యంటూ బెదిరి వెనుతిరిగింది. ఈ విషయంలో మీ సర్కారు మిన్నకుండి కూర్చోవడం యావత్ దేశానికే అవమానం
- దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామనే హామీని నెరవేర్చకుండా దేశ యువతను, నిరుద్యోగులను ఘోరంగా ఎందుకు మోసం చేశారు ?

కుటుంబాల పొదుపులో కుదుపు

• మూడేళ్లలో రూ.9 లక్షల కోట్లు పతనం
• 2022-23లో ఐదేళ్ల కనిష్టానికి పతనం
• పెరిగిన అప్పుల భారం

న్యూఢిల్లీ : దేశంలో అధిక ధరలతో కుటుంబాల పొదుపు కుంటుపడింది. పైగా అప్పుల భారం పెరిగింది. కేవలం మూడేళ్లలోనే ప్రజల నికర పొదుపులో ఏకంగా రూ.9 లక్షల కోట్లు పతనమయ్యింది. 2020-21లో దేశంలోని కుటుంబాల పొదుపు రూ.23.29 లక్షల కోట్లుగా నమోదయ్యింది. ఇది 2021-22లో రూ.17.12 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. 2022-23లో ఏకంగా రూ.14.16 లక్షల కోట్లకు క్షీణించింది. దీంతో గడిచిన మూడేళ్లలో పొదుపు పెరగక పోగా.. ఏకంగా నికరంగా రూ.9లక్షల కోట్లు పతనమయ్యింది. ఐదేళ్ల కనిష్టానికి పొదుపు సామర్థ్యం పడిపోయినట్లు కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన జాతీయ పద్దు గణాంకాలు-2024 వివరాలు స్పష్టం చేస్తున్నాయి.



రుణ భారం రెట్టింపు..

2020-21తో పోల్చితే 2022-23లో కుటుంబాల రుణ భారం కూడా రెట్టింపు అయ్యింది. 2020-21లో రూ.6.05 లక్షల కోట్లుగా ఉండగా.. 2021-22లో రూ.7.69 లక్షల కోట్లకు, 2022-23లో రూ.11.88 లక్షల కోట్లకు ఎగిసింది. ఆర్థిక సంస్థలు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల ద్వారా తీసుకున్న రుణాలు కూడా పెరిగాయి. ఈ అప్పులు 2020-21లో రూ.93,723 కోట్లుగా ఉండగా.. 2021-22లో మాత్రం రూ.1.92 లక్షల కోట్లుగా.. 2022-23లో ఏకంగా రూ.3.33 లక్షల కోట్లను చేరాయి. ఎంఎఫ్‌ల్లో మాత్రం కొంత పొదుపు పెరిగింది. 2022-23లో మ్యూచువల్ ఫండ్స్‌ల్లో కుటుంబాల పెట్టుబడులు రూ.1.79 లక్షల కోట్లుగా, 2021-22లో రూ.1.6 లక్షల కోట్లుగా, 2020-21లో రూ.64,084 కోట్లుగా ఉన్నాయి. అలాగే షేర్లలో, డిబెంచర్లలో పెట్టుబడులు 2022-23లో రూ.2.06 లక్షల కోట్లుగా, 2020-21లో రూ.1.07 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. స్థూలంగా 2020-21 నుంచి దేశంలోని కుటుంబాల పొదుపు తగ్గి, రుణ భారం పెరిగింది. దేశ ఆర్థిక వ్యవస్థ ఏడు, ఎనిమిది శాతంతో పరుగులు పెడుతోందని మోడీ సర్కార్ చేస్తున్న ప్రచారానికి.. వాస్తవ కుటుంబాల పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. దేశంలో సాధారణ కుటుంబాల ఆదాయాలు, పొదుపు పడిపోవడం, అప్పులు పెరగ్గా.. మరోవైపు కార్పొరేట్ల ఆదాయాలు దండిగా పెరిగాయి. మోడీ సర్కార్ హయంలో అధిక ధరలు ప్రజల పొదుపు సామర్థ్యాలను దెబ్బతీస్తున్నాయి. వ్యయాలు పెరగడంతో కుటుంబాలు ఆర్థికంగా బక్కచిక్కుతున్నాయని స్పష్టమవుతోంది.

ప్రశాంతంగా ఎపి ఇసెట్

• 96.30 శాతం హాజరు
• 10న ప్రాథమిక కీ విడుదల

ప్రజాశక్తి-అనంతపురం

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి, అనంతపురం జెఎన్‌టియు సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఎపి ఇసెట్-2024 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆంధ్రప్రదేశ్‌లో 93, హైదరాబాద్‌లో రెండు కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా పరీక్షలు నిర్వహించారు. 37,767 మంది దరఖాస్తు చేసుకోగా 36,369 మంది పరీక్షకు హాజరయ్యారు. ఎపిలో 96.42 శాతం, హైదరాబాద్‌లో 93.32 శాతం హాజరు నమోదయ్యింది. అందరి సహకారంతో రాష్ట్ర ఇసెట్ పరీక్షను విజయవంతంగా నిర్వహించామని ఎపి ఇసెట్ కన్వీనర్ పిఆర్ భానుమూర్తి తెలిపారు. 10వ తేదీన ఎపి.ఇసెట్ వెబ్‌సైట్‌లో ప్రాథమిక 'కీ'ని అందుబాటులో ఉంచుతామన్నారు. 'కీ'లో ఏమైనా తప్పులుంటే 12వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు విద్యార్థులు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ పరీక్షా కేంద్రాన్ని జెఎన్‌టియు ఉపకులపతి జివిఆర్ శ్రీనివాసరావు, ఇసెట్ కన్వీనర్ పిఆర్ భానుమూర్తి తనిఖీ చేశారు.

మూడో రోజూ పేటియం షేర్ల పతనం

ముంబయి : వరుసగా మూడో రోజూ పేటియం షేర్లు ఆల్‌టైం కనిష్ట స్థాయిని తాకాయి. బుధవారం బిఎస్ఇలో పేటియం షేర్ 5 శాతం పతనమై రూ.317.15 వద్ద ముగిసింది. దీంతో మధ్యాహ్నం పేటియం షేర్‌ను ఫ్రీజ్ చేశారు. పేటియం ప్రెసిడెంట్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ భావిష్ గుప్తా రాజీనామా చేయడంతో వరుసగా మూడో రోజూ పేటియం షేర్ లోయర్ సర్క్యూట్‌ను తాకింది. పేటియం పేమెంట్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ చర్యలకు దిగినప్పటి నుంచి ఆ కంపెనీ షేరు తీవ్ర పతనాన్ని చవి చూస్తోంది.

సింక్రోనీ కంట్రీ హెడ్‌గా రచన బహదూర్

హైదరాబాద్ : ఫైనాన్సియల్ సేవల సంస్థ సింక్రోనీ తన నూతన సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కంట్రీ హెడ్ ఇండియాగా రచనా బహదూర్‌ను నియమించినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఫైనాన్షియల్ సర్వీసెస్, బ్యాంకింగ్ పరిశ్రమలో 30 ఏళ్ళకు పైగా స్ఫూర్తిదాయక కెరీర్‌తో, సింక్రోనీలో తన కొత్త భాధ్యతలకు అనుభవాన్ని, నాయకత్వాన్ని రచన తీసుకు రానున్నారని ఆ సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది. రచన బహదూర్ గోల్డ్‌మన్ సాక్స్, జెపి మోర్గాన్ చేజ్, మోర్గాన్ స్టాన్లీతో సహా ప్రపంచంలోని కొన్ని ప్రముఖ ఆర్థిక సంస్థలలో ముఖ్యమైన పదవులను నిర్వహించారు.

నేటి నుంచి ఎనర్జీ మిషన్ పబ్లిక్ ఇష్యూ

అహ్మదాబాద్ : ఎనర్జీ మిషన్ మెషినరీస్ (ఇండియా) లిమిటెడ్ రూ.41.15 కోట్ల నిధులు సమీకరించాలని నిర్దేశించుకుంది. ఇందుకోసం మే 9నుంచి పబ్లిక్ ఇష్యూను తెరుస్తున్నట్లు తెలిపింది. ఈ ఇష్యూ 13తో ముగియనుందని పేర్కొంది. ఈ నిధులను గుజరాత్‌లోని సనంద్‌లో ప్రస్తుతం ఉన్న తయారీ యూనిట్‌లో సివిల్ కన్‌స్ట్రక్షన్ పనులు, కొత్త ప్లాంట్ అండ్ మెషినరీలతో సహా కంపెనీ విస్తరణ ప్రణాళికలకు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. ఇష్యూ ధరల శ్రేణీ రూ.131 నుంచి రూ.138గా నిర్ణయించింది. ఇందుకోసం రూ.10 ముఖ విలువ కలిగిన 29.82 లక్షల ఈక్విటీ షేర్లను జారీ చేయనుంది.

భారత్‌లో మూడు సంపన్న నగరాలు

న్యూయార్క్ : ప్రపంచంలో అత్యంత సంపన్నుల నగరాల్లో మూడు భారతీయ సిటీలకు చోటు దక్కింది. ప్రపంచవ్యాప్తంగా వివిధ నగరాల్లోని కోటీశ్వరుల సంఖ్యతో పాటు సంపద విలువపై ప్రముఖ ఇమ్మిగ్రేషన్ కన్సల్టెన్సీ హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ తాజా రిపోర్ట్‌లో ఢిల్లీ, ముంబయి, బెంగళూరు నగరాలు చోటు సంపాదించుకున్నాయి. ప్రపంచంలో అపరకుబేరులుంటున్న ప్రముఖ 50 నగరాల పేర్లను విడుదల చేసింది. ఈ జాబితాలో అమెరికాకు చెందిన 11 నగరాలున్నాయి. గత పదేళ్లతో కోటీశ్వరుల సంఖ్య 48 శాతం పెరిగింది. న్యూయార్క్ నగరంలోని ప్రతి 24 మందిలో ఒకరు కోటీశ్వరులున్నారు. ముంబయిలో 58,800 మంది, ఢిల్లీలో 30,700 మంది కోటీశ్వర్లున్నారు.

పల్నాడులో బాంబుల కలకలం

• ఐదేళ్ల కిందట గ్రామాన్ని వదిలిన వారింట్లో బాంబులు

ప్రజాశక్తి - దుర్గి (పల్నాడు జిల్లా)

పల్నాడు జిల్లా దుర్గి మండలంలో బుధవారం బాంబుల కలకలం రేగింది. మండలంలోని జంగమహేశ్వరపాడులోని ఓ ఇంట్లో నాటు బాంబులు, కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాజకీయ ఘర్షణల నేపథ్యంలో గ్రామాన్ని ఐదేళ్ల కిందట వీడి వెళ్లిన టిడిపికి చెందిన వారి ఇళ్లల్లో ఇవి దొరికాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత ఎన్నికలప్పుడు పోలింగ్ రోజున గ్రామంలో వివాదం తలెత్తింది. వైసిపి వారిపై టిడిపికి చెందినవాళ్లు రాళ్లు రువ్వారు. ఈ ఘటనపై కేసులూ నమోదయ్యాయి. పోలింగ్ ముగిసిన వెంటనే టిడిపికి చెందిన పలు కుటుంబాలు గ్రామాన్ని వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయాయి. ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు వచ్చిన జల్లయ్య రాజకీయ వివాదాల కారణంగా హత్యకు గురయ్యారు. దీంతో గ్రామాన్ని వీడిన వారెవ్వరూ తిరిగి రాలేదు. తాజాగా ఎన్నికల నేపథ్యంలో వారు గ్రామానికి రావడం కోసం రక్షణ కల్పించాలని కోర్టు ఆదేశించగా కొంతమంది పురుషులు రెండ్రోజుల కిందట పోలీసుల సంరక్షణలో గ్రామానికి చేరుకున్నారు. వీరందరూ కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారు. పోలింగ్ తేదీ నాటికి తమ కుటుంబాల్లోని మిగతావారినీ తీసుకొద్దామని అనుకున్నారు. ఈ క్రమంలో వీరిలో ఒకరైన గుమ్మా నాగరాజు ఇంట్లో బాంబులు ఉన్నాయనే సమాచారంతో పోలీసులు ఎస్ఐ కోటయ్య ఆధ్వర్యంలో బుధవారం తనిఖీ చేపట్టారు. 17 నాటు బాంబులు, పది ఇనుప రాడ్లు, మూడు పిడికత్తులు, మూడు పిడిలేని కత్తులు, ఒక గొడ్డలిని స్వాధీనం చేసుకున్నారు. ఆ ఇంటికి చెందిన నాగరాజుతోపాటు ఇటీవలే గ్రామానికి వచ్చిన వారినీ విచారించారు. అయితే ఇవి తమ ఇళ్లల్లోకి ఎలా వచ్చాయో తమకు తెలీదని, ఆ ఇళ్లకు తాము వెళ్లనూ లేదని చెప్పారు. పోలీసుల సమక్షంలో గ్రామానికి రెండ్రోజుల కిందట వచ్చిన తామంతా ఒకచోటే ఉంటున్నామని చెప్పారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనా స్థలిని గురజాల డిఎస్‌పి పల్లంరాజు పరిశీలించారు.

మద్యం ఆదాయం జమకోసం.. ఆదివారం బ్యాంకులు తెరవండి

• ఎస్‌బిఐకి ఆర్థికశాఖ లేఖ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి-అమరావతి

రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీ సాయంత్రం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. 10, 11 తేదీల్లో కనీసం రు.200 కోట్ల మేర ఆదాయం సమకూరుతుందని ఆర్థికశాఖ అంచనా వేస్తోంది. ఈ నిధులను బ్యాంకులో జమచేసేందుకు 12వ తేదీ ఆదివారం అయినప్పటికీ బ్యాంకులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తెరిచి ఉంచాలని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)కు ఆర్థికశాఖ లేఖ రాసింది. ప్రధానంగా 29 ప్రాంతాల్లోని శాఖలను తప్పనిసరిగా తెరిచి ఉంచాలని ఆ లేఖలో పేర్కొంది. రాష్ట్రంలో ఉన్న 2,934 మద్యం దుకాణాల ద్వారా వచ్చే ఆదాయాన్ని బ్యాంకు ఖాతాల్లో జమచేయాల్సి ఉంటుందని, అందువల్లే 12వ తేదీన బ్యాంకులు తెరిచి ఉంచాలని ఆర్థికశాఖ కోరింది.

పాలస్తీనాకు సంఘీభావం తెలిపిన ప్రిన్సిపల్‌పై వేటు

- ముంబయి పాఠశాల యాజమాన్యం తీరుపై నిరసనలు

ముంబయి : ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని ఖండిస్తూ పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలియజేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన కథనానికి మద్దతు తెలిపారన్న కారణంతో ఒక ప్రిన్సిపల్‌ను విధుల నుంచి తొలగించారు. ముంబయిలోని సోమయ్య అనే పాఠశాల యాజమాన్యం ఇటీవల తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. కళాశాల నిబంధనలకు విరుద్ధంగా సోషల్ మీడియా కార్యకలాపాలు నిర్వహించిన కారణంగా ఆమెను విధుల నుంచి తొలగిస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింమది. అయితే పాలస్తీనాకు సంఘీభావం తెలిపినందునే ఆమెను తొలగించారని విమర్శలు వస్తున్నాయి. విధుల నుండి తొలగింపు నిర్ణయాన్ని పర్వీన్ షేక్ వ్యతిరేకించారు. తనను విధుల నుండి తొలగించినట్లు పాఠశాల యాజమాన్యం నుండి నోటీసులు రాకముందే సోషల్ మీడియాలో వార్త వైరల్ చేశారని, ఇది చాలా తీవ్రమైన తప్పిదమని, అన్యాయమని ఆమె పేర్కొన్నారు. తన వివరణ తీసుకోకుండా ఏకపక్షంగా జారీ చేసిన నోటీసులు సహజ న్యాయసూత్రాలకే విరుద్ధమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. 12 సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధికి కృషి చేశానని, అంకిత భావం, నిజాయితీతో కూడిన సహకారం అందించానన్నారు. ఈ చర్య రాజకీయ ప్రేరేపితమైనదిగా కనిపిస్తోందన్నారు. న్యాయవ్యవస్థ, భారత రాజ్యాంగంపై తనకు విశ్వాసం ఉందని, చట్టపరంగా ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తానని పర్వీన్ షేక్ పేర్కొన్నారు.

నేడు ఇసిని కలవనున్న 'ఇండియా' నేతలు

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో ప్రతీ దశ ముగిసిన తరువాత పూర్తి పోలింగ్ శాతాన్ని వేగంగా విడుదల చేయాలని డిమాండ్‌తో ఎన్నికల కమిషన్‌ను ఇండియా వేదిక నాయకులు గురువారం కలవనున్నారు. అలాగే, బిజెపి నాయకులు తన ఎన్నికల ప్రచారంలో 'మతపరమైన ప్రసంగాలు' చేయడంపై కూడా ఫిర్యాదు చేయనున్నారు. ఈ విషయాన్ని ఇండియా వేదికకు చెందిన పార్టీల నాయకులు బుధవారం తెలిపారు. గురువారం మధ్యాహ్నం తరువాత ఎన్నికల కమిషన్‌ను కలవనున్న నాయకులు మెమోరాండం సమర్పిస్తారని, తమ డిమాండ్లపై అధికారులతో చర్చిస్తారని వెల్లడించారు.కాగా, ఇప్పటికే జరిగిన రెండు దశల్లోనూ పోలింగ్ శాతం విడుదల్లో అసాధారణ జాప్యంపై ఎన్నికల కమిషన్‌కు సిపిఎం, కాంగ్రెస్, టిఎంసి పార్టీలు విడివిడిగా లేఖలు రాసాయి. అసాధారణ జాప్యంపై ఆందోళన వ్యక్తం చేశాయి.

భగభగల్లో ఏప్రిల్ రికార్డు

బ్రస్సెల్స్ : ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని యురోపియన్ యూనియన్ వాతావరణ మార్పుల పర్యవేక్షక సంస్థ తెలిపింది. 2023 జూన్ నుండి ప్రతి నెలా కూడా అంతకుముందు సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఈ భూ మండలంపై అత్యంత వేడిమిని నమోదు చేసిందని కొపెర్నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీస్ (సి3ఎస్) బుధవారం పేర్కొంది. పసిఫిక్ మహాసముద్రం వేడెక్కి, ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరగడానికి దారితీసే ఎల్‌నినో ప్రభావం కొంతమేరకు బలహీనంగా వున్నప్పటికీ అసాధారణమైన రీతిలో వేడిమి పరిస్థితులు నెలకొన్నాయి. ఇవన్నీ మానవ ప్రేరేపిత వాతావరణ మార్పులకు కారణమయ్యాయని పరిశోధకులు పేర్కొంటున్నారు. 1850-1900 పారిశ్రామిక యుగం ముందు నాటి కాలంలో ఏప్రిల్ మాసంలో కన్నా ప్రస్తుత ఏప్రిల్‌లో ఉష్ణోగ్రత 1.58 డిగ్రీల సెల్సియస్ (2.84 డిగ్రీల ఫారెన్‌హీట్) అధికంగా వుందని సి3ఎస్ పేర్కొంది. ఎల్‌నినో వంటి మార్పులతో కలిసి ఉష్ణోగ్రతల్లో మార్పులు నమోదవుతున్నా కాలుష్యకారక వాయువులు పెరగడం వల్ల సముద్రాల్లో, వాతావరణంలో చిక్కుకున్న అదనపు శక్తి కారణంగా ఉష్ణోగ్రతలు కొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయని సి3ఎస్ తెలిపింది.

అమెరికాలో కోవిడ్ కొత్త వేరియంట్ కలకలం !

వాషింగ్టన్ : కోవిడ్ వైరస్ కుటుంబానికి చెందిన కొత్త వేరియంట్ ఫ్లిర్ట్ (ఎఫ్‌ఎల్ఐఆర్‌టి) అమెరికాలో చాలా వేగంగా వ్యాపిస్తోంది. ఒమిక్రాన్ జెఎన్.1 వరుస క్రమం నుండే ఈ కొత్త వేరియంట్ కూడా వచ్చింది. కెపి.2, కెపి.1.1 మ్యుటేషన్లే ఇవి. గత ఒమిక్రాన్ వేరియంట్ల కన్నా కూడా ఇవి మరింత ఎక్కువగా ఇన్ఫెక్షన్లను కలిగిస్తాయని భావిస్తున్నారు. ఈ వైరస్ మ్యుటేషన్ల సాంకేతిక నామాల నుండి ఈ పేరును రూపొందించినట్లు ఇన్ఫెక్షస్ డిసీజ్ సొసైటీ ఆఫ్ అమెరికా తెలిపింది. ఇది తీవ్రమైన రూపమని, అత్యంత జాగ్రత్తతో కూడిన పర్యవేక్షణ అవసరమని డబ్ల్యుహెచ్ఓ సిఫార్సు చేసింది. ప్రస్తుతం అమెరికాలో రెండు ఫ్లిర్ట్ వేరియంట్లు కెపి.2, కెపి.1.1 లను కనుగొన్నారు. గొంతు నొప్పి, దగ్గు, శ్వాస ఆడకపోవడం, అలసట, నిస్సత్తువ, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, జ్వరం, ఊపిరాడకపోవడం, డయేరియా, ఒక్కోసారి వాసన, రుచి తెలియకపోవడం దీని లక్షణాలని తెలిపారు.

పీఠం కదిలిపోతోందా మోడీజీ!

- అందుకేనా మిత్రులు అదానీ, అంబానీలపై విమర్శలు
- ట్రక్కుల కొద్దీ డబ్బులు మీ స్వీయ అనుభవమే
- ప్రధాని వ్యాఖ్యలను తిప్పికొట్టిన ఖర్గే, రాహుల్

న్యూఢిల్లీ : ప్రతిపక్షాల ఐక్య వేదిక 'ఇండియా' ఫోరానికి లభిస్తున్న ఆదరణతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీఠం 'కదిలిపోతోంది' అని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే తెలిపారు. అంతకుమందు తెలంగాణలో జరిగిన ఒక ఎన్నికల ప్రచార సభలో మోడీ మాట్లాడుతూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకొని నేరుగా మాటల దాడికి దిగారు. దేశంలోని పారిశ్రామిక వేత్తలకు వ్యతిరేకంగా జరుగుతున్న దాడులను నిలువరించేందుకు అదానీలు, అంబానీలు కుమ్మరించిన నల్ల ధనాన్ని కాంగ్రెస్ పార్టీ ఖర్చు చేస్తోందని మోడీ ఆరోపించారు. 'ఐదేళ్లుగా యువనేత రాహుల్ అంబానీ, అదానీలపై విమర్శలు చేస్తూ నిత్యం వారి పేర్లనే స్మరించారు. ఎన్నికల నోటిఫికేషన్ రాగానే అంబానీ, అదానీలపై విమర్శలు ఆపేశారు. నోరు మెదపడం లేదు. ఇందుకోసం వారి నుంచి ఎన్ని డబ్బుల సంచులు అందాయి?. అంటే మీరు ట్రక్కుల కొద్దీ దోపిడి సొమ్మును పొందారు' అని మోడీ ఆరోపణలు గుప్పించారు.

మోడీ వ్యాఖ్యలను కాంగ్రెస్ అంతే ధీటుగా తిప్పికొట్టింది. 'పారిశ్రామిక మిత్రుల' గురించే మోడీ విమర్శలు గుప్పిస్తున్నారంటే ఆయన కింద పీఠం కదిలిపోతోందని ఇట్టే అర్థమవుతోంది' అని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఖర్గే పేర్కొన్నారు. 'కాలం మారుతోంది. స్నేహితులు (అదానీ, అంబానీ - మోడీ) ఎల్లకాలం స్నేహితులుగా కొనసాగరు. మూడు దశల ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రధాని మోడీ తన సొంత స్నేహితులపైనే దాడికి దిగుతున్నారు. ఇదే ఈ ఎన్నికల వాస్తవిక ధోరణకి అద్దం పడుతోంది. ఆయన కుర్చీ కదిలిపోతోంది' అని ఖర్గే తెలిపారు.

సిబిఐ, ఇడితో దర్యాప్తు చేయించండి : రాహుల్

కార్పొరేట్ అధిపతులు అదానీ, అంబానీల నుంచి కాంగ్రెస్‌కు డబ్బులు అందాయని ప్రధాని మోడీ విమర్శలు గుప్పించడంపై రాహుల్ కూడా తీవ్రస్థాయిలో స్పందించారు. 'దమ్ముంటే ఈ వ్యవహారంపై సిబిఐ లేదా ఇడి'తో దర్యాప్తు చేయించండి' అని మోడీకి సవాలు విసిరారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. వ్యాపారవేత్తలు ట్రక్కుల ద్వారా డబ్బులు పంపిచారనేది మోడీ తన సొంత అనుభవం ద్వారా చెప్పినట్టు ఉన్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. 'ఇద్దరు కార్పొరేట్ అధిపతులు (అదానీ, అంబానీ)కు మోడీ ఎంత డబ్బులు పంచారో, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశ పేదలకు వివిధ పథకాల ద్వారా పంపిణీ చేస్తాం' అని రాహుల్ తెలిపారు. బిజెపి అవినీతి బండికి డ్రైవర్ ఎవరో, సహాయకుడు ఎవరో దేశ ప్రజలందరికీ తెలుసునని ఆయన పేర్కొన్నారు. 'మోడీజీ కాస్త భయం వేస్తోందా? సాధారణంగా అదానీ, అంబానీల గురించి రహస్యంగా మాట్లాడేమీరు మొదటి సారి బహిరంగంగా మాట్లాడుతున్నారేంటి?' అని ఆయన అన్నారు. 'వాళ్ల (అదానీ, అంబానీ) ట్రక్కులు డబ్బులు పంపుతారన్న సంగతి మీకు మాత్రమే తెలుసు. అది మీ స్వీయ అనుభవం. పోనీ ఒక పని చేయండి. సిబిఐని, లేదా ఇడిని పంపించి దర్యాప్తు చేయించండి. అంతేకాని భయపడవద్దు' అని మోడీకి రాహుల్ ధీటైన బదులిచ్చారు.

ఐఒసి ఛైర్మన్ పదవికి శ్యామ్ పిట్రోడా రాజీనామా

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రవాస భారతీయుల విభాగం ఇండియన్ ఓవర్‌సీస్ కాంగ్రెస్ (ఐఒసి) ఛైర్మన్ పదవికి శ్యామ్ పిట్రోడా రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను కాంగ్రెజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ఆమోదించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ సోషల్ మీడియాలో ప్రకటించారు. కాగా, పిట్రోడా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారతీయులందరూ సోదరభావంతో కలిసిమెలిసి జీవిస్తారని, భిన్నత్వంలో ఏకత్వమనేది భారత విశిష్ట లక్షణమని తెలిపారు. భిన్నత్వం గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ఈశాన్య ప్రాంత ప్రజలు చైనీయులు మాదరిగానూ, పశ్చిమ ప్రాంత ప్రజలు ఆరబ్‌లుగానూ, దక్షిణ ప్రాంత ప్రజలు ఆఫ్రికన్లు మాదరిగానూ కనిపిస్తారని పేర్కొన్నారు. అయితే ఈ వైవిధ్యాన్ని దేశ ప్రజలంతా ఆహ్వానిస్తారని తెలిపారు. 'మనమంతా సోదరులం. మనమంతా వివిధ భాషలు, వివిధ మతాలు, విభిన్న దుస్తులు, ఆహారాన్ని ఆమోదిస్తాం' అని పిట్రోడా చెప్పారు. అయితే పిడ్రోడా వ్యాఖ్యలు 'వర్ణ' వివక్షకు అద్దం పడుతున్నాయంటూ బిజెపి, సంఘ్ పరివార్ పెడార్థాలు తీసి వివాదం రాజేసింది. ప్రధాని మోడీ సైతం విమర్శలు గుప్పించారు. పిట్రోడా వ్యాఖ్యలకు 'యువరాజు' రాహుల్ గాంధీ సమాధానమివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఐఒసికి పిట్రోడా రాజీనామా చేశారు.

నడ్డాకు బెంగుళూరు పోలీసుల సమన్లు

- వారం రోజుల్లోగా విచారణకు హాజరవ్వాలని ఆదేశం
- అమిత్ మాలవియా, విజయేంద్రకు కూడా నోటీసులు

జెపి నడ్డా, అమిత్ మాలవియా, బివై విజయేంద్ర

బెంగళూరు : ముస్లిం మైనార్టీలపై విద్వేషాన్ని రెచ్చగొట్టేలా సామాజిక మాధ్యమాల్లో బిజెపి పోస్టు చేసిన నేపథ్యంలో ఆ పార్టీ చిక్కుల్లో పడింది. ఇప్పటికే దీనిపై ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని ఆ పోస్టులను తొలగించాలని 'ఎక్స్'ను ఆదేశించిన సంగతి తెలిసిందే.

తాజాగా ఇదే వ్యవహారానికి సంబంధించి తమ ఎదుట విచారణకు రావాలని, వారం రోజుల్లోగా తమ ఎదుట హాజరవ్వాలని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు బెంగళూరు పోలీసులు సమన్లు జారీ చేశారు. ఆయనతో పాటు బిజెపి ఐటి సెల్ అధ్యక్షుడు అమిత్ మాలవియా, ఆ పార్టీ కర్ణాటక అధ్యక్షుడు బివై విజయేంద్రకు కూడా పోలీసులు నోటీసులు జారీ చేశారు. కర్ణాటక ఆధికారిక బిజెపి ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన ఒక వీడియోపై కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కెపిసిసి) చేసిన ఫిర్యాదు ఆధారంగా ఆదివారం ఈ కేసు నమోదయింది. ముస్లిం రిజర్వేషన్లకు కాంగ్రెస్ అనుకూలంగా ఉందని ఈ వీడియోలో ఉంది.

ఈ కేసు విషయంలో మొదటి అదనపు చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టును కూడా పోలీసులు ఆశ్రయించారు. ఈ పోస్టును నిందితులు డిలీట్ చేయాలని, తమ అభ్యంతరాలు తెలిపాలని ఆదేశాలను పొందారు. కోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

రఫాలోకి యుద్ధ ట్యాంకులు

- మానవతా సాయం సరఫరాల బంద్
- పతాక స్థాయికి చేరిన ఉద్రిక్తతలు

గాజా జనాభాలో సగం మంది దాకా రఫాలో తాత్కాలిక సహాయక శిబిరాల్లో తలదాచుకుంటున్నారు

వాషింగ్టన్: అంతర్జాతీయ సమాజం హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఇజ్రాయిల్ యుద్ధ ట్యాంకులు సోమవారం గాజా దక్షిణ నగరమైన రఫాలోకి చొరబడ్డాయి. కైరో చర్చల్లో హమాస్ ఒప్పందానికి అంగీకరించిన కొద్ది సేపటికే ఇజ్రాయిల్ ఈ సైనిక చర్యకు దిగింది. ఇజ్రాయిల్ చర్య మానవతా సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరే ప్రమాదముందని పరిశీలకులు భావిస్తున్నారు. గడచిన 24 గంటల్లో ఇజ్రాయిల్ జరిపిన దాడిలో తొమ్మిది మంది పిల్లల, ఆరుగురు మహిళలతో సహా 27 మంది చనిపోయినట్లు సిఎన్ఎన్ తెలిపింది ఈజిప్టు సరిహద్దుల్లోని రఫా నుండి లక్షలాది మంది పాలస్తీనా పౌరులను తరిమేస్తోంది. రఫా నుంచి ఈజిప్టుకు అనుసంధాం ఉన్న రెండు ప్రధాన రూట్లను ఇజ్రాయిల్ యుద్ధ ట్యాంకులను పంపి మూసేసింది. రఫాలో ప్రజలకు మానవతా సహాయం అందించడంలో ఈ రెండు కీలకమైన ఎంట్రీ పాయింట్లుగా ఉన్నాయి. వీటిని మూసివేయడంతో పాలస్తీనా ప్రజలు ఆకలితో చనిపోయే పరిస్థితి దాపురిస్తుంది. ఇప్పటికే ఉత్తర గాజాలో తాగు నీరు, ఆహారం, మందులు అందక అనేక మంది పిల్లలు చనిపోయారు. ఇప్పుడు రఫాను అటువంటి విపత్తులోకి నెట్టాలని నెతన్యాహు ప్రభుత్వం యత్నిస్తోంది. ఇప్పటికే ప్రాణాలు అర చేతపట్టుకుని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పరుగులు తీస్తున్న పాలస్తీనా పౌరులు ఇప్పుడు రఫా సరిహద్దులను మూసివేయడంతో ఎక్కడికి వెళ్లాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. పౌరులకు మానవతా సరఫరాలను అడ్డుకోవద్దని అంతర్జాతీయ సమాజం హెచ్చరించినా ఇజ్రాయిల్ ఖాతరు చేయడం లేదు. టెర్రరిస్టు అవసరాలకు ఈ రూట్లు ఉపయోగపడుతున్నాయని ఇజ్రాయిల్ ఆరోపించింది. అయితే, ఇందుకు సంబంధించి ఎలాంటి ఆధారాలను అది చూపలేదు. ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన నెతన్యాహు మాట్లాడుతూ, రఫాలో ఇజ్రాయిల్ సైనిక చర్య గాజాలో బందీలుగా ఉన్నవారిని విడిపించుకురావడం, హమాస్‌ను నిర్మూలించడం అనే జంట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇజ్రాయిల్ యుద్ధ క్యాబినెట్ సభ్యుడు బెన్నీ గాంట్జ్ మాట్లాడుతూ, రఫాలో ఇజ్రాయిల్ సైనిక కార్యకలాపాలు అవసరమైనప్పుడు కొనసాగుతాయి, విస్తరించబతాయి అని చెప్పారు.

రఫాపై దాడి చేస్తే అది 1979 శాంతి ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ఉల్లంఘించడమే అవుతుందని ఈజిప్టు ఇప్పటికే హెచ్చరించింది. ఇజ్రాయిల్ సాగిస్తున్న సామూహిక దురాగతాలు, మారణహోమంపై అంతర్జాతీయ సమాజం స్పందించాలని సౌదీ అరేబియా విజ్ఞప్తి చేసింది. పాలస్తీనా శరణార్థి శిబిరాన్ని శ్మశాన వాటికగా మార్చేందుకే రఫాపై దాడి ఉద్దేశంగా ఉన్నట్లు అనిపిస్తోందని 'డాక్టర్స్ వితవుట్ బోర్డర్స్' ఎగ్జిక్యుటివ్ డైరక్టర్ అవ్రిల్‌టెనాయిట్ పేర్కొన్నారు. రఫాపై దాడి పర్యవసానాలు భయంకరంగా ఉంటాయని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం నాడు ఒక వాషింగ్టన్‌లో హోలోకాస్ట్ మెమోరియల్ మ్యూజియం వార్షికోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఇజ్రాయిల్ పాలస్తీనీయులపై సాగిస్తున్న ఊచకోతకు అమెరికా మద్దతు తెలపడాన్ని సమర్థించుకున్నారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నాజీలు 60 లక్షల మంది యూదులను చంపేసిన దురంతాన్ని, 2023అక్టోబరు7న హమాస్ ఇజ్రాయిల్‌పై జరిపిన రాకెట్ల దాడిని బైడెన్ ఒకేగాటన కట్టేలా మాట్లాడారు. ఇది చరిత్రను పూర్తిగా వక్రీకరించడం తప్ప మరొకటి కాదు.

యుద్ధ సామగ్రి సరఫరా నిలిపివేత!

ఇజ్రాయిల్‌కు అమెరికా ఆయుధాల సరఫరాపై వైట్ హౌస్ నుంచి గత కొద్ది రోజులుగా పరస్పర విరుద్ధమైన సంకేతాలు వెలువడుతున్నాయి. దక్షిణ గాజా నగరమైన రఫాపై ఇజ్రాయిల్ భూతల దాడులకు దిగిన నేపథ్యంలో ఆ దేశానికి ఆయుధసామగ్రి సరఫరాను బైడెన్ ప్రభుత్వం నిలిపేసినట్లు రెండు మీడియా సంస్థలు తెలిపాయి. అలాగే 26 కోట్ల డాలర్ల విలువైన బాంబుల కొనుగోలుకు సంబంధించిన నెతన్యాహు ప్రతిపాదనపై నెమ్మదిగా స్పందించాలన్న వైఖరిని తీసుకున్నట్లు ఆ మీడియా సంస్థలు తెలిపాయి. అయితే, వీటిపై వ్యాఖ్యానించేందుకు బైడెన్ ప్రభుత్వ ప్రతినిధి నిరాకరించారు. ఇంకోవైపు అమెరికా జాతీయ భద్రతా మండలి కో-ఆర్డినేటర్ జాన్ కిర్బీ ఇజ్రాయిల్‌కు హామీ ఇచ్చిన క్షిపణి నిరోధక ఉక్కుకవచాలను (ఐరన్‌క్లాడ్‌లను) పంపాలని అమెరికా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఆదివారం 'యాక్సియోస్' ప్రచురించిన ఒక వ్యాసంలో ఇజ్రాయిల్‌కు అమెరికన్ తయారీ మందుగుండుసామగ్రి సరఫరాను బైడెన్ ప్రభుత్వం నిలిపేసినట్లు ఇద్దరు పేరు తెలపడానికి ఇష్టపడని అధికారులనుటంకిస్తూ తెలిపారు. అయితే దీనిపై అటు వైట్ హౌస్ కానీ, పెంటగాన్ కానీ, ఇటు నెతన్యాహు కార్యాలయం కానీ ఇంతవరకు స్పందించనే లేదు. రెండవ వార్తా కథనం వాల్ స్ట్రీట్ జర్నల్ నుంచి వచ్చింది. అందులో ఇజ్రాయిల్ ఇటీవల ఆర్డర్‌పెట్టిన జైంట్ ఎంకె-82 బాంబులు, ఫ్యూజులు, స్మార్ట్ బాంబు గైడెన్స్ కిట్స్ ఇతర ఆయుధాల కొనుగోలుకు సంబంధించి ఆమోదాన్ని జాప్యం చేయాలని బైడెన్ ప్రభుత్వం చెప్పినట్లు ఆ వార్తా కథనం పేర్కొంది.

కుర్చీపట్టుకు వేలాడుతున్న సైనీ

జెజెపి మద్దతుతో కాంగ్రెస్‌కు పట్టు

చండీగఢ్: హర్యానాలో బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించిన ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కాంగ్రెస్ శిబిరంలో చేరడంతో హర్యానా రాజకీయాలు వేడెక్కాయి. ప్రభుత్వం మైనార్టీలో పడిపోయినప్పటికీ ముఖ్యమంత్రి నాయబ్ సైనీ ఇంకా కుర్చీ పట్టుకొని వేలాడుతున్నారు. తాను రాజీనామా చేసేది లేదని తెగేసి చెబుతున్నారు.

ప్రస్తుతం 88 మంది సభ్యులున్న రాష్ట్ర శాసనసభలో బిజెపికి 43 మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉంది. ప్రభుత్వం మైనారిటీలో పడినందున వెంటనే రాష్ట్రపతి పాలన విధించి, ముందస్తు ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఉదయ్ భాన్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని అన్నారు. ఇదిలావుండగా ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించిన ముగ్గురు స్వతంత్రులు రోహతక్‌లో ప్రతిపక్ష నేత భూపేందర్ సింగ్ హుడాతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న విషయాన్ని రాష్ట్ర గవర్నరుకు తెలియజేశామని వారు చెప్పారు.

బిజెపికి మద్దతు ఇస్తున్న 43 మంది ఎమ్మెల్యేల్లో ఇద్దరు స్వతంత్రులు కూడా ఉన్నారు. అవసరమైతే ప్రభుత్వానికి వ్యూహాత్మక మద్దతు ఇస్తామని నలుగురు సభ్యులున్న జన్‌నాయక్ జనతా పార్టీ (జెజెపి) చెబుతోందని బిజెపి అంటోంది. అయితే తాము ప్రతిపక్ష నేత భూపేందర్ సింగ్ హుడాకే మద్దతు ఇస్తామని జెజెపి నేత దుష్యంత్ చౌతాలా తేల్చి చెప్పడంతో బిజెపి ఆశలు అడియాసలయ్యాయి. జెజెపి మార్చిలోనే బిజెపి ప్రభుత్వం నుండి బయటికి వచ్చింది. నాయబ్ సైనీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని కూల్చేందుకు కాంగ్రెస్ ముందుకు వచ్చిన పక్షంలో తాము మద్దతు ఇస్తామని జెజెపి స్పష్టం చేసింది. దీనిపై నిర్ణయం తీసుకోవాల్సింది కాంగ్రెస్ మాత్రమేనని దుష్యంత్ చౌతాలా చెప్పారు. రాష్ట్రానికి నాయకత్వం వహించే సామర్థ్యం నాయబ్‌కు లేదని అన్నారు. తాను బలహీనుడినని ఆయన అంగీకరించారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని రద్దు చేయాలని జెజెపితో పాటు అభయ్ సింగ్ చౌతాలా నేతృత్వంలోని ఐఎన్ఎల్‌డి, స్వతంత్ర ఎమ్మెల్యే బల్‌రాజ్ కుందు కూడా గవర్నర్‌కు లేఖలు రాయాలని ఉదయ్ భాన్ సూచించారు. ఇదిలావుండగా బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు స్వతంత్ర ఎమ్మెల్యేలు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని స్పీకర్ జ్ఞాన్ చంద్ గుప్తా తెలిపారు. ప్రతిపక్షాల డిమాండ్‌పై నిర్ణయం తీసుకోలేమని చెప్పారు. ఇప్పటికి కూడా బిజెపికి 40, కాంగ్రెస్‌కు 30, జెజెపికి 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, ఆరుగురు స్వతంత్ర సభ్యులు ఉన్నారని వివరించారు. హెచ్ఎల్‌పీ, ఐఎన్ఎల్‌డీ పార్టీల నుండి ఒక్కొక్క సభ్యుడు ఉన్నారని అన్నారు. మరోవైపు తన ప్రభుత్వం కొనసాగుతుందని, ఎలాంటి సమస్యలు లేవని ముఖ్యమంత్రి నాయబ్ సైనీ ధీమా వ్యక్తం చేశారు. మొత్తంగా తమకు 47 మంది సభ్యుల మద్దతు ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వ మీడియా కార్యదర్శి ప్రవీణ్ ఆగ్రే చెప్పుకొచ్చారు.

అయితే శాసనసభలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఇప్పట్లో లేదు. ఎందుకంటే ఫిబ్రవరి 23న సైనీ ప్రభుత్వంపై భూపేందర్ సింగ్ హుడా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తాజాగా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలంటే ఆరు నెలల వ్యవధి అవసరం. అయితే ఇది బలపరీక్షకు సంబంధించిన అంశం కాదని, నైతికతకు సంబంధించినదని హుడా చెప్పారు.

మోడీ పాలనలో బ్రిటీష్ రాజ్ లాంటి పరిస్థితులు

- ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసే సంస్థలన్నీ నిర్వీర్యం : ప్రియాంక గాంధీ

లక్నో : ప్రధాని మోడీ హయాంలో దేశంలో బ్రిటిష్ రాజ్ తరహా పరిస్థితులు నెలకొంటున్నాయనీ, ప్రభుత్వ విధానాలతో కోటీశ్వరులకే మేలు జరుగుతున్నదని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. కేంద్రంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ విధానాలు పేదలను దృష్టిలో ఉంచుకుని రూపొందించటం లేదనీ, కోటీశ్వరులకు మేలు చేసేలా తయారైందని చెప్పారు. నేడు భారత్‌లో అసమానత పరిస్థితి దారుణంగా ఉన్నదని అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయని ఆమె గుర్తు చేశారు. తన సోదరుడు, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న యూపీలోని రాయ్‌బరేలీ నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ఆమె అన్నారు. "ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసే అన్ని సంస్థలు.. మీడియా, పార్లమెంటు వంటివి నిర్వీర్యమవుతున్నాయి. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ ప్రజల హక్కులను బలోపేతం చేసేందుకు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడారు. ప్రజల హక్కులను హరించే స్వతంత్ర భారత ప్రభుత్వం ఏర్పడే రోజు వస్తుందని వారికి తెలియదు" అని ఆమె కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏడో దశ లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఏడో దశ లోక్‌సభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం నాడు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. చివరిదైన ఏడో దశలో దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 57 పార్లమెంట్ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ నెల 14 వరకు నామినేషన్లు దాఖలు చేసేందుకు గడువు ఇవ్వగా.. 15న నామినేషన్లను స్క్రూటీని చేయనున్నారు. ఈ నెల 17 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. జూన్ 1న పోలింగ్ నిర్వహిస్తారు. జూన్ 4న ఫలితాలు ప్రకటిస్తారు.

కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్‌లోని ఒక స్థానంతో పాటు పశ్చిమ బెంగాల్ 9, ఉత్తరప్రదేశ్ 13, పంజాబ్ 13 , బీహార్ 8, ఒడిశా 6, హిమాచల్ ప్రదేశ్ 4, జార్ఖండ్‌లో 3 స్థానాలకు లాస్ట్ ఫేజ్‌లో పోలింగ్ జరగనుంది. ప్రధాని మోడీ పోటీ చేస్తోన్న వారణాసి లోక్ సభ స్థానానికి కూడా ఈ దశలోనే పోలింగ్ జరగనుంది.

ఐదో దశ బరిలో 695 మంది అభ్యర్థులు

ఐదో దశ పోలింగ్ మే 20న జరగనుంది. ఈ దశలో ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 49 స్థానాలకు ఎన్నికలు జరగుతాయి. మొత్తం 695 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. మొత్తం 1,586 మంది నామినేషన్లు దాఖలు చేయగా, అందులో నామినేషన్ల పరిశీలన తరువాత 749 నామినేషన్లు ఆమోదం పొందాయి. నామినేషన్ల ఉపసంహరణ తరువాత 695 మంది మిగిలారు. ఉత్తరప్రదేశ్ (14) 144, మహారాష్ట్ర (13) 264, పశ్చిమ బెంగాల్ (7) 88, బీహార్ (5) 80, ఒరిస్సా (5) 40, జార?ండ్ (3) 54, జమ్మూకాశ్మీర్ (1) 22, లఢక్ (1) ముగ్గురు పోటీ చేస్తున్నారు.

'కూలి'న బతుకులు..!

- భారీ వర్షానికి గోడకూలి ఏడుగురు కార్మికులు మృతి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలోని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో తీవ్ర విషాద ఘటన జరిగింది. హైదరాబాద్ నగరంలో కురిసిన కుండపోత వర్షానికి బాచుపల్లిలోని రేణకా ఎల్లమ్మ కాలనీలో ఓ భవన నిర్మాణ ప్రాంతంలో రిటెయినింగ్ వాల్ కూలి ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, చిన్నారి ఉన్నారు. వారంతా ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన కూలీలుగా అధికారులు గుర్తించారు. జెసిబిల సహాయంతో శిథిలాలు తొలగించి మృతదేహాలను బయటికి తీశారు. ఈ ఘటనపై బిల్డర్, సెంట్రింగ్ కాంట్రాక్టర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాచుపల్లి రేణుకా ఎల్లమ్మ కాలనీలోగల సర్వే నెంబర్ 345, 406లో సుమారు 2 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో హరిజన్ రిజ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ.. హెచ్ఎండిఎ అనుమతితో సెల్లార్, ప్లస్ 5 అప్పర్ ఫ్లోర్లతో రెసిడెన్షియల్ బిల్డింగ్ నిర్మిస్తోంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి 15 కుటుంబాలకు చెందిన కార్మికులు పని చేస్తున్నారు. వారు ఆ ప్రదేశంలోనే రేకుల షెడ్లు వేసుకుని నివాసం ఉంటున్నారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి భవనం చుట్టూ నిర్మించిన రిటెయినింగ్ వాల్ కూలి కార్మికుల రేకుల షెడ్‌లపై పడింది. కార్మికులు షెడ్‌ల నుంచి బయటికు పరుగులు తీశారు. కొందరు అందులోనే చిక్కుకుపోయారు. బాచుపల్లి సిఐ ఉపేందర్ నేతృత్వంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు అధికారులు సహాయక చర్యల్లో పాల్గొని రిటెయినింగ్ వాల్ శిథిలాలను తొలగించారు. శిథిలాల కింద నుంచి ఏడు మృతదేహాలను వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో తిరుపతి మాఝీ (20), శంకర్ (22), రాజు (25), రాజు భార్య ఖుషి (25), రామ్ యాదవ్ (34), గీత (32), హిమాన్ష (4) ఉన్నారు.

నాలాలో కొట్టుకొచ్చిన రెండు మృతదేహాలు

బేగంపేటలోని నాలాలో రెండు మృతదేహాలు కొట్టుకొచ్చాయి. బేగంపేట్ ఎస్ఐ ఎస్.జయచంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట్‌లోని నాలాలో మృతదేహాలను బుధవారం ఉదయం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీయించి గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాల వద్ద లభించిన ఆధారాల ప్రకారం వారు ఒడిశా ప్రాంతానికి చెందిన చంద్ర పాండా (38), మనోజ్ దాస్(45)గా గుర్తించారు. వీరిద్దరు ఓల్డ్ కస్టమ్స్ బస్తీలో ఓ గదిలో ఉంటూ.. అమీర్‌పేట్‌లోని ఓ హోటల్లో పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో భారీ వర్షంలో రైలు పట్టాలు దాటుతుండగా నాలాలో పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రమాదవశాత్తు నాలాలో పడ్డారా.. మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫ్రెంచ్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన డైన్ బీన్ ఫు పోరాటం 70వ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం వియత్నాంలోని డైన్‌బీన్‌ఫులో నిర్వహించిన కవాతులో పెద్దయెత్తున పాల్గొన్న ప్రజలు

డియెన్ బీన్ ఫు పోరాట 70వ వార్షికోత్సవాలు

హనోయి: మే 7 వియత్నాంలోని డియెన్ బీన్ ఫులో జరిగిన డియెన్ బీన్ ఫు పోరాటం విజయాన్ని స్మరించుకునే రోజు. ఫ్రెంచ్ వలసవాద సైన్యం వియత్నామీ పోరాట దళాల చేతిలో ఓడిపోయింది. దీంతో ఇండోచైనాపై ఫ్రెంచ్ ఆక్రమణకు తెరపడింది. డియెన్ బీన్ ఫు వద్ద, జనరల్ వో ఎంగుయెన్ గియాపి నేతత్వంలోని వియత్నామీ దళాలు ఉత్తర-పశ్చిమ వియత్నాంలోని వారి పర్వత దండు వద్ద భారీ ఫిరంగి కాల్పులతో ఫ్రెంచ్ దళాలను చిత్తు చేశాయి. 1954లో వారి లొంగుబాటు దాదాపు ఒక శతాబ్దపు ఫ్రెంచ్ వలస పాలనకు ముగింపు పలికింది.సిటీ సెంటర్‌లో ప్రధాన మంత్రి ఫామ్ మిన్ చిన్హ్‌మాట్లాడుతూ, చారిత్రాత్మక విజయం "వియత్నాం విప్లవానికే కాదు - ఇది ప్రపంచవ్యాప్తంగా వలసవాద పతనానికి ఒక చిహ్నం. స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కోసం పోరాడటానికి ఇతర దేశాలను ప్రేరేపించిన ఒక గొప్ప సంఘటన" అని చెప్పారు. సైనిక కవాతులో వేలాది మంది స్థానికులు, వెటరన్ యోధులు, వియత్నామీస్ జెండాలను ఊపుతూ ఉత్సాహపరిచారు.వీరిలో 94 ఏళ్ల న్గుయెన్ ట్రూంగ్ డంగ్ కూడా ఉన్నారు. యుద్ధంలో అతను కలిసి పోరాడిన స్నేహితులను కలవడానికి ఈ సంఘటన తనకు మంచి అవకాశం అని అన్నారు.ఫ్రెంచ్ రక్షణ మంత్రి సెబాస్టియన్ లెకోర్నూ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉన్నత స్థాయి ఫ్రెంచ్ అధికారి ఒకరు మాజీ యుద్ధభూమిని సందర్శించి, స్మారక కార్యక్రమాలకు హాజరు కావడం ఇదే మొదటిసారి.